RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam








# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 13 | సంచిక : 69 | ఆదిలాబాద్ | శనివారం,జూలై 12, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12




## 14న సీఎం చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డులు

## తుంగతుర్తిలో ప్రారంభం

హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీకి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 14 వ తేదీన తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. తద్వారా 11.30 లక్షల మంది నిరుపేదలకు ప్రయోజనం చేకూరనుంది.గడిచిన ఆరు నెలల కాలంలో రాష్ట్రంలో 41 లక్షల మందికి ప్రభుత్వం కొత్తగా రేషన్ పంపిణీ చేసింది. కొత్తగా జారీ చేసిన రేషన్ కార్డులతో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422 కు చేరుతుంది. మొత్తంగా 3 కోట్ల 14 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

## అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల దరఖాస్తు తేదీల్లో మార్పులు

హైదరాబాద్ : రాష్ట్రంలోని 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోని 607 పోస్టులకు ఈ నెల 10 నుంచి 17వ తేదీల్లో దరఖాస్తులు తీసుకోవాల్సి ఉండగా, డాక్టర్ల విజ్ఞప్తి మేరకు ఈ తేదీల్లో మెడికల్ అండ్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు మార్పులు చేసింది. ఈ నెల 20 నుంచి 27వ తేదీ వరకూ దరఖాస్తులు తీసుకోనున్నట్టు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 20 నుంచి బోర్డు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. దరఖాస్తు సమయంలో బోర్డు వెబ్‌సైట్‌లో అన్ని సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాలని పేర్కొంది. మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్, కుల ధృవీకరణ, తదితర సర్టిఫికెట్లు తెచ్చుకోవడానికి కొంత సమయం కావాలని డాక్టర్లు విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో బోర్డు ఈ నిర్ణయం తీసుకున్నది.

# పర్యావరణహిత నిర్మాణాలే పరిష్కారం


- 2024 25లో నిర్మాణ రంగం వృద్ధి రేటు 11.97 శాతం
- కాంపోజిట్ ఢ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలకు ప్రోత్సాహం
- యువ సివిల్ ఇంజినీర్లు వినూత్నంగా ఆలోచించాలి
- -రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్ : ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, పట్టణీకరణ, కాలుష్యం, కర్బన ఉద్గారాల పెరుగుదల తదితర ఎన్నో సమస్యలకు పర్యావరణహిత నిర్మాణాలు పరిష్కారం చూపుతాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని, ఈ ప్రయాణంలో భాగస్వామ్యం కావాలని సివిల్ ఇంజనీర్లను కోరారు. మూడున్నరేళ్లలో 5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు పంపిణీ చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్(హైదరాబాద్) సెంటర్ ఆధ్వర్యంలో రాయదుర్గంలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో "నెక్స్ట్ - జెన్ హైరైస్ బిల్డింగ్స్ (అడ్వాన్స్మెంట్స్ ఇన్ కాంపోజిట్ & స్టీల్ స్ట్రక్చర్స్)" అనే అంశంపై నిర్వహించిన రెండ్రోజుల జాతీయ సదస్సును ఆయన శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. "2024%-%25 ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి రేటును నమోదు చేసి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ?80,000 కోట్లకు పైగా ఆదాయాన్ని సమకూర్చింది. రాష్ట్ర సేవల స్థూల విలువ జోడింపులో ఇది 24.9 శాతం. ఈ గణాంకాలు తెలంగాణ నిర్మాణ రంగ ప్రగతికి నిదర్శనం" అని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. "ఇటీవల కాలంలో దేశంలోని అన్ని మెట్రో నగరాల్లో హైరైస్ భవన నిర్మాణాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. మన హైదరాబాద్‌లో 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాల సంఖ్య 200 కంటే ఎక్కువగా ఉంది. మరో 250 భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. ఇలాంటి తరుణంలోనే మనం పర్యావరణహితంగా అడుగులు వేయాల్సిన బాధ్యత మనపై ఉ ంది. ఈ తరహా భారీ భవనాల నిర్మాణంలో రీన్‌ఫోర్స్ సిమెంట్ కాంక్రీట్(ఆర్ సీసీ) నిర్మాణాలకు బదులుగా కాంపోజిట్ %ఢ% స్టీల్ స్ట్రక్చర్స్ కు ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు. "కంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ వినియోగం వల్ల భవనం పూర్తయ్యేందుకు పట్టే సమయం 40 శాతం, భారం 30 శాతం తగ్గుతుంది. భూకంపాలను సమర్థవంతంగా తట్టుకోగలవు. నిర్మాణ సమయంలో వెలువడే కాలుష్యం తగ్గుతుంది. మరీ ముఖ్యంగా... పునర్వినియోగం వల్ల సర్క్యులర్ ఎకానమీ వృద్ధి చెందుతుంది" అని చెప్పారు. "తెలంగాణలో ఆవిష్కరణలు కేవలం మాటలకే పరిమితం కావడం లేదు. ఆచరణలోనూ చూపిస్తున్నాము. భావితరాల కోసం కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నాం. ఇందుకు నగరవాసులకు అందుబాటులోకి తెచ్చిన స్టీల్ వంతెనలు గొప్ప ఉదాహరణ. నిర్మాణ రంగంలో ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ వినియోగం, బిల్డ్ నౌ పోర్టల్ ద్వారా నిర్మాణ అనుమతుల్లో వేగం, జవాబుదారీతనం, విశ్వాసాన్ని పెంపొందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం" అని పేర్కొన్నారు. కాంపోజిట్ స్టీల్ హై-రైజ్ డిజైన్‌పై జాతీయస్థాయిలో ఒకే రకమైన మార్గదర్శకాలు(కోడ్) తెచ్చేలా కేంద్రం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్)తో కలిసి పని చేస్తామన్నారు. సాంప్రదాయబద్ధంగా కాకుండా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వినూత్నంగా ఆలోచించాలని, కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని యువ సివిల్ ఇంజనీర్లకు సూచించారు. స్మార్ట్ నగరాలు, స్థిరమైన గృహనిర్మాణం, సుస్థిర మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేరుస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ప్రతినిధులు ఎస్ జీవీఎస్ మూర్తి, మహేందర్ రెడ్డి, శేషాద్రి, కాశీరాం, నర్మదా, రమేష్, భీం రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మండలానికి 4-6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు

- ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవో
- ఈనెల 27వ తేదీన అర్హత పరీక్ష
- ఐదు నక్షా గ్రామాల్లో రీసర్వే పూర్తి
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




హైదరాబాద్ : రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసి భూ సమస్యలపై సామాన్యులకు మెరుగైన సేవలందించడానికి వీలుగాగౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి జీపీవో, ప్రతి మండలానికి భూ విస్తీర్ణాన్ని బట్టి నాలుగు నుంచి ఆరుమంది వరకు లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడారు.

ఇందుకు సంబంధించి ఈనెల 27వ తేదీన శిక్షణ పొందిన లైసెన్స్‌డ్ సర్వేయర్లకు తుది పరీక్ష నిర్వహిస్తామని ఆ తర్వాత 28, 29 తేదీల్లో జెఎన్‌టియు ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహిస్తామని, ఆగస్టు 12వ తేదీన ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు. తుది పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 40 రోజుల పాటు అప్రెంటిస్ శిక్షణ ఉంటుందని తెలిపారు.

భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన సర్వేయర్లను అందుబాటులోకి తీసుకురావలన్న లక్ష్యంతో లైసెన్స్‌డ్ సర్వేయర్ల కోసం దరఖాస్తులను ఆహ్వానించగా 10 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని ఇందులో తొలివిడతలో 7వేల మందికి 33 కేంద్రాల్లో మే 26వ తేదీనుంచి శిక్షణ ప్రారంభించామని ఈనెల 26తో 50 రోజుల శిక్షణ పూర్తవుతుందని తెలిపారు. మిగిలిన 3వేల మందికి ఆగస్టు 2వ వారం నుంచి శిక్షణ ప్రారంభిస్తామని తెలిపారు. రెవెన్యూ, సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని సర్వే విభాగం బలోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలుగుతామని దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వేవిభాగాన్ని బలోపేతం చేస్తున్నామని గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. రెవెన్యూ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంలో భాగంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవోను నియుమిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం విఆర్వో, వి ఆర్ ఎలకు అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో అర్హత పరీక్ష నిర్వహించగా 3554 మంది ఎంపికయ్యారని తెలిపారు. మరోసారి అవకాశం కల్పించాలన్న రెవెన్యూ సంఘాల అభ్యర్థన మేరకు ఈనెల 27న మరోసారి వీరికి అర్హత పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఐదు నక్షా గ్రామాల్లో రీసర్వే పూర్తి గత ప్రభుత్వం నక్షా లేని గ్రామాలను గాలికి వదిలేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను 5 గ్రామాలలో ప్రయోగాత్మకంగా రీ సర్వేను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. పైలెట్ గ్రామాలైన మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్‌లో 422 ఎకరాలు, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) గ్రామంలో 626 ఎకరాలు, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ లోని 845 ఎకరాలు ,ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురులో 502 ఎకరాలు, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ లో 593 ఎకరాలలో మొత్తం ఐదు గ్రామాలలోని 2988 ఎకరాలలో చిన్న వివాదాలకు తావులేకుండా రైతుల సమక్షంలోనే క్షేత్రస్థాయిలో భౌతికంగా ఈసర్వే పూర్తిచేయడం జరిగిందన్నారు. దీని వల్ల భూమి సమాచారం, పారదర్శకత, వివాద పరిష్కారం, భూ యాజమాన్యంలో స్పష్టత వస్తుందని ఫలితంగా రైతులు, గ్రామీణ భూ యజమానులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ సర్వే ఫలితాలను పరిగణనలోకి తీసుకొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# కల్తీ కల్లు ఘటనపై చర్యలు తీసుకోవాలి

- మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియ రూ.కోటి ఇవ్వాలి
- డ్రగ్స్ లాగే కల్తీ కల్లు పై ఉక్కు పాదం మోపాలి
- పట్నం రాష్ట్ర నాయకులు డిజి.నర్సింహ రావు

హైదరాబాద్: కల్తీ కల్లు ఘటనపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నాయకులు డిజి.నర్సింహ రావు డిమాండ్ చేశారు. పార్టీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో నాంపల్లిలోని రాష్ట్రా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిజి.నర్సింహ రావు మాట్లాడుతూ కూకట్పల్లిలో కల్తీ కల్లు ప్రమాద ఘటనలో ఇప్పటివరకు 8 మంది చనిపోయినట్టు 42 మంది చికిత్స పొందుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అందులో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన చాలా తీవ్రమైనది. కల్లు కాంపౌండ్ల యాజమాన్యాలు కొందరు లాభాపేక్షతో రసాయనాలతో కృత్రిమంగా కల్లును తయారుచేసి ప్రజలను ఆర్థికంగానూ, అనారోగ్య పరంగాను తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నారు. ఈ ఘటన అందుకు ఒక ఉదాహరణ. పేద ప్రజల మరణాలకు కారణమైన యాజమాన్యాలపై హత్యా నేరం కింద కఠినంగా శిక్షించాలి. ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారులు కల్లు కాంపౌండ్లపై తనిఖీలు చేసినట్లయితే ఈ ఘటన జరిగి ఉండేది కాదు. అందుకని సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కల్లు కాంపౌండ్ల పై నిరంతరం తనిఖీలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుచున్నాము. మరణించిన కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ (ఎం) మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... బాధితులకు నాణ్యత వైద్యం అందించాలని కోరారు. కూకట్ పల్లి లో ఈ ఘటనపై విచారణ చేయాలి. జిల్లాలో కల్తీ మద్యంపై అధికారు అప్రమత్తంగా ఉండాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్రా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.



## ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజులు పెంచకుండా ప్రభుత్వం

# చర్యలు తీసుకోవాలి.

సిబిఐటి,ఎంజిఐటి కళాశాలల ఫీజు పెంపుకు కోర్ట్ అనుమతిపై ప్రభుత్వం కౌంటర్ వేయాలి.

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్.

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజుల పెంచాలని యాజమాన్యాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఫీజులు పెంచకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.గత అనేక సంవత్సరాలు నుండి ఫీజులు భారీగా పెంచుకుంటున్నారు. బి కేటగిరీ సీట్లను డోనేషన్లు పేరుతో భారీగా వసూళ్లు చేస్తున్నారు. సీట్లను బ్లాక్ చేస్తున్నారు. ఫ్యాకల్టీ కోసం ,వసతుల కోసం ఖర్చులు చేస్తున్నామని ప్రకటిస్తూ ఖర్చులు పెంచుతున్నారు. ఈ ఫీజులను పెంచకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. ఫీజుల విషయంలో ద్వంద్వ వైఖరిని అవలంభించకుండా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలి.రాష్ట్ర వైద్యుల బృందం పాత్రపై విచారణ జరిపించాలి

జాతీయ వైద్య కమీషన్ (ఎన్.ఎం.సి) అధికారులను ఆసరా చేసుకుని కాళోజీ హెల్త్ యూనివర్శిటీ రిజెక్ట్ చేసిన 4 ప్రైవేటు మెడికల్ కళాశాలలకు అనుమతులు సంబంధించిన అంశంపై సిబిఐ విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. రాష్ట్ర వైద్యాధికారులు అధ్వాన స్థితిలో ఉన్న ప్రైవేటు కళాశాలలకు అడ్మిషన్లు కోసం అనుమతులు ఇచ్చారు. తూతూ మంత్రంగా తనిఖీలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.రాష్ట్ర హెల్త్ యూనివర్శిటీ తనిఖీలు చేసి కనీస సౌకర్యాలు లేవని నోటీసులు ఇస్తే కనీసం విద్యార్థులు లేని, రోగులు, ఫ్యాకల్టీ లేని రాజరాజేశ్వరి మెడికల్ కళాశాల, నోవా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాల, సి.ఎం.ఆర్.మెడికల్ కళాశాలలపై. చర్యలు తీసుకోని. వారి గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. లేకపోతే ఆయా కళాశాలలు ఎదుట ఆందోళనలు చేస్తామని సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ రజనీకాంత్, టి.నాగరాజు కోరారు.

# ధరల తేడా చెల్లింపు పథక (పీడీపీఎస్) విధానంతో పత్తి రైతులకు నష్టం

-తెలంగాణ పత్తి రైతుల సంఘం

హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం పత్తి కొనుగోలుకు మార్కెట్, మద్దతు ధరల తేడా చెల్లింపు పథకం (ప్రైస్ డెఫీసీఎన్సీ పేమెంట్ స్కీం - పీడీపీఎస్) విధానాన్ని తెలంగాణలో ప్రవేశ పెట్టడం వల్ల రైతాంగానికి నష్టం జరుగుతుందని ఆ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర రాష్ట్ర కన్వీనర్ పుచ్చకాయలు కృష్ణారెడ్డి, రాష్ట్ర కో-కన్వీనర్ మూడ్ శోభన్ లు డిమాండ్ చేశారు. కేంద్రం ప్రకటించిన మద్దతు, ధరలకు కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తిని కొనుగోలు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఈ బాధ్యతలనుంచి తప్పుకోవటానికి పీడీపీఎస్ విధానాన్ని ముందుకు తెచ్చింది. మద్దతు ధరల (ఎమ్ఎస్‌పి) విధానంలో కేంద్ర ప్రభుత్వం రైతుల నుంచి కాటన్ కార్పోరేషన్ (సీసీఐ) ద్వారా పత్తిని కొనుగోలు చేస్తుంది. రైతు తన పత్తి పంటను బహిరంగ మార్కెట్‌లో అమ్మాలని పీడీపీఎస్ విధానంలో ఉంది. పత్తి మార్కెట్ ధర ఎమ్ఎస్‌పి కన్నా తక్కువగా ఉంటే, ఆ వ్యత్యాస మొత్తాన్ని నేరుగా "డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్" పద్ధతిలల్లో రైతు బ్యాంక్ ఖాతాలో జమచేస్తారు. రైతు దగ్గర నుండి ప్రభుత్వం పంటను కొనకుండా మార్కెట్‌లో రైతు నష్టపోయిన మొత్తాన్ని సద్దుబాటు చేయటానికి ఈ పథకం ప్రవేశపెట్టారు. ఈ పద్ధతి ఆచరణలో సాధ్యంకానిది. మధ్యప్రదేశ్‌లో ఇది విఫలమైంది. గత వానాకాలం సీజన్‌లో 44 లక్షల ఎకరాలల్లో 20 లక్షల మందికి పైగా రైతులు పత్తి పంట సాగుచేశారు. ఇంతమంది బహిరంగ మార్కెట్‌లో అమ్మిన తర్వాత వ్యత్యాసం ధర సత్వర నగదు బదిలీ చేయడం సాధ్యమేనా?. గతంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఈ విధానాన్ని అమలు చేయడం వల్ల ధర తేడా చెల్లింపులు గరిష్టభాగం రైతులకు కాకుండా ధళారులకు చెల్లింపులు జరిగాయి. దీనితో అక్కడ ఈ పథకాన్ని నిలిపివేశారు. విఫలమైన పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేయడం సమర్థించలేనిది. పత్తి రైతులు పీడీపీఎస్ పథకం వల్ల ఆత్మహత్యలు పెరుగుతాయి. దళారులు బాగుపడతారు. తక్షణం కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పీడీపీఎస్ విధానం ఆమలు చేయడాన్ని వెనక్కి తీసుకోవాలని తెలంగాణ పత్తి రైతుల సంఘం డిమాండ్ చేస్తుంది.

# సంపాదకీయం

## గ్రామీణాభివృద్ధికి ఊతం నాబార్డ్

జూలై 12 భారత దేశానికి ఒక ప్రత్యేకమైన ప్రాముఖ్యత కలిగిన రోజు. 1982లో ఈ తేదీన నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ – నాబార్డ్‌ను భారత ప్రభుత్వం స్థాపించింది. ఇది వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు నిధులు సమకూర్చే ప్రత్యేక ఆర్థిక సంస్థ. నాబార్డ్ స్థాపనతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఒక బలమైన పునాది వేయబడింది. కేవలం బ్యాంకింగ్ పరంగా కాక, సమగ్ర గ్రామీణాభివృద్ధికి మార్గదర్శిగా, పాలసీ ఆవిష్కర్తగా, సామాజిక పునరుజ్జీవానికి ఆధారంగా నాబార్డ్ తన పాత్రను నిరూపించుకుంది. భారత గ్రామీణ వ్యవస్థకు ఆధారమైన వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచడం, మహిళల ఆర్థిక సాధికారతను చాటి చూపించడం వంటి లక్ష్యాలతో నాబార్డ్ ఆవిర్భవించింది. అప్పటి దాకా వ్యవసాయ రుణాలు, గ్రామీణ అభివృద్ధికి సంబంధిత నిధుల పంపిణీ వంటివి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అగ్రికల్చరల్ రీఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి సంస్థల పరిధిలో ఉండేవి. కానీ సమగ్ర విధానాన్ని అమలు చేయాలన్న దృష్టితో, బి. శివరామన్ కమిటీ సిఫార్సుల మేరకు నాబార్డ్‌ను ఒక ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పాటు చేశారు. ఈ సంస్థ స్థాపనతో వ్యవసాయ, గ్రామీణ రుణ విధానాలన్నీ ఒకే కట్టడి లోకి వచ్చాయి. నాబార్డ్ ప్రధానంగా వ్యవసాయ రంగానికి మాత్రమే కాక, గ్రామీణ జీవితంపై ప్రభావం చూపే అన్ని రంగాలకు మద్దతు అందిస్తోంది. రైతులకు రుణాలు అందించే బ్యాంకులకు రీఫైనాన్స్ చేయడం, గ్రామీణ మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వ సంస్థలకు నిధులు సమకూర్చడం, స్వయం సహాయక సంఘాలను బ్యాంకులతో అనుసంధానించడం, వ్యవసాయేతర ఉపాధిని ప్రోత్సహించడం వంటి విభిన్న రంగాల్లో నాబార్డ్ ప్రత్యేకంగా పని చేస్తోంది. రాష్ట్ర స్థాయి సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులనూ సమర్థ వంతంగా సమన్వయం చేస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తోంది. నాబార్డ్ పాలసీ మద్దతుతో ఏర్పడిన రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వంతెనలు, రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులు, నిల్వ కేంద్రాలు వంటి మౌలిక సదుపాయాలకు వందలాది ప్రాజెక్టులకు నిధులు అందాయి. మరోవైపు, స్వయం సహాయక మహిళా సంఘాలు, బ్యాంకుల అనుసంధాన కార్యక్రమం ద్వారా లక్షలాది గ్రామీణ మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ముందడుగు వేసే అవకాశాన్ని పొందారు. నాబార్డ్ శిక్షణా సంస్థల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు, చిన్న పరిశ్రమల అభివృద్ధి, వ్యవసాయ పద్ధతుల నవీకరణకు అవసరమైన నైపుణ్యాలు లభిస్తున్నాయి. ఇటీవలి గణాంకాల ప్రకారం, నాబార్డ్ ద్వారా ఇప్పటివరకు సుమారు రూ. 20 లక్షల కోట్ల రీఫైనాన్స్ సదుపాయాలు అందించ బడ్డాయి. కోటిన్నర స్వయం సహాయక సంఘాలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం ద్వారా గ్రామీణ ఆర్థిక చేరికలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. 6 లక్షల కిలోమీటర్లకు పైగా గ్రామీణ రహదారుల అభివృద్ధి, వేల వంతెనల నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టుల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలతో కోట్లాది గ్రామీణుల జీవితాల్లో ప్రత్యక్షంగా ప్రభావం చూపిన అరుదైన సంస్థగా నాబార్డ్ నిలిచింది. గ్రామీణ యువతకు శిక్షణ, మహిళలకు ఆర్థిక సాధికారత, పర్యావరణ అనుకూల వ్యవసాయం, ప్రకృతి ఆధారిత జీవనశైలికి మద్దతు వంటి అంశాల్లోనూ నాబార్డ్ కొత్త దారులు చూపుతోంది. స్టార్టప్‌లు, వ్యవసాయ ఉత్పత్తిదారుల సంస్థలు, డిజిటల్ ఆర్థిక సేవలు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు నూతన ఆవిష్కరణలతో మద్దతు ఇచ్చే స్థాయికి ఇది ఎదిగింది. పథకాల అమలులో పారదర్శకత, ప్రాభవ వంతమైన మూల్యాంకనం, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత వంటి విలువలతో నాబార్డ్ తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. నాబార్డ్ స్థాపక దినోత్సవం కేవలం ఒక జ్ఞాపక దినం కాదు.

ఇది గ్రామీణ జీవిత నూతన రూపునకు బలమైన ఆధారంగా నిలిచిన సంస్థకు మన కృతజ్ఞతా రూపం. గ్రామాలు బలపడితేనే దేశం బలపడుతుంది అనే తత్వాన్ని కార్య రూపంలో నిలిపిన నాబార్డ్, గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలను మెరుగు పరిచే మార్గంలో యథాశక్తి కృషి చేస్తోంది. గ్రామీణ ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు నాబార్డ్ ఒక దిక్సూచిగా నిలుస్తోంది. భవిష్యత్తులో మారుతున్న ఆర్థిక, పర్యావరణ, సాంకేతిక అవసరాలకు అనుగుణంగా నాబార్డ్ తన ప్రణాళికలను విస్తరించుకుంటూ, గ్రామీణ భారత అభివృద్ధికి మరింత గాఢంగా సహకరిస్తుందని ఆశిద్దాం. జూలై 12 – ఒక ఆర్థిక సంస్థకు పుట్టినరోజు మాత్రమే కాదు, గ్రామీణ జీవన వికాసానికి దేశం వేసిన బలమైన అడుగు గుర్తుగా నిలిచే రోజు.

# సరళ జీవితం -శాశ్వత ఆనందం

ప్రపంచం అధిక వేగంతో ముందుకు సాగుతున్నప్పటికీ, జీవితంలో సమస్యలు నానాటికీ అధిక మవుతూ, మానసిక ప్రశాంతత కోల్పోతున్న యుగంలో మనకు నిశ్శబ్దత, స్పష్టత, సరళత అత్యవసరం. ప్రతి సంవత్సరం జూలై 12న జరుపుకునే జాతీయ సరళత దినోత్సవం మనల్ని ఈ నిజాల వైపు మళ్లిస్తుంది. అమెరికన్ తాత్వికుడు, రచయిత, ప్రకృతి ప్రేమికుడు అయిన హెన్రీ డేవిడ్ థోరో స్మారకార్థంగా ఈ దినోత్సవాన్ని నిర్వహించడం విశేషం. థోరో ఈ రోజున, 1817లో జన్మించాడు. ఆయన జీవితం, రచనలు ప్రపంచానికి ఒక గొప్ప సందేశాన్ని ఇస్తున్నాయి – "సరళతే సారవంతమైన జీవితం." థోరో జీవితం ఆత్మ నిర్వహణ, స్వాతంత్ర్యం, ప్రకృతి అనురక్తత అనే మూలాల చుట్టూ తిరిగింది. అత్యవసరమైనవి తప్ప అన్నిటినీ విడిచి పెట్టిన ఆయన, మసాచుసెట్స్ రాష్ట్రంలోని వాల్డెన్ సరస్సు ఒడ్డున ఒక చిన్న హట్టులో దాదాపు రెండు సంవత్సరాలు జీవించాడు. ఆయన అనుభవాలనంతా "వాల్డెన్" గ్రంథంలో ఆత్మీయంగా రాశాడు. జీవితాన్ని పరికించు కోవాలంటే, అవసరమైన దానికే పరిమితం కావాలన్న సంకల్పం ఆయన రచనల్లో ప్రతి పుటలో ప్రతిధ్వనిస్తుంది. ఈ ధ్యేయమే జాతీయ సరళత దినోత్సవానికి ఆధార సూత్రం.థోరో తాత్వికతకు భారతీయ తత్వ శాస్త్రాలతో సన్నిహిత సంబంధం ఉంది. ఆయన సరళ జీవన విధానం మహాత్మా గాంధీని ప్రేరేపించింది. "సివిల్ డిసొబీడియెన్స్" రచన గాంధీకి అహింసా సిద్ధాంతానికి ఆదర్శంగా మారింది. థోరో వాదించినట్టు, తక్కువతో తృప్తి పడటం ఒక పరిపక్వత లక్షణం, సామాజిక బాధ్యతగా కూడా పరిగణించాలి. ఈ ఆధునిక యాంత్రిక ప్రపంచంలో మనం మానసిక ఒత్తిళ్ల మధ్య బతుకుతూ, భౌతిక వాదపు కలల్లో మునిగి పోతున్నాం. అధిక సంపాదన, అధిక వినియోగం, అధిక వ్యయం అనేవి మన జీవన లక్ష్యాలుగా మారి పోయాయి. ఈ అర్థ రహిత దుశ్చక్రాన్ని ధ్వంసం చేసే శక్తి సరళతలో ఉంది. సరళ జీవితం అంటే తక్కువ వస్తువులతో జీవించడమే కాదు – అది అంతర్గతంగా స్పష్టత, శాంతి, తృప్తి కలిగించే జీవన ధోరణి. ఇది ఒక తాత్విక ప్రకటన – "ఇవన్నీ లేకుండా కూడా నేను సంతృప్తిగా జీవించగలను." అనే ఆత్మ విశ్వాసం. జాతీయ సరళత దినోత్సవం ఈ సందేశాన్ని ప్రతి వ్యక్తికి గుర్తు చేస్తుంది. ఈ రోజున వ్యక్తులు తమ జీవితాలను పునర్ మూల్యాంకనం చేసుకుంటారు. డిజిటల్ డిటాక్స్ చేయడం, అనవసర వస్తువులను తొలగించడం, ప్రకృతిలో ఎక్కువ సమయం గడపడం వంటి చర్యలు మన ఆత్మను శుద్ధి చేస్తాయి.

ఆత్మ శాంతి, ఆర్థిక నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి ప్రయోజనాల వైపు మనల్ని నడిపిస్తాయి. ఈ దినోత్సవం వ్యక్తిగత స్థాయిలో మాత్రమే కాదు, సామాజిక స్థాయిలోనూ ప్రాముఖ్యత కలిగి ఉంది. వ్యవస్థలు కూడా మిత వాదాన్ని అంగీకరించాల్సిన అవసరం ఉంది. తక్కువ వనరులతో ఎక్కువ నాణ్యత కలిగిన జీవితం ఎలా సాగించవచ్చో ఈ సందేశం చెప్పిస్తుంది. సామాజిక, ఆర్థిక, పర్యావరణ సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారంగా సరళ జీవన శైలి నిలవ గలదు. ఈ నేపథ్యంలో జూలై 12న జరుపుకునే జాతీయ సరళత దినోత్సవం ఒక ఆత్మపరిశీలన దినంగా మారుతుంది. ఇది మన అభ్యాసాలను, ఆశయాలను తిరిగి చూసుకునే అవకాశంగా మారాలి. మనకు నిజంగా ఏమి అవసరం? ఏది ఉండక పోయినా మన జీవితం నిండుగా ఉంటుంది? ఇవే ప్రశ్నలు మనల్ని ఒక నిజమైన, ప్రామాణిక జీవన దిశగా నడిపిస్తాయి. థోరో చూపిన మార్గం వ్యక్తిగత బలానికి, స్వాతంత్ర్యానికి, ఆత్మాన్వేషణకు మార్గదర్శకంగా నిలవాలి. ఈ దినోత్సవం కేవలం స్మారక దినం కాదు – ఇది మన జీవితానికి మార్గాన్ని నిర్దేశించే స్ఫూర్తి. సరళతలోని సౌందర్యాన్ని మనం తెలుసుకుంటే, జీవితం మరింత నిగూఢంగా, నిండు కుంపటి లాగా అనిపిస్తుంది. అప్పుడు మనం జీవితాన్ని బతికే వాళ్లం కాదు నిజంగా అనుభవించే వాళ్లం అవుతాం.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# విజ్ఞాన సర్వస్వ సృష్టికర్త కొమర్రాజు

తెలుగు పాఠకులలో విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలిని గురించి వినని వారుండరు. చారిత్రక గ్రంథ రచనకు అనేక మందిని ప్రోత్సహించిన, వెలువరించిన సంస్థ అది. ఆ సంస్థకు వ్యవస్థాపకుడు కొమర్రాజు వేంకట లక్ష్మణరావు. బహుభాషా పండిత్యానికి, మేథోనైశిత్యానికీ, చారిత్రక పరిశోధనకీ, పరిశీలనా దృష్టికీ ఆయన నిలువుటద్దం. యావజ్జీవితాన్ని చారిత్రక పరిశోధనకు ఆయన అంకితం చేసిన కృషీ వలుడు. కొమర్రాజు వెంకట లక్ష్మణరావు (మే 18, 1877 – జూలై 12, 1923) తెలుగులో మొట్టమొదటి విజ్ఞాన సర్వస్వ సృష్టికర్త, విజ్ఞాన చంద్రికా మండలి స్థాపకుడు. తెలుగువారికి ఉన్నత ప్రమాణాలతో చరిత్ర, విజ్ఞాన రచనలను తెలుగులో అందించడానికి శ్రీకారం చుట్టిన విజ్ఞానవేత్త. ఎందరో సాహితీ మూర్తులకు ఆయన సహచరుడు, ప్రోత్సాహకుడు, స్ఫూర్తి ప్రదాత. నిద్రాణమైన తెలుగుజాతిని మేలుకొలిపిన గొప్ప వ్యక్తులలో లక్ష్మణరావు ఒకడు. లక్ష్మణరావు సంఘ సంస్కరణాభిలాషి, బాల్య వివాహాలను వ్యతిరేకించాడు. వితంతు వివాహం, భోగం మేళాల నిషేధం, అస్పృశ్యతా నివారణ, సముద్రయానం, అంతశ్శాఖా వివాహం వంటి వాటిని ప్రోత్సహించాడు. స్త్రీలలో విద్యాభివృద్ధికి తన సోదరి అచ్చమాంబతో కలసి ప్రయత్నించాడు. రాత్రిళ్ళు హరిజనులకు విద్య నేర్పే కార్యక్రమంలో పాల్గొన్నాడు. 1877 మే 18న కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలులో జన్మించిన ఆయన ప్రాథమిక విద్యను భువనగిరిలో పూర్తిచేశాడు. అక్కా, బావల వద్ద నాగపూరులో ఉంటూ మరాఠీ భాషను నేర్చుకున్నాడు. 1900 సంవత్సరంలో బి.ఎ. పట్టా పుచ్చుకొని, తరువాత ప్రైవేటుగా చదివి, 1902లో ఎమ్.ఏ.లో ఉత్తీర్ణుడ య్యాడు. మరాఠీ భాషలో వ్యాసాలు, పద్యాలు వ్రాసాడు. తెలుగు, మరాఠీ, ఆంగ్లం, సంస్కృతం, బెంగాలీ, ఉర్దూ, హిందీ భాషలలోనూ ఆయన ప్రావీణ్య తను సంపాదించాడు. విద్యాభ్యాస మైనాక మునగాల రాజా నాయని వెంకట రంగారావు సంస్థానములో ఉద్యోగము లభించగా, రాజా ప్రోత్సాహం వల్ల సాహితీ వ్యాసంగాన్ని కొనసాగిస్తూ, ఆర్థిక సహాయాన్ని పొంది, తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయ గలిగాడు. కొమర్రాజు లక్ష్మణరావు, నాయని వెంకటరంగారావు, రావిచెట్టు రంగారావు, ఆదిపూడి సోమనాథరావు, మైలవరపు నరసింహ శాస్త్రి వంటివారితో కలసి హైదరాబాదు లోని నాటి రెసిడెన్సీ బజారులో రావిచెట్టు రంగారావు స్వగృహంలో 1901 సెప్టెంబర్ 1 న శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయమును స్థాపించారు. తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాష స్థితిని మెరుగుపరచడమే ముఖ్యోద్దేశ్యంగా అధునాతన పద్ధతులలో ప్రారంభమైన మొదటి గ్రంథాలయం ఇదే. అలాగే లక్ష్మణరావు, నాయని వేంకటరంగారావు, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, అయ్యదేవర కాళేశ్వరరావు, రావిచెట్టు రంగారావు వంటివారు 1906 లో హైదరాబాదులో విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి స్థాపించారు. తద్వారా 1906 – 1910 మధ్యకాలంలో మండలి 30 పైగా గ్రంథాలను ప్రచురించడం జరిగింది. గ్రంథాలన్నింటిలోనూ సంపాదకునిగా లక్ష్మణరావు పాత్ర మరువ లేనిది. 1922 డిసెంబర్ 27 న హైదరాబాదులో లక్ష్మణరావు, ఆదిరాజు వీరభద్రరావు మొదలైనవారు కలసి ఆంధ్ర పరిశోధక మండలి స్థాపించారు. తెలంగాణ శాసనాలు, షితాబుఖాను చరిత్ర మొదలైన గ్రంథాలను ఈ సంస్థ ప్రచురించింది. తరువాత దీనిని లక్ష్మణరాయ పరిశోధక మండలిగా మార్చారు. 1916 కొవ్వూరులో ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపించినవారిలో లక్ష్మణరావు ఒకడు. మొదటినుండి యావజ్జీవ సభ్యుడుగా ఉండడమే కాకుండా, కొంతకాలం దానికి కార్యదర్శిగా కూడా ఉన్నాడు. లక్ష్మణరావు సాహితీ జీవితంలో మిగిలినవన్నీ ఒకయెత్తు, విజ్ఞాన సర్వస్వం ఒక్కటీ ఒకయెత్తు. బ్రిటిష్ ఎన్సైక్లోపీడియా తరహాలో ప్రపంచ విజ్ఞానాన్ని తెలుగువారికి పంచాలని, ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాన్ని వెలువరించాలనేది ఆయన ప్రబల వాంఛ. 1912–13 కాలంలో ఈ బృహత్కార్యానికి పూనుకొన్నాడు. తాను ప్రధాన సంపాదకునిగానే కాదు, ప్రధాన రచయితగా కూడా పనిచేశాడు. లక్ష్మణరావే ఒక విజ్ఞాన సర్వస్వం. ప్రతివిషయాన్ని కూలంకషంగా పరిశోధించి, సమగ్రమైన స్వతంత్ర వ్యాసంగా వ్రాసేవాడు. మొదట 'అ'కారాదిగా నెలకు నూరు పేజీల చొప్పున దీనిని వెలువరించారు. రేయింబవళ్ళు శ్రమించి, మూడు సంపుటములు ప్రచురించారు. ఇందులో విజ్ఞాన శాస్త్రము, భాష, ఖగోళ శాస్త్రము, చరిత్ర, కళ వంటి వివిధ విషయాలపై ఉన్న నూరు వ్యాసాలలో ఆయన స్వయంగా 40 వ్యాసాలను కూర్చాడు. అథర్వవేదం, అద్వైతం, అభిజ్ఞాన శాకుంతలం, అలంకారాలు, అష్టాదశ మహాపురాణాలు, అట్ట బైండు, అష్టాధ్యాయి వంటి ఎన్నో వైవిధ్యమైన విషయాలపై ఆయన వ్యాసాలు వ్రాశాడు. "అ"కారంతో మూడు సంపుటాలు పూర్తిచేసిన తరువాత "ఆంధ్ర" సంపుటాన్ని తయారు చేసే పనిలో లక్ష్మణరావు రాత్రింబవళ్ళు శిలాశాసనాలు, ఇతర గ్రంథాల పరిశోధనలో గడిపాడు. ఆ సమయంలో ఆయనకు ఉబ్బసం వ్యాధి ఉధృతమై, మదనపల్లెలో కొంతకాలం విశ్రాంతి తీసుకొని మళ్ళీ మద్రాసు వచ్చాడు. ఆంధ్ర సంపుటం వ్రాయడానికి శాసనాలు పరిశీలిస్తూనే 1923 జూలై 12 న 46 యేళ్ళ వయసులోనే కొమర్రాజు లక్ష్మణరావు మరణించాడు. కందుకూరి వీరేశలింగం పంతులు మరణించిన ఇంటిలో, అదే గదిలో లక్ష్మణరావు కూడా మరణించడం గమనార్హం.

# మలాలా జీవితం బాలికలకు స్ఫూర్తిదాయకం

జూలై 12 – మలాలా యూసఫ్‌జై పుట్టిన రోజు. ఈ యువతీ పేరు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా బాలికల హక్కుల కోసం నిబద్ధతకు ప్రతీకగా మారింది. 2013లో ఐక్యరాజ్య సమితి, ఆమె పుట్టిన రోజున 'మలాలా దే'గా ప్రకటించడం, విద్యపై విశ్వ వ్యాప్త చర్చకు దోహద పడింది. ప్రపంచం మొత్తం బాలికల విద్యపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ, ఈ రోజు ప్రతి సంవత్సరం విద్యా హక్కు, లింగ సమానత్వం, సామాజిక మానవీయతకు సంకేతంగా నిలుస్తోంది. పాకిస్తాన్‌లో స్వాత్ లోయలో 1997లో జన్మించిన మలాలా, తాలిబాన్ కఠిన ఆంక్షల మధ్య బాలికల విద్యకు వ్యతిరేకంగా ఏర్పడిన పరిస్థితులను ఎదుర్కొంటూ, పదేళ్ల వయసులోనే విద్య హక్కుపై బ్లాగులు రాయడం ప్రారంభించింది. "విద్య మా హక్కు" అన్న నినాదాన్ని నిశ్చయంగా ముందుకు తీసుకు వెళ్లిన ఆమెపై 2012లో తాలిబాన్ తీవ్రవాదులు కాల్పులు జరిపారు. కానీ ఈ ఘటన ఆమె గొంతును నిస్సత్తువ చేయలేదుప్రపంచాన్ని ఆలోచింప జేసింది. 2014లో మలాలా యూసఫ్‌జై నోబెల్ శాంతి బహుమతిని అందుకుంది. అతి చిన్న వయసులో ఈ ప్రతిష్ఠాత్మక బహుమతిని అందుకున్న ఆమె విద్యకు జీవితాన్ని అంకిత మిచ్చిన యువ నాయకురాలిగా నిలిచింది. భారత దేశంలో బాలికల విద్య మీద ఆమె ప్రభావం గణనీయంగా కనిపిస్తోంది. దేశంలో విద్యను రాజ్యాంగం మౌలిక హక్కుగా ప్రకటించినప్పటికీ, బాలికలు అందులో పూర్తిగా పాలు పంచుకుంటున్నారని చెప్పలేం. గ్రామీణ నేపథ్యం, ఆర్థిక వెనుకంజ, సామాజిక ఆంక్షలు బాలికల విద్యార్థతను నిరుత్సాహ పరుస్తున్నాయి. మలాలా కథ వీటిని ఎదుర్కొనే ధైర్యానికి మార్గదర్శిగా మారింది. 2021–22 యూడైస్ మరియు గణాంకాల ప్రకారం, బాలికల విద్యా నమోదు రేటు ప్రాథమిక స్థాయిలో 94.8% ఉన్నా, హైస్కూల్ స్థాయికి వస్తే ఇది 79.2%, సీనియర్ సెకండరీ స్థాయిలో 59.3%కి పడిపోతుంది. బాలికలపై నమ్మకం, భద్రతా భయం, బాల్య వివాహాలు, కుటుంబ ఆర్థిక పరిస్థితులు విద్యను మానేందుకు కారణాలు అవుతున్నాయి. అదే గణాంకాల్లో మాధ్యమిక స్థాయిలో బాలికల డ్రాప్ అవుట్ రేటు 16.1%గా నమోదైంది. నేషనల్ ఫామిలీ హెల్త్ సర్వే %– 5 (2019–21) ప్రకారం, దేశ వ్యాప్తంగా 18 ఏళ్ల లోపు పెళ్లయిన బాలికల శాతం 23.3%గా ఉంది. ఆంధ్ర ప్రదేశ్‌లో ఇది 29.3%, తెలంగాణలో 23.5%. ఇది బాల్య వివాహాలు ఇంకా బాలికల చదువుకు పెద్ద అడ్డంకిగా ఉన్నాయని చెబుతోంది. అక్షరాస్యత పరంగా చూస్తే – పురుషుల అక్షరాస్యత 84.7%, మహిళలది 70.3%గా ఉంది. ఈ 14.4% తేడా ఇంకా సమానత్వానికి దూరంగా ఉన్నవారికి గుర్తు. తెలుగు రాష్ట్రాల్లో బాలికల విద్యపై ప్రాధాన్యత ఉన్నా, ఇంకా చాలా చోట్ల సమస్యలు నిలిచే ఉన్నాయి. తెలంగాణలో బాలికల సెకండరీ విద్య నమోదు రేటు 82.5%, మహిళల అక్షరాస్యత 66.6%గా ఉంది. ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ రేట్లు వరుసగా 79.8% మరియు 59.5%. ఇవి వాస్తవ పరిస్థితులే గాని, తగిన విధాన మార్పులు, సమర్థవంతమైన అమలు లేకపోతే కేవలం గణాంకాలుగా మిగిలి పోతాయి. మలాలా దినోత్సవం ఈ దుస్థితికి ప్రతిస్పందనగా మేలుకొలుపు రోజు. ఇది విద్యను ఆశయంగా భావించాల్సిన అవసరాన్ని తెలియ జేస్తుంది. ప్రతి బాలికకు – స్థితిగతులు ఏవైనా – విద్య, భద్రత, సమ్మేళన వాతావరణం లభించాలి. ఇందుకోసం ప్రభుత్వ కార్యక్రమాలు, స్వచ్ఛంద సంస్థల కృషి, తల్లిదండ్రుల ఆత్మ విశ్వాసం అత్యవసరం. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో బేటీ బచావో – బేటీ పడావో, సుకన్యా సమృద్ధి యోజన, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, మిడ్డే మీల్స్, ఉపకరణాల పంపిణీ, సైకిల్ పథకాలు బాలికల విద్యలో చేరికను ప్రోత్సహిస్తున్నాయి. అయితే ఇవి సరైన భద్రతా వాతావరణం, ఆరోగ్య, పారిశుధ్య సదుపాయాలు లేకపోతే ఫలప్రద మవ్వవు. మలాలా "ఒక పుస్తకం, ఒక కలం, ఒక విద్యార్థి ప్రపంచాన్ని మార్చగలడు" అని చెప్పినట్లే, విద్యకు ప్రేరణ ఇవ్వడం అన్నది బాలికకు వ్యక్తిగతంగా కాక, సమాజానికి సైతం పెట్టుబడి. ప్రతి ఊరిలో, ప్రతి పాఠశాలలో బాలికకు ఒక వెలుగు రేఖలా మారేలా మన కృషి సాగాలి. జూలై 12 – మలాలా దినోత్సవం ఒక వ్యక్తి జయంతి మాత్రమే కాదు. ఇది – నేటి బాలిక విద్యార్థులు కావాలని కోరే సంకల్పానికి నిదర్శనం. బాలికకు విద్య అంటే – ఆమెకు భవిష్యత్తు, కుటుంబానికి ఆశ, సమాజానికి అభివృద్ధి. మలాలా చూపించిన మార్గం – మన దేశపు 12 కోట్ల బాలికలందరికీ ఆశతో నిండిన బాటగా మారాలి. విద్యతో వెలుగొందే సమాజమే అసలైన అభివృద్ధి లక్ష్యం.

# ప్లాస్టిక్ నుండి ప్రకృతి పరిరక్షణ వైపు పయనం

ప్రకృతి పట్ల మన బాధ్యతను గుర్తు చేయడంలో ముఖ్యమైన తేదీ జూలై 12. ఈ రోజును ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవంగా జరుపుకోవడం వెనుక ఉన్న సందేశం స్పష్టమైనది – ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి, పర్యావరణాన్ని కాపాడాలి. ఈ దినోత్సవం ద్వారా మనం ప్రజలలో అవగాహన పెంపొందించాలి, పర్యావరణ అనుకూలమైన ప్రత్యామ్నాయాల వైపు వారి దృష్టిని మళ్లించాలి. ఇది కేవలం సంబరంగా గడిపే రోజే అయినప్పటికీ, దీని వెనుక ఉన్న సందేశం విశ్వ వ్యాప్తి చెందాల్సినదిగా ఉంది. ప్లాస్టిక్ సంచుల వల్ల ఏర్పడుతున్న అపారమైన పర్యావరణ నష్టాన్ని గుర్తుచేస్తూ, దానికి ప్రత్యామ్నాయంగా పేపర్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నారు. ఆధునిక జీవన శైలిలో వేగవంతమైన వినియోగదారుల సంస్కృతి పర్యావరణాన్ని ఆపద లోకి నెట్టిన తరుణంలో, ప్రతి చిన్న మార్పు గొప్ప మార్పును కలిగించ గలదని ఈ దినోత్సవం మనకు తెలియ జేస్తోంది. ప్లాస్టిక్ అనేది ఆవిష్కరణగా కనిపించినా, కాలక్రమంలో అది విధ్వంసకరంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 30 కోట్ల టన్నులకు పైగా ప్లాస్టిక్ తయారవుతోంది. అందులో సుమారు 50% ఒక్కసారి మాత్రమే ఉపయోగించబడి పారేసే విధంగా ఉంటుంది. వీటిలో కేవలం 9 శాతం మాత్రమే రీసైకిల్ అవుతుండగా, మిగిలినవి నేలలో, సముద్రాలలో శాశ్వతంగా పేరుకు పోతున్నాయి. భారత దేశంలో ప్రతి ఏడాది సుమారు 34 లక్షల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థం ఉత్పత్తి అవుతోంది. ఇందులో దాదాపు 60 శాతం మాత్రమే సేకరించ బడుతుంది. మిగిలిన వాటిని వ్యవస్థాపితంగా నిర్వహించక పోవడం వల్ల అవి నేల, నీరు, గాలి తదితర మూలాలను కలుషితం చేస్తున్నాయి. ప్లాస్టిక్ సంచులు సముద్ర జీవులకు మరణ ఘంటికలుగా మారాయి. ప్లాస్టిక్ తిన్న మత్స్యాలు, తాబేళ్లు, సముద్ర పక్షులు కోట్ల సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, 2050 నాటికి సముద్రాల్లో చేపల కంటే ఎక్కువ ప్లాస్టిక్ ఉండే ప్రమాదం ఉన్నదని యూఎన్ నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ప్లాస్టిక్ మిగతా జీవజాలంతో పాటు మానవ ఆరోగ్యం పైనా కీడు చేస్తోంది. ప్లాస్టిక్ సంచుల తయారీలో ఉపయోగించే కెమికల్స్ గాలి ద్వారా, నీటి ద్వారా మన శరీరం లోకి చేరి అనేక జీర్ణ, హార్మోనల్ సమస్యలకు దారి తీస్తున్నాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో పేపర్ సంచులు ప్రకృతి మిత్రంగా, సమాజానికి మేలు చేసే మార్గంగా అభివృద్ధి చెందుతున్నాయి.

పేపర్ బ్యాగులు పూర్తిగా బయో డిగ్రేడబుల్, అంటే తక్కువ వ్యవధిలోనే మట్టిలో కలిసి పోతాయి. కొన్ని వారాల వ్యవధిలో అవి పూర్తిగా కరిగిపోయే సామర్థ్యం కలిగి ఉంటాయి. ఇది ప్లాస్టిక్‌కు వేల రెట్లు మంచిదని చెప్పవచ్చు. పేపర్ బ్యాగులు పునర్వినియోగ పరచదగినవే కాకుండా, పునరుత్పత్తి సామర్థ్యంతో కూడుకున్నవిగా కూడా ఉన్నందున వనరుల దుర్వినియోగం నివారించవచ్చు. ఇవి పాత కాగితాలతో తయారయ్యే అవకాశం ఉండడం వల్ల చెట్ల నరికివేతను కూడా తక్కువ చేస్తుంది. పేపర్ సంచుల వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఉత్సాహం కలుగుతుంది. స్వయం సహాయక బృందాలు, గృహ పరిశ్రమలు, చిన్న తరహా సంస్థలు పేపర్ బ్యాగుల తయారీలో పాల్గొనడం ద్వారా ఉపాధిని పొందుతున్నాయి. ప్రత్యేకంగా గ్రామీణ మహిళలకు ఇది ఆదాయ మార్గంగా మారుతోంది. పేపర్ బ్యాగుల రంగం స్వయం ఉపాధికి అనువైనదిగా నిరూపిత మవుతోంది. ప్రస్తుతం దేశంలో పలు రాష్ట్రాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం విధించాయి. కానీ నిషేధం అమలులో ఖచ్చితత్వం ఉండాలి. ప్రజల్లో పర్యావరణ అవగాహన పెరిగితేనే ఈ ప్రయత్నాలు ఫలిస్తాయి.

వినియోగ దారులు దుకాణాలకు వెళ్తున్నప్పుడు తమతో పేపర్ బ్యాగులు లేదా జ్యూట్ సంచులు తీసుకెళ్లడం అలవాటుగా మార్చు కోవాలి. వ్యాపారులు కూడా పర్యావరణ హితం కోసం ప్రయత్నించి, ప్లాస్టిక్‌కు బదులుగా పేపర్ సంచులనే అందించాలి. స్కూళ్లు, కాలేజీలు, సేవా సంస్థలు ఈ విషయంపై విద్యా సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించి చైతన్యం కలిగించాలి. పర్యావరణ పరిరక్షణలో వ్యక్తిగత బాధ్యత ఎంతో ముఖ్యమైనది. ప్రతి ఒక్కరి మార్పే ప్రపంచం మారడానికి తొలి మెట్టు. ఒక పేపర్ బ్యాగ్ ఉపయోగించడం చిన్న విషయంగా అనిపించవచ్చు. కానీ అదే సంచి ఒక చేపను, ఒక చెట్టును, ఒక ఊపిరి తిత్తును కాపాడే పరిణామంగా మారవచ్చు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడమంటే నిషేధించే ప్రయత్నం కాదు. అది మన భవిష్యత్తును నిర్మించేందుకు తీసుకునే చైతన్య బద్ధమైన నిర్ణయం. ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవం ప్రతి మనిషికీ ఒక ప్రశ్న వేస్తుంది – మనం భూమికి మిత్రులమా? లేక శత్రువులమా లేక ముప్పులమా? ప్లాస్టిక్‌కు గుడ్‌బై చెప్పి పేపర్ బ్యాగ్‌ను స్వీకరించడం ద్వారా మనం ప్రకృతి పక్షంలో నిలబడి, భూమిని భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించ గలమని ఈ దినోత్సవం స్పష్టంగా తెలియ జేస్తోంది.

# సాయి విజన్ కాలనీలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే



నారాయణపేట టౌన్ జూలై 11(వుదయం ప్రతినిధి ) స్థానిక సాయి విజన్ కాలనీలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మొక్కలు నాటారు.సాయిహనుమాన్ లైన్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు డాక్టర్ విశ్వనాథ్, శివరాజ్ అడ్వకేట్, రవి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రైటర్, రాములు గౌడ్, పంపయ్య, శివా, ఆనంద్, ఎక్సైజ్ సురేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, గందె చంద్రకాంత్, హరి నారాయణ బట్టడ్, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవరెడ్డి, సందీప్ రెడ్డి, డాక్టర్ గీతా విశ్వనాథ్, శ్యామల వెంకటరామిరెడ్డి, అన్నపూర్ణ, శ్రావణి, స్వప్న, స్వాతి, మాధవి, అనిత పాల్గొన్నారు.

# నిదానపురం, నాగవరప్పాడు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోసిన అధికారులు



మధిర జూలై 11 (వుదయం ప్రతినిధి) మధిర మండలం నిధానపురం, నాగవరప్పాడు గ్రామాలలో హౌసింగ్ డిపార్ట్మెంట్ ఏఈ,మధిర మండల ఎంపీడీవో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు,మండల బిసి సెల్ అధ్యక్షులు చిలివేరు బుచ్చి రామయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, నిదానపురం గ్రామ శాఖ అధ్యక్షులు గుండా వీరారెడ్డి, మాజీ సర్పంచ్ బాధా కృష్ణారెడ్డి,షేక్ జాకీర్ హుస్సేన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాధ పద్మ, నగరపాడు గ్రామ శాఖ అధ్యక్షులు పల్లపోతుల లక్ష్మయ్య, ముచ్చు నరసింహ రావు,ఎం.యాదవ్,డి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం అండగా నిలుస్తుంది: సూరంశెట్టి కిషోర్



మధిర జూలై 12 (వుదయం ప్రతినిధి) అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబ సభ్యులకు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. మధిర, అంబర్పేట, అలినాగారం, ఆత్కూరు, చిలుకూరు, దిదుగుపాడు, ఖమ్మంపాడు, కృష్ణాపురం, మడుపల్లి, మాటూరు పేట, నాగవరప్పాడు, నిదానపురం, రాయపట్నం, రొంపిమల్ల, సిద్దినేనిగూడెం, సిరిపురం, వంగవీడు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 12,75,500 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. చెక్కులను అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య,ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లడి గోపాలరావు,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు,నిడమనూరు వంశీకృష్ణ, ముప్పా వెంకయ్య బాబు,పట్టణ కాంగ్రెస్ నాయకులు మైలవరపు చక్రి,ఎండి రహీం, బొల్లెపోగు సత్యానందం,ఆవుల శ్రీను, దూదేకుల జానీ,పుట్టా పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజా రక్షణకు ముందస్తు చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా జూలై 11(వుదయం ప్రతినిధి): ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల రక్షణకు ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున ప్రజల సౌకర్యార్థం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాలు సంభవించినప్పుడు ఏర్పడే వరదలు, విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేందుకు, ఆస్తులు నష్టపోకుండా సత్వరమే సేవలు అందించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వరదలు, విపత్తులు సంభవించినప్పుడు సహాయం కోసం ప్రజలు కంట్రోల్ రూమ్ నం.08736- 250501 లో సంప్రదించవచ్చని, విద్యుత్ బిల్లులకు సంబంధించిన సమస్యలు సైతం వినియోగదారులు ఈ నెంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. విద్యుత్ బిల్లుకు సంబంధించిన డాక్యుమెంట్లను వాట్సాప్ నం.9492120078 కు పంపించాలని తెలిపారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా అధికార యంత్రాంగం ఎల్లప్పుడు అందుబాటులో ఉండి అవసరమైన సేవలు అందిస్తుందని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.

# ప్రమాదాలకు అనారోగ్యానికి గురై కోల్కొన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ.



ఖానాపురం జూలై 11(వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామంలోని ఇటీవలే ప్రమాదాలకు అనారోగ్యానికి గురై కోల్కొన్న కుటుంబాలకు నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారంతో మంజూరైన ఒక లక్ష ఏడు వేల రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ పండు చెక్కులను గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె లాల్ సాబ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులు నోముల కవిత, ఎస్ కె యాకుబ్బి, నల్లతిగల కొమురయ్య,భైరోజు రామలింగచారి, గుండెగాని మహేందర్, వరమ్మలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకుడు బిక్కి మురళి,గట్ల సుదర్శన్, నరగాని సమ్మయ్య, ఎస్.కె చాంద్ పాషా, లింగిడి,మారగని లింగయ్య, జానీమియా, యాకూబ్ అలీ, మహమ్మద్ నజీర్, అక్రమ్, రాధాకృష్ణ, జీలని ,పాషా, మహేష్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# అమాలి సంఘం భవన నిర్మాణం కోసం భూమి పూజ ఎమ్మెల్యే నిర్వహించారు






దేవరకద్ర నియోజవర్గం జూలై 11వుదయం ప్రతినిధి): మదనాపురం మార్కెట్ యార్డులో అమాలి సంఘం భవనం నిర్మాణం కోసం శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు అనంతరం ఆయన విలేకరుల సమావేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలలో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని పది సంవత్సరాలలో టీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి ఏమి చేయలేదని ఆయన అన్నారు కార్మికుల కష్టాలు గుర్తించి వారికి విశ్రాంతి భవనం నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్లపై హర్షం

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం



నారాయణపేట టౌన్ జూలై 11(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకోని రావాలని నిర్ణయం తీసుకోవడం పట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. సలీం శుక్రవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.బిసి వర్గాల ఆత్మ గౌరవాన్ని, సామాజిక న్యాయం అందించే చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఎంతో కాలంగా బిసి లు ఎదురుచూస్తున్నా ప్రాతినిధ్యం ఇప్పుడు న్యాయబద్ధంగా సమకూర పోతుందన్నారు. పాలన వ్యవస్థలో బీసీలకు నైతికంగా రాజకీయంగా తగిన స్థానాన్ని కల్పించడంలో ఈ నిర్ణయం మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. బీసీ సామాజిక వర్గాలు రాష్ట్రంలో అధిక శాతం ఉన్నప్పటికీ స్థానిక సంస్థల్లో వారికి తగిన ప్రాతినిధ్యం ఇప్పటిదాకా లభించలేదన్నారు. ఈ దశలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల వేలాదిమంది బీసీ ప్రజాప్రతినిధులకు అవకాశం లభించనుందన్నారు. ప్రజాస్వామ్యానికి ఇది నిజమైన గౌరవం అన్నారు. బీసీల అభ్యున్నతికి అనగారిన వర్గాల సామాజిక అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సరైన అవకాశాలు కల్పించేందుకు ఈ నిర్ణయం ఎంతో మేలు చేస్తుందన్నారు.బీసీలకు రిజర్వేషన్లు చట్టబద్ధం చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్గానికి ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన.

## మొక్కలు నాటిన ఇన్చార్జి ఎంపిడిఓ సునీల్ కుమార్ రాజ్.



ఖానాపురం జూలై 11వుదయం ప్రతినిధి): మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని ఇన్చార్జ్ ఎంపీడీవో గ్రామ స్పెషల్ ఆఫీసర్ సునీల్ కుమార్ రాజు విద్యార్థులకు ప్రజలకు తెలిపారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో వనమహోత్సవంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ఇంచార్జ్ ఎంపీడీవో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను గ్రామస్తులను ఉద్దేశించి ఇన్చార్జ్ ఎంపీడీవో మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను కాపాడుట ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. అనంతరం గ్రామస్తులకు పలు రకాల మొక్కలను పంపిణీ చేశారు. గ్రామంలోని నర్సరీని పరిశీలించి సిబ్బందికి పాలు సూచనలు చేశారు.అలాగే ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజనంను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలోని అభివృద్ధి సీజనల్ పనులపై గ్రామపంచాయతీ కార్యదర్శికి సిబ్బందికి పలు సూచనలు ఇన్చార్జి ఎంపిడిఓ గ్రామ స్పెషల్ ఆఫీసర్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్, కార్యదర్శి పులి స్రవంతి, ఉపాధ్యాయులు విద్యార్థులు జిపి సిబ్బంది ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి త్రివేణి లో ఘనంగా వనమహోత్సవం.




సత్తుపల్లి జూలై 11వుదయం ప్రతినిధి): ఆర్సి ఎస్ కే వై పాషా సత్తుపల్లి మున్సిపాలిటీ లోని గుడిపాడు రోడ్డు లో త్రివేణి పాఠశాలలో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా త్రివేణి పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఎస్ఐ అశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల ఆవరణలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం ఎంతో ప్రాధాన్యత గలదని, ప్రతి విద్యార్థి విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. హరితహారం సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి సీఈఓ మురలీకృష్ణ విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో త్రివేణి పాఠశాల ప్రిన్సిపాల్ సరిత క్యాంపస్ ఇంచార్జ్ వంశీ, వైస్ ప్రిన్సిపల్ శ్రీ పద్మ, హైస్కూల్ ఇంచార్జ్ పవన్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు.



నర్సంపేట జూలై 11వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించినారు. ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని గురువులకు శాలువాలతో సన్మానం చేసి వారి ఆశీర్వచనాలు పొందారు. అనంతరం వారు మాట్లాడుతూ గురు పౌర్ణమి జ్ఞానం మరియు గురువు యొక్క పాత్రను గుర్తు చేస్తుంది. గురువు లేకుండా జ్ఞాన సముపార్జన సాధ్యం కాదని హిందూ తత్వం చెబుతుంది. "గురుర్ బ్రహ్మా, గురుర్ విష్ణుః, గురుర్ దేవో మహేశ్వరః" అనే శ్లోకం గురువును దైవంతో సమానంగా కొనియాడుతుంది. ఈ రోజు మనలోని అజ్ఞానాన్ని తొలగించి, జ్ఞాన జ్యోతిని వెలిగించే గురువులకు కృతజ్ఞతలు తెలపడానికి ఒక అవకాశంగా భావిస్తానన్నారు. జ్ఞాన సంప్రదాయాన్ని, గురు-శిష్య బంధాన్ని గౌరవించే మహోత్సవం. ఈ రోజున మనం మన గురువులను స్మరించుకుని, వారి ఉపదేశాలను జీవితంలో ఆచరించడానికి సంకల్పం చేయాలి. గురు పౌర్ణమి మనలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని రగిలించి, జ్ఞాన మార్గంలో నడిపిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ, పొనుగోటి రవీంద్ర చారి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రామచందర్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, పట్టణ ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శులు అశోక్, కోశాధికారి తౌటమ్ నిశాంత్, యువమోర్చా నాయకులు తప్పెట్ల సతీష్, అబ్బారబోయిన రాజ తదితరులు పాల్గొన్నారు.

# హీరో ఆర్కే సాగర్ ది 100" సినిమా పోస్టర్ ఆవిష్కరణ చేసిన వరంగల్ జనసేన నాయకులు.




నర్సంపేట జూలై 11వుదయం ప్రతినిధి): నర్సంపేట జనసేన నాయకుల ఆధ్వర్యంలో ప్రముఖ సినీ నటులు, జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, మొగలిరేకులు సీరియల్ ఫేమ్ ఆర్కె సాగర్ హీరోగా నటించిన ది100 సినిమా పోస్టర్ ని వరంగల్ జనసేన నాయకులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జీ మేరుగు శివకోటి యాదవ్ ఆధ్వర్యంలో హనుమకొండలోని ఏషియన్ శ్రీదేవి మల్టీప్లెక్స్ థియేటర్లో జిల్లా నేతలతో కలిసి ఆవిష్కరించడం తెలిపారు. ఈ సందర్భంగా శివకోటి యాదవ్ మాట్లాడుతూ ఈ సినిమా ఒక మంచి కంటెంట్ తో ప్రస్తుత సమాజంలో యువత, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న వాస్తవ సంఘటలను జోడించి ఒక మంచి సందేశాన్ని ఇచ్చే విధంగా, పోలీస్ ఆఫీసర్ పాత్రలో విక్రాంత్ ఐపీఎస్ గా సాగర్ నటన చాల అద్భుతంగా ఉందని తెలిపారు. ఇలాంటి సందేశాత్మక మంచి చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో వీక్షించి ఈ సినిమాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన నాయకులు గడ్డం రాకేష్,గోళ్ల రాజేంద్రప్రసాద్, ఓర్సు రాజేందర్, బొబ్బ పృథ్వీరాజ్, గాండ్ల అరుణ్, డేవిడ్,ప్రశాంత్ రెడ్డి,శివ, నవీన్, అభిలాష్, రేవంత్, వినయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు. మేరుగు శివ కోటి యాదవ జనసేన నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్, జూలై 11వుదయం ప్రతినిధి): ఇళ్లు లేక బాధపడుతున్న నిరుపేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లను అందించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ శ్రీరామ్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రోసీడింగ్ కాపీలను అందజేసి, ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. నియోజకవర్గంలో దాదాపు 4800 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు

# యూజీడీ అభివృద్ధి... పనులలో వేగం పెంచాలి

- అధికారులను కోరిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి
- కాలనీ వాసులతో కలిసి అయోధ్య నగర్ నుండి సుమ కాలనీ మీదుగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల పరిశీలన





మేడిపల్లి జూలై 11వుదయం ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మొదటి వార్డులో రూ.80 లక్షల వ్యయంతో అయోధ్య నగర్ నుండి సుమ కాలనీ మీదుగా చెరువు వరకు చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పైపులైన్ పనులలో వేగం పెంచాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి శుక్రవారం అధికారులను కోరారు. కాలనీ ప్రజలతో కలిసి పనులను పరిశీలించారు. వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని అలాగే కాలనీ పరిధిలోని ప్రజలు తమ తమ ఇండ్లకు వ్యక్తిగత లైన్లను అధికారుల, కాంట్రాక్టర్ సమన్వయంతో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఎంతటి వరదలు వచ్చినా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుతో అయోధ్య నగర్, సుమ కాలనీ ప్రజలకు వరద నీటి సమస్య తలెత్తదన్నారు.

వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని, మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య నిర్వహణ క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. అలాగే సీసీ రోడ్డు పునర్నిర్మాణం పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల, బీఆర్ఎస్ నాయకులు, సుమ కాలనీ అధ్యక్షులు పన్నాభాయ్, ఖైసర్,అక్షిత్ యాదవ్,శ్యామ్ రావు, చంద్రశేఖర్, శరత్, అనిల్, బాబూరావు, రామకృష్ణ రావు, జ్యోతి, శారదా తదితరులు పాల్గొన్నారు

# ట్రాన్స్ జెండర్లకు నైపుణ్య శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల జూలై 11 (వుదయం ప్రతినిధి) జిల్లాలో నిరుద్యోగులైన ట్రాన్స్ జెండర్లకు ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని, స్వయం ఉపాధి పొందేలా వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అర్హులైన వారు https://wdsc.telangana. gov.in / వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి సునంద ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా అభ్యర్థులకు డ్రైవింగ్, ఫోటోగ్రఫీ-వీడియోగ్రఫీ, బ్యూటీషియన్, జ్యూట్ బాగ్ టైలరింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణలు అభ్యర్థుల భవిష్యత్తులో స్వయం ఉపాధిని అందించేందుకు మార్గం సుగమం చేస్తాయి. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది జూలై 23 గా నిర్ణయించబడింది. ఉద్యోగ అవకాశాలు కోరుకునే నిరుద్యోగ ట్రాన్స్ జెండర్లకు వ్యక్తుల కోసం రిజిస్ట్రేషన్ ఫారం https://wdsc.telangana.gov.in / వెబ్ సైటు ద్వారా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల ట్రాన్స్‌జెండర్ అభ్యర్థులు తమ వివరాలతో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాలకు 040-24559050 ను సంప్రదించగలరని తెలిపారు.

# గద్వాల డీఎస్పీ కార్యాలయం ని ఆకస్మికంగా సందర్శించిన

**-గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్ రావు**



గద్వాల జూలై 11 (వుదయం ప్రతినిధి) జిల్లాలో శాంతి భద్రతలు, ప్రజలకు అందుతున్న పోలీస్ సేవల నాణ్యతను పర్యవేక్షించేందుకు గద్వాల్ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్ రావు శుక్రవారం గద్వాల డీఎస్పీ కార్యాలయంలో అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు.బ్తనిఖీ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కేసులపై త్వరితగతిన యాక్షన్ తీస్కోవాలి. గ్రేవ్ కేసులపై టైం బౌండ్లు తయారు చేసి త్వరితగతిన ప్లాన్ అఫ్ యాక్షన్ తీసుకోవాలి. కన్విక్షన్ రేట్ పెంచాలి. వర్షాకాలం మొదలైనందు వలన రైతులు పొలం పనుల్లో నిమగ్నమై ఉంటారు. ఈ సమయంలోనే నకిలీ విత్తనాల పంపిణీ పై దృష్టి సారించాలి. వరకట్న వేధింపు కేసుల్లో త్వరితగతిన యాక్షన్ తీసుకోవాలి. సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగంపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించమని సూచించారు. డి ఎస్పీ కి కార్యాలయ నిర్వహణ, దర్యాప్తు ప్రగతి, రిజిస్టర్లు, హాజరు పుస్తకాలు, ఫిర్యాదుల నమోదు తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు. అలాగే ప్రజల ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు, పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కార పరిస్థితులను సమీక్షిస్తూ, విచారణలో వేగం తీసుకురావాలని డి.ఎస్పీకి ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "ప్రజల పట్ల పోలీసుల ప్రవర్తన మర్యాద పూర్వకంగా ఉండాలి. కార్యాలయ వాతావరణం ప్రజలకు నమ్మకం కలిగించేలా ఉండాలి. ప్రతి పోలీస్ సిబ్బంది విధులను నిబద్ధతతో నిర్వర్తించాలి" అని సూచించారు.

# 8వ వార్డును సందర్శించిన మున్సిపాలిటీ అధికారులు



అలంపూర్ జూలై 11 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ లోని 8వ వార్డును మున్సిపాలిటీ కమిషనర్ సైదులు, ఏఈ రాజశేఖర్ సిబ్బంది, భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి తో కలిసి సందర్శించారు. అనంతరం పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ కాలనీవాసులతో అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు చెత్తా చెదారం పేరుకుపోవడం, కంప చెట్లు ఏపుగా పెరగడం, మురికినీటి కాలువలు సరిగా లేకపోవడం వల్ల మురికి నీరంతా ఒకే చోట చేరటం వల్ల దోమలు, ఈగలు వంటివి పెరగడం, డెంగు, మలేరియా, డయేరియా వంటి వ్యాధులతో ప్రమాదం ఉన్నదని అన్నారు. పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు, రోడ్లు, నీటి సరఫరా, వీధి లైట్లు వంటి వాటికి సంబంధించిన సమస్యలను వారికి వివరించడం జరిగింది. సమస్యలను పరిష్కరించడానికి స్థానిక మున్సిపల్ కమిషనర్, ఏఈ కలిసి పని చేయాలనీ అన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం, వార్డు అభివృద్ధికి కృషి చేయాలనీ అన్నారు. ప్రజలు అడిగిన పలు సమస్యలను పరిష్కరించుటకు మా వంతు ప్రయత్నం చేస్తామని, సానుకూలంగా స్పందించారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వీరేష్ గౌడ్, జైపాల్ రెడ్డి, వెంకటేష్, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి.!




హనుమకొండ, జులై 11(వుదయం జిల్లా ప్రతినిధి) : షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికిహనుమకొండ జిల్లా కళ్యాణి కన్వెన్షన్ హాల్లో అవగాహన సదస్సును ఎన్జీవో తాజ్ ఖాన్ ఆధ్వర్యంలో కేంద్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఆదేశాలతో వరంగల్ హనుమకొండ బ్యాంక్ ఎల్డీఎంలు(లీడ్ బ్యాంకు) మూర్తి డీజీఎం సిజీటీ ఎంఎస్ఇ లతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డీజిఎం మూర్తి మాట్లాడుతూఎస్సీ, ఎస్టీలు బ్యాంకుల ద్వారా రుణాలుతీసుకొనిపారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఏ విధంగా ముందుకు వెళ్లాలో తెలియజేసినారు.ఎస్సీ ఎస్టీలు వారు పెట్టుకున్న ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉండి ఆ రిపోర్టును బ్యాంకు వారికి అందజేసిన తర్వాత ఎటువంటి గ్యారెంటీ లేకుండా కోటి రూపాయల నుండి 5 కోట్ల వరకు ప్రాజెక్ట్ రిపోర్ట్ ని బట్టి ఇవ్వడానికి బ్యాంకర్లు ముందుకు రావాలని తెలిపినారు.దీనికి సంబంధించిన గ్యారంటీని సిజి టిఎంఎస్ ఈ ఇస్తుందని తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న జాతీయ బ్యాంకుల అధికారులు షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిన్న పల్లి కొమురయ్య, జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి, రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చంద్రమౌళి, కార్పొరేటర్ రవి నాయక్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత మల్లేష్ ,అధ్యక్షులు సూరారపు నిరంజన్ , జిల్లా నాయకులు కిన్నెర రంజిత్ ,డక్క ప్రభాకర్ ,రాష్ట్ర ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకులు ఆరూరి సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా నాయకురాలు ఎలుక సుగుణ, ధర్మసాగర్ మండల పారిశ్రామిత్ర కొట్టే పద్మారావు , షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల పారిశ్రామికవేత్తలు దాదాపుగా ఒక వంద మందిగా పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి: తహసీల్దార్ రాంబాబు




మధిర జులై 11 (వుదయం ప్రతినిధి) 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడు,పౌరురాలు ఓటరుగా నమోదు చేసుకోవాలి. తహసీల్దార్ ఆర్. రాంబాబు మధిర నియోజకవర్గ స్థాయిలో ఐదు మండలాలకు బిఎల్వోల శిక్షణలో భాగంగా చివరి రోజు మధిర మండలం లోని బి ఎల్ ఓ లకు శుక్రవారం స్థానిక టి.వి.ఎం పాఠశాలలో నేషనల్ ట్రైనింగ్ ప్రోగ్రాం అండ్ కెపాసిటీ బిల్డింగ్ పై శిక్షణా కార్యక్రమం తహసీల్దార్ అధ్యక్షతన జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో తహసీల్దార్ రాంబాబు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడు,పౌరురాలు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. బిఎల్ఓ లు అందరూ వారి బాధ్యతలు,విధులు గురించి పూర్తిగా తెలుసుకోవాలని తెలిపారు. ప్రతి బి ఎల్ ఓ ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని ప్రజా ప్రతినిధులతో చర్చించి వారి సలహాలు,సూచనలు తీసుకోవాలని తెలిపారు.ఓటరు జాబితాలోని చనిపోయిన,షిఫ్ట్ అయినా మరియు డూప్లికేట్ (డబుల్) ఓటర్లను ఎప్పటికప్పుడు గుర్తించాలన్నారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లతో (బిఎల్ఎ )లతో చర్చించి ఓటరు జాబితాలో కావలసిన సవరణలు గుర్తించాలన్నారు.ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ డేవిడ్ కరుణాకర్ మాట్లాడుతూ ప్రతి బిఎల్ఓ ఫారం 6,6,7,8 లగురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని, క్షేత్ర పరిశీలనలు చేయాలని,బిఎల్ఎ లను సమన్వయం చేసుకోవాలని, పోలింగ్ బూత్ ఏరియా మ్యాప్ (నజరీ నక్షా)ను రూపొందించుకోవాలని తెలిపారు. మరియు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ లో బిఎల్ఓ విధుల గురించి తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మధిర నియోజకవర్గ ఏఎల్ఎంటిలు జె. విశ్వనాథం,ఎండి జమీర్, ఎండి రఫీలు బిఎల్ ఓల బాధ్యతలు, విధులు, సాధారణ సూచనలు,ఫారం 6,6 ఏ,7,8, బి ఎల్ ఓ రిజిస్టర్, ఫారం 9,10,11 ,11ఏ,1బిల గురించి, ఇంటింటి సర్వే, బూత్ స్థాయి వాలంటీర్లు బి ఎల్ విల గురించి,బూత్ స్థాయి అవగాహన బృందము బీఏజీల గురించి, బూత్ లెవెల్ ఏజెంట్ బిఎల్ఎ ల గురించి, బిఎల్ఓ ఏపీపీ, ఓటర్ హెల్ప్ లైన్ యాప్,సి విజిల్ యాప్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ ల గురించి, పూర్తిగా క్షుణ్ణంగా పీ పీ టీల ద్వారా విశ్లేషణతో, బిఎల్ఓలకు అవగాహన కల్పించడం జరిగింది. శిక్షణలో బిఎల్ఓ లందరికీ ఆన్లైన్ ద్వారా ఎగ్జామ్ ను నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం బి ఎల్ ఓ లకు ఇస్తున్న శిక్షణ నేషనల్ ట్రైనింగ్ ప్రోగ్రాం అండ్ కెపాసిటీ బిల్డింగ్ మధిర నియోజకవర్గ స్థాయిలో 5 మండలాల్లో శుక్రవారంతో ముగిసినది. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఆపరేటర్ ఎండి రఫీ,ఆర్ఐ భాను ప్రసాద్,ఏఎస్ఓ సాయి,ఆఫీస్ సిబ్బంది మండలంలోని బిఎల్ఓ లు పాల్గొన్నారు

# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏసీ ప్రెస్ మీట్ హాల్ ప్రారంభం.!



హనుమకొండ, జూలై 11(వుదయం జిల్లా ప్రతినిధి) : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ మొదటి అంతస్తులో ఆధునీకరించిన ప్రెస్ మీట్ హాల్ ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ప్రారంభించారు. ప్రెస్ మీట్ కోసం వచ్చే వారికి, మీడియాకు ప్రత్యేకంగా కుర్చీలు, హాల్ లో ఆధునిక లైటింగ్ సౌకర్యంతో పాటు ఏసీలు ఏర్పాటు చేశారు. క్లబ్ అభివృద్ధిలో భాగంగా అవసరమైన శాశ్వత పనులను చేస్తున్నామని ఈ సందర్భంగా అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, అల్లం రాజేష్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయకార్యదర్శులు సంపెట్ సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, దొమ్మాటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు, ఎండీ నయీంపాషా,గుండెబోయిన దిలీప్ కుమార్, కందుకూరి సంజీవ్, మంచాల రాజు పాల్గొన్నారు. అనంతరం క్లబ్ బాధ్యుల సాధారణ సమావేశం అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా గౌరవ సభ్యులకు వారంలోపు ఇన్సూరెన్సులు చేయించాలని అందుకోసం 2-3 రోజుల్లో విధి, విధానాలు ప్రకటిస్తామని చెప్పారు. క్లబ్ సభ్యుల కోసం గుండె, నరాలు, గ్యాస్ సంబందిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించి, ప్రముఖ వైద్యులచే మెగా హెల్త్ క్యాంపు నిర్వహించాలని నిర్ణయించారు. క్లబ్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తామని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టులు కాని వారికి క్లబ్లో ఎట్టిపరిస్థితుల్లోనూ సభ్యత్వం కొనసాగించకూడదని, అక్రమ మార్గంలో సభ్యత్వం పొందిన వారి సభ్యత్వాన్ని తొలగించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. పలు అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, అల్లం రాజేష్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయకార్యదర్శులు సంపెట్ సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, దొమ్మాటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు, ఎండీ నయీంపాషా,గుండెబోయిన దిలీప్ కుమార్, కందుకూరి సంజీవ్, మంచాల రాజు పాల్గొన్నారు.

# జర్నలిస్టు శాగంటి శ్రీనివాస్ కు ఐజేయూ నాయకుల పరామర్శ



హనుమకొండ, జూలై 11(వుదయం జిల్లా ప్రతినిధి) : సీనియర్ జర్నలిస్టు, ప్రజాపక్షం కేయూ క్యాంపస్ రిపోర్టర్ డాక్టర్ శాగంటి శ్రీనివాస్ ను పలువురు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఇటీవల శాగంటి శ్రీనివాస్ కు హైదరాబాద్ లోని సన్ షైన్ హాస్పిటల్ లో అనారోగ్యం కారణంగా సర్జరీ జరిగింది. చికిత్స అనంతరం ప్రస్తుతం హనుమకొండలోని అడ్వకేట్స్ కాలనీలోని నివాసంలో ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా యూనియన్ తరుపున అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. శ్రీనివాస్ ను పరామర్శించిన వారిలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, నాయకులు సంపతి ప్రభాకర్, ఎండి ఉస్మాన్ పాషా తదితరులు ఉన్నారు.

# కుటుంబ నియంత్రణలో పురుషుల భాగస్వామ్యం ఉండాలి

**-ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన ర్యాలీ**

**-జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి**



నాగర్ కర్నూల్ జూలై 11(వుదయం ప్రతినిధి) కుటుంబ నియంత్రణలో పురుషుల భాగస్వామ్యం కూడా ఉండాలి అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి అన్నారు శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఐక్యరాజ్యసమితి సూచనల మేరకు 1989 సంవత్సరం నుంచి ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నారని, జనాభా పెరుగుదల వలన కలిగే సవాళ్లు, సమస్యల గురించి ప్రజలకు అవగాహన కలగాలని ప్రధాన ఉద్దేశంతో ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి ఇచ్చిన నినాదం" శారీరకంగా మరియు మానసికంగా సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరైన సమయం". ప్రసవం మహిళలకు పునర్జన్మ లాంటిది. కావున పురుషులు కుటుంబ నియంత్రణలో ముఖ్యమైన భాగస్వామ్యం తీసుకోవాలి. ఎటువంటి అపోహలకు లోనవ్వకుండా కోత, కుట్టులేని ఎన్. ఎస్. వి. ఆపరేషన్ కు ముందుకు రావాలి. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సుశిక్షితులైన వేసేక్టమీ సర్జన్ అందుబాటులో ఉన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. ప్రస్తుతం శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులైన ట్యూబెక్టమీ, వేసేక్టమీ లతో పాటు ప్రత్యామ్నాయ తాత్కాలిక పద్ధతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం వారు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతున్నది. ఈ తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులను మొదటి బిడ్డ కోసం కనీసం 2 సంవత్సరాల వ్యవధి పాటించడం, మొదటి రెండవ బిడ్డ మధ్య కనీసం 3 సంవత్సరాల వ్యవధి కోసం వినియోగించుకోవాలి. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లాలో మాల- ఎన్, ఛాయా నోటి మాత్రలు, కాపర్- టీ, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇచ్చే అంతర ఇంజక్షన్లు, పురుషులకు నిరోద్ లు అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్, డాక్టర్ లక్ష్మణ్ ,డాక్టర్ కృష్ణమోహన్, జడ్.పి హెచ్ఎస్ హెడ్మాస్టర్ భాస్కర్ రెడ్డి, మంజుల టీచర్, వైద్యాధికారి డాక్టర్ సంతోష్ అభిరాం, ఏ పి ఓ లు సుకుమార్ రెడ్డి, ఆర్ శ్రీనివాసులు, విజయ్ కుమార్, విజయ్, కొట్ర నిరంజన్, ఫసియుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ, ఏ ఎస్ ఓ మల్లికార్జున్, రమేష్, సురేష్, జిల్లా ఫార్మసీ అధికారులు సురేష్ కుమార్, కుమార్, ఎం ఎల్ హెచ్ పి లు డాక్టర్ నీరజ్, డాక్టర్ రామకృష్ణారెడ్డి,హెల్త్ అసిస్టెంట్ రాజవర్ధన్ రెడ్డి, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి!

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**-జిల్లా కలెక్టరేట్ లో నియోజకవర్గ స్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడకల ఇళ్లు, కాజీపేట ఆర్వోబీ, భద్రకాళి చెరువు పూడికతీత పనులపై ఎమ్మెల్యే సమీక్ష**



హనుమకొండ, జూలై 11(వుదయం జిల్లా ప్రతినిధి) : నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వరంగల్ పశ్చిమ నియోజక వర్గ స్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇళ్లు, కాజీపేట ఆర్వోబీ నిర్మాణ పనుల పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత పనులపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి లతో కలిసి రెవెన్యూ, మున్సిపల్, గృహ నిర్మాణ, ఆర్ అండ్ బీ, సాగునీటిపారుదల శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట ఆర్వోబీ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పనులు ఆలస్యం కాకుండా వేగంగా చేపట్టాలన్నారు. అధికారులు, గుత్తేదారు సంస్థ సమన్వయంతో పనులు పూర్తిచేయాలన్నారు. నియోజకవర్గంలో రెండు పడక గదుల ఇళ్లు, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన వివరాలను, ఇప్పటివరకు వాటి పురోగతిపై కలెక్టర్ అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనుల గురించి సాగునీటిపారుదల శాఖ అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, హౌసింగ్ పిడి రవీందర్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్, హనుమకొండ,కాజీపేట తహసీల్దారులు రవీందర్ రెడ్డి, భావు సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డును ఆత్రుతగా తవ్వారు.

-అడ్డదిడ్డంగా వదిలేశారు.
-మరమ్మతులు చేయండి.
-ముస్లిం ఐక్య సంఘం మధిర పట్టణ అధ్యక్షులు సయ్యద్ రఫీద్.



మధిరజూలై 11 (వుదయం ప్రతినిధి): అండర్ డ్రైనేజీ నిర్మాణం చేస్తామంటూ బాగున్న రోడ్డును తవ్వేసి నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముస్లిం ఐక్య సంఘ మధిర పట్టణ అధ్యక్షులు సయ్యద రసీద్ అన్నారు. మధిర పట్టణం 13వ వార్డులో అండర్ డ్రైనేజీ పనుల్లో భాగంగా కాంట్రాక్టర్ ఉన్న సీసీ రోడ్డును తవ్వేసి నిర్లక్ష్యంగా దిలేశారన్నారు. ఈసీసీ రహదారి పై రాత్రి,పగళ్ళు తేడా లేకుండా ఈ ప్రాంత ప్రజలు,వాహనదారులు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారు ఉన్న రోడ్లను తవ్వి ప్రజలకు రోడ్డు మార్గం లేకుండా చేయటం ఏమిటి అని ప్రశ్నించారు. ధ్వంసం చేసిన సీసీ రోడ్డును తక్షణమే జాప్యం చేయకుండా సత్వరమే రోడ్డు నిర్మాణాని చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన డిమాండ్ చేశారు.

# మధిర మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఫ్రైడే, డ్రైడే కార్యక్రమము



మధిర జూలై 11 (వుదయం ప్రతినిధి) మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పలు వార్డులలో ఫ్రైడే- డ్రై డే కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ రాబోవు వర్ష కాలంలో డెంగ్యూ, మలేరియా, టైపాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వాడకంలో లేని కులర్లు, తొట్టిలు మరియు టైర్ల లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. 12వ వార్డు లో తడి,పొడి చెత్తను వేరు చేయుట గురించి మహిళలకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఉదయ్,శానిటరీ ఇన్స్పెక్టర్ శివ కృష్ణ , వార్డు ఆఫీసర్ లు, మెప్మా ఆర్పీ లు, మున్సిపల్ సిబ్బంది మరియు ఆశ వర్కర్ లు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ 42% పెంపు చేస్తూ క్యాబినెట్ ఆమోదం పట్ల హర్షం వ్యక్తం చేసిన

-జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ



గద్వాల జూలై 11 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ 42% పెంపు చేస్తూ మంత్రి వర్గ సమావేశంలో ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ లకు రాష్ట్ర క్యాబినెట్ మంత్రి వర్గానికి తెలంగాణ రాష్ట్ర బిసి సమాజం నుండి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ పెంపు చారిత్రాత్మక నిర్ణయమని, బీసీల రాజకీయ ఎదుగులదలకు ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశంలోనే సంచలనం. తెలంగాణ రాష్ట్ర నిర్ణయం దేశంలోని అన్ని రాష్ట్రాలకు దిక్సూచి, బీసీలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ పెంచుతూ మంత్రి వర్గ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే బీసీ రిజర్వేషన్ 42% పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీకి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# హిందు ముస్లింలు వేర్వేరనే భావన ఉండొద్దు

-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





జయశంకర్ భూపాలపల్లి (మంథని) జులై11(వుదయం ప్రతినిధి) హిందువులు వేరు ముస్లింలు వేరు అనే భావన ఎవరిలో ఉండొద్దని, అలాంటి భావనను రూపుమాపాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రామగిరి మండలం సెంటనరీకాలనీలో యం టివిన్, బ్రిక్స్ అధినేత ఎండీ జాఫర్ ఆధ్వర్యంలో పునరుద్ధరించిన జామా మజీద్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రార్థనా మందిరాలు అంటేనే మనశాంతి లభిస్తుందనే భావం ఉంటుందన్నారు. హిందువులు ముస్లింలు క్రైస్తవులు దేవుడి అనుగ్రహంతో మనశాంతి లభిస్తుందని వెళు ్ంటారని, అలాంటి ప్రార్థనా మందిరాల్లో చిన్ని చిన్న వసతుల్లేక దేవుడిని తలచుకునే వెళ్లిపోతుంటారని అన్నారు. కానీ ఇక్కడ మాత్రం బీఆర్ఎస్ నాయకులు జాఫర్ జామా మజీద్‌ను సొంత ఖర్చులతో పునరుద్దరించి దేవుడు స్పష్టంగా అనుగ్రహించే వాతావరణం కల్పించారని కొనియాడారు. ముఖ్యంగా ఇక్కడి వాతావరణం మక్కాను తలపించే విధంగా ఉందని ఆయన అభినందించారు. జాఫర్ అంటేనే స్పెషలైనేషన్‌కు నిదర్శనంగా నిలుస్తాడని ఆయన అన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గంగా జమున తహజీబ్ తరహాలో అన్ని మతాలు కలిసి ఉండాలని పిలుపునిచ్చారని, పదేండ్ల పాలనలో అన్ని పండుగలను కలిసి జరుపుకున్నామని, ఇలాంటి సంస్కృతి కేవలం తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. ఈ మట్టిలో పుట్టిన ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని, కులాలకు మతాలకు అతీతంగా పెరిగిన తానకు అందరూ సమానమేనని ఆయన తెలిపారు. అందరి ఆశీస్సులతో ఈ స్థాయిలో ఉంటూ తనవంతు సాయం, సేవలు అందిస్తున్నానని అన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త తండ్రి మృతి.

-శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ప్రజాప్రతినిధులు.



ఖానాపురం జులై 11 (వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కొమ్ము మల్లయ్యా తండ్రి కొమ్ము వీరస్వామి(83) మృతి చెందగా మృతదేహాన్ని సొసైటీ పర్సన్ ఇన్చార్జ్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాస ప్రవీణ్, ఎస్.కె మౌలానా, ముద్దంగుల సంపత్, ఊడుగుల రాజు యాదవ్, కోడి సోమలింగం, ఎస్.కె లతీఫ్ పాష తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటిని మంజూరి చేయండి మహాప్రభో.

-అధికార పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని దివ్యాంగుడి ఆరోపణ.



చంద్రుగొండ, జులై11: (వుదయం ప్రతినిధి) తనకు ఇందిరమ్మ ఇంటిని రాకుండా అధికార పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని గిరిజన, దివ్యాంగుడు బోడా బానుచందర్ ఆరోపించాడు. చంద్రుగొండ మండలం, కర్నలబోడు గ్రామానికి చెందిన బోడా భానుచందర్ అనే దివ్యాంగుడు శుక్రవారం ఎంపిడిఓ అశోక్ ఎదుట తన గోడును మండల పరిషత్ కార్యాలయంలో వెల్లడించాడు. తనకు అన్ని అర్హతలు ఉన్నా ఇంక ఇందిరమ్మ ఇంటిని రాకుండా ఇందిరమ్మ కమిటి సభ్యులు, అధికార పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. అశ్వరావుపేట గిరిజన నియోజకవర్గానికి వెయ్యి ఇండ్లు ప్రభుత్వం మంజూరి చేసిన, ఆ జాబితలో సైతం తన పేరు రాకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు ఇల్లు వచ్చే వరకు పోరాడుతానని స్పష్టం చేశాడు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు



గద్వాల జూలై 11 (వుదయం ప్రతినిధి) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరుగు కార్యక్రమాల గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సిద్ధప్ప, ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రసూన రాణి జిల్లాలో జరుగు కార్యక్రమాల గురించి గ్రామాల వారీగా తెలుసుకోవడం జరిగినది. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా మొదలకు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. 11.07.2025 నుండి 18.07.2025 వరకు ప్రపంచ జనాభా దినోత్సవం లో భాగంగా కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచించడం జరిగినది.

# మరుగుదొడ్లు మంజూరు చేసిన మంత్రి కి కృతజ్ఞతలు

జయశంకర్ భూపాలపల్లి జులై 11(వుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాల మరుగుదొడ్లు మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు మహాదేవపూర్ మాజీ ఎంపీపీ బి. రాణి బాయి రామారావు శుక్రవారం ఒక ప్రకటలో కృతజ్ఞతలు తెలిపారు మహాదేవపూర్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల కు మరుగుదొడ్లు నిర్మాణం కోసం రు. 5 లక్షలు మంజూరు చేసిన రాష్ట్ర ఐ టీ, పరిశ్రమలు, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ధన్యవాదలు తెలిపారు. మరుగుదొడ్లు సరిగా లేకపోవడతో పాఠశాలలోని బాలికలు ఇబ్బంది పడుతున్నారని మంత్రి దృష్టి కి తీసుకువెళ్లగా వేంటనే స్పందించి రు. ఐదు లక్షలు మంజురు చేశారాని, విద్యార్థుల తరుపున మంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.

# ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ

-జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్



గద్వాల జూలై 11 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ కోర్సులకు ప్రవేశాల కోసం ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బియం.సంతోష్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నందు తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్ రెగ్యులర్ విద్యాసంస్థల ద్వారా పొందే సర్టిఫికేట్‌కు సమానమని, దీనివల్ల ఉన్నత విద్య, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలు, పదోన్నతులు తదితర అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ ప్రవేశాల ద్వారా ముఖ్యంగా ఉద్యోగం చేస్తున్న యువత, వివాహిత మహిళలు, విద్యాభ్యాసం మధ్యలో ఆగిపోయినవారు, గృహిణులు, వయోజనులు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారు తమ విద్యను కొనసాగించేందుకు ఒక చక్కటి అవకాశం లభిస్తుందని తెలిపారు. పదవ తరగతి కోసం కనీసం 14 సంవత్సరాలు,ఇంటర్ కోసం 16 సంవత్సరాల పైబడిన వారు అర్హులని తెలిపారు. ఇంటర్ కోర్సు చదవాలనుకునే వారు టెన్త్ పాస్ అయిన ధృవీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలని అన్నారు. ఓపెన్ స్కూల్ ద్వారా ఎలాంటి వయస్సు పరిమితి లేకుండా, తక్కువ ఖర్చుతో, ఉచిత పాఠ్యపుస్తకాలతో, క్రెడిట్ బదిలీ, పునఃప్రవేశం, సంవత్సరానికి రెండు పరీక్షల అవకాశాలతో అవకాశం లభిస్తుందని తెలిపారు. పదో తరగతికి రూ.1150/-, ఇంటర్మీడియట్‌కు రూ.1500/- ఫీజు ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు తమ పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం, విద్యార్హత పత్రాలు ఉండాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియకు సంబంధించి, పూర్తి వివరాలు సమీప ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల వద్ద లేదా జిల్లా విద్యాధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. జిల్లాలో ఎక్కువ మంది ప్రయోజనం పొందే విధంగా కృషిచేయాలని అధికారులను సూచించారు. ఆసక్తి గల వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజ్, జిల్లా సంక్షేమ అధికారి సునంద, జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక, తదితరులు, పాల్గొన్నారు.

# రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి

హనుమకొండ, జూలై 11(వుదయం జిల్లా ప్రతినిధి): మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం తరపున వివిధ రంగాలలో విశేష ప్రతిభ కనబరచిన బాల బాలికలకు ప్రతి ఏటా ప్రధానం చేస్తున్న ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు ఔత్సాహిక బాల బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2025-26 సంవత్సరానికి గాను అందించనున్న రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు దరఖాస్తులను ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, 18 ఏళ్లలోపు బాల బాలికలు ఆవిష్కరణ మరియు సృజనాత్మకత, సామాజిక సేవ, పర్యావరణం పరిరక్షణ, క్రీడలు, కళలు, సంస్కృతి, సైన్స్ మరియు టెక్నాలజీ, ఇతర రంగాల్లో ప్రతిభ కనబరచిన బాలల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, అర్హులైన వారు తమ దరఖాస్తులను జూలై 30,లోపు ఆన్ లైన్లో http://awards.gov.in వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసిన వివరాల హార్డ్ కాపీలను జిల్లా కలెక్టర్ కార్యాయలయం (సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం( జి1, జి 2) లో సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి పేర్కొన్నారు.

# సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన



బెల్లంపల్లి, జులై11(వుదయం ప్రతినిధి) తాండూరు మండలం ఐబీ కొత్తపల్లి శనివారం సంతలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అధికారులు, కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిత్యం వివిధ పనులమీద మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సులభ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపిఓ అనిల్ కుమార్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఏపీఓ నందకుమార్, పీఆర్ ఏఈ సాయి లత, కార్యదర్శి లక్ష్మన్, ఈసీ రమేష్, టీ ఏ అరుణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, నాయకులు శంకర్ గౌడ్, ప్రవీణ్, షేక్ హైమద్, శ్రీనివాస్, అసిఫ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం సామాజిక ఆరోగ్య కేంద్రానికి కాయకల్ప్ అవార్డు.



జూలై 11 (వుదయం ప్రతినిధి) తిరుమలాయపాలెం మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి , 2024-25 సంవత్సరానికి కాయకల్ప,కమెండేషన్ అవార్డు లభించింది. ఆసుపత్రిలో పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, ఇన్ఫెక్షన్స్ నియంత్రణ వంటి అంశాల్లో మెరుగైన ప్రదర్శన కనబరిచినందుకు ఈ గుర్తింపు లభించింది. హాస్పిటల్ సూపర్డెంట్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కృపా ఉషా శ్రీ నేతృత్వంలో బాహ్య అంచనాల్లో 70 శాతం కంటే ఎక్కువ స్కోరు సాధించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది.

# జాతీయ సదస్సుకు ముస్తాబు అయిన మూన్‌రే ఫార్మసీ సంస్థ — MIPSCON 2025



షాద్నగర్ న్యూస్ జులై 11(వుదయం ప్రతినిధి) రాయికల్ - షాద్ నగర్ - మూన్‌రే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ (MIPS) సంస్థ 2025 జూలై 16 మరియు 17 తేదీలలో తన క్యాంపస్‌లో జాతీయ స్థాయి సదస్సును, “మిప్‌స్కాన్ 2025” పేరిట నిర్వహించనుంది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు శ్రీ కె. పర్వత్ రెడ్డి సదస్సు ఫ్లయర్ మరియు బ్రోచర్‌ను గర్వంగా ఆవిష్కరించారు. విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధిలో ఇటువంటి సదస్సులు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో సక్రమంగా పాల్గొనాలని, ఇది వారి విద్యా ప్రయాణానికి మైలురాయి అవుతుందని ఆయన సూచించారు. సదస్సును ఘనవంతంగా నిర్వహించాలని కోరుతూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సదస్సు ప్రధానంగా క్రింద పేర్కొన్న అంశాలపై దృష్టి పెడుతుంది: ఇన్నోవేషన్ నుండి ప్రభావం వరకు డ్రగ్ రీసెర్చ్, క్లినికల్ ఫార్మసీ మరియు రెగ్యులేటరీ ఎక్సలెన్స్ లో అభివృద్ధి” ప్రిన్సిపాల్ సందేశం: డా. బి. రాజ్ కుమార్ “ఈ సదస్సు ద్వారా విద్యార్థులకు పరిశోధన, నైపుణ్యం మరియు పరిశ్రమలో అనుసంధానం వంటి ముఖ్యమైన అంశాలపై అవగాహన పెరుగుతుంది. దేశం నలుమూలల నుంచి విద్యార్థులు, పరిశోధకులు పాల్గొంటుండటంతో ఇది నిజంగా ఒక గొప్ప శాస్త్రీయ వేదికగా నిలుస్తుందనీ ఆయన అన్నారు”

# అర్హులైన దంపతులకు కుటుంబ నియంత్రణపై అవగాహన కలిగించాలి

### - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ .అప్పయ్య



హనుమకొండ, జూలై 11(వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఈరోజు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి హనుమ కొండ సమావేశ మందిరంలో ప్రోగ్రాం అధికారి మాతా శిశు సంక్షేమం డాక్టర్ మంజుల అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి డిఎం హెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య, సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ప్రపంచ జనాభా 820 కోట్లు ఉండగా అందులో 146 కోట్ల జనాభాతో మన భారతదేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని , ఈ సంవత్సరం థీమ్ "ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం అంతరం"మరియు నినాదం"శారీరకంగా మానసికంగా సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరైన సమయం"లకు అనుగుణంగా వైద్య ఆరోగ్య సిబ్బంది ఇతర ప్రభుత్వ విభాగాల వారితో సమన్వయంతో పని చేస్తూ బాల్య వివాహాల నియంత్రణ, శారీరకంగా మరియు మానసికంగా సంసిద్ధంగా ఉన్నప్పుడే గర్భధారణ గురించి ఆలోచించడం, కొత్తగా పెళ్లయిన దంపతులకు అలాగే మొదటి సంతానం కలిగి ఉన్న దంపతులకు కాన్పుల మధ్య 2-3 సంవత్సరముల వ్యవధి గురించి అందుకోసం అందుబాటులో ఉన్న వివిధ పద్ధతులను అవగాహన కలిగించాలని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో సగటు సంతానోత్పత్తి రేటు కూడా 1.6 కు చేరుకున్నామని, చాలామంది దంపతులు ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలకు పరిమితం అవుతున్నారని వారికి పూర్తి ఆరోగ్య రక్షణ కల్పించాల్సిన బాధ్యత మనందరికీ ఉందన్నారు. ప్రసూతి ఆస్పత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో యుక్త వయసులో పిల్లల నుండి వివాహితులకు గర్భిణీ స్త్రీలకు, అన్ని రకములైన కౌన్సిలింగ్ , పరీక్షలు ,ప్రసవం, ప్రసవానంతర సేవలు మరియు తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు అందుబాటులో ఉ న్నాయని వీటిని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ప్రసవం అయిన తరువాత ఆసుపత్రిలో ఉన్నప్పుడే పి పి ఐయూసీడీని కాన్పుల మధ్య వ్యవధి కొరకు అమర్చే వీలు ఉందన్నారు. అనంతరం కాన్పుల మధ్య ఎవరి కోసం అంతర ఇంజక్షన్లు వాడుతున్న జి శైలజ ను సన్మానించి వెయ్యి రూపాయల నగదు ప్రోత్సాహం అందించారు. కుటుంబ నియంత్రణలో విశిష్టమైన సేవలందించిన కోతకుట్టులేని ఆపరేషన్లు నిర్వహిస్తున్న డాక్టర్ ఎండి యాకుబ్ పాషా, టి విమల నర్సింగ్ ఆఫీసర్,హెల్త్ సూపర్వైజర్ కుమారస్వామి , ఏఎన్ఎం రజిత, టి రమ ఆశ కార్యకర్త లను ఘనంగా సత్కరించి మెమొంటో సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అంతకుముందు ప్రభుత్వ ఆసుపత్రి నుండి పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం, పోచమ్మ కుంట పెద్దమ్మ గడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది సెంట్ ఆన్స్ నర్సింగ్ విద్యార్థులతో నిర్వహించిన జనాభా ర్యాలీని డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాన రోడ్డుపై మానవహారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి,అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ టి మదన్మోహన్రావు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయకుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు , మాతా శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తెదర్ అహ్మద్, వైద్యాధికారి డాక్టర్ గీత జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారులు శ్రీ చంద్రశేఖర్, ఎస్ శ్రీనివాస్, కమ్యూనిటీ హెల్త్ అధికారులు నెహ్రూ చంద్ మాధవరెడ్డి %ఎజూ% రాజేశ్వర్ రెడ్డి , ఖాదర్ అబ్బాస్, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారులు రామేశ్వరి ,లీలా , సురేఖ,. హెల్త్ సూపర్వైజర్లు బజిలీస్ అమ్మ రమేష్ , విప్లవ్ కుమార్,రాజేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సరిత కిరణ్మయి,ఏఎన్ఎంలు ,హెల్త్ అసిస్టెంట్లు ,ఆశలు , సెయింట్ ఆన్స్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ జీవితం నేటి యువకులకు ఆదర్శం



జయశంకర్ భూపాలపల్లి జులై 11(వుదయం ప్రతినిధి) కేంద్ర మంత్రి బండి సంజయ్ జీవితం నేటి యువకులకు ఆదర్శం అని బీజేపీ పార్టీ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు మనోజ్, సీనియర్ నాయకులు కన్నీబోయిన ఐలయ్యా, సూరం మహేష్ రెడ్డి లు అన్నారు మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహాదేవపూర్ బస్టాండ్ లో వివేకానంద స్వామి విగ్రహం వద్ద కేక్ కటింగ్ చేసి, బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంపిణి చేశారు, ఈ కార్యక్రమలో మహాదేవపూర్ మండల తైసీల్దార్ ఎరాబటి రామారావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ డా, విద్యావతి, అతిధి గా పాల్గొని,ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణి చేసి ఆసుపత్రి ప్రాంగణం లో చెట్లు నాట్యారు అదే గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకులు కన్నీబోయిన అయిలన్న సహకారంతో ప్రధానోపాధ్యాయురాలు సరిత,ఉపాధ్యాయుడు మడుక మధు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలోని 10వ 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు భగవద్గిత పుస్తకాలు పంపిణి చేయడం జరిగింది,బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, సీనియర్ నాయకులు ఐలయ్య యాదవ్, సూరం మహేష్ రెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ ఒక సామాన్య కార్యకర్త నుండి జాతీయ స్థాయి నాయకునిగా మరియు కేంద్ర మంత్రిగా ఎదగడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు, అనేక రకాల ప్రజా ఉద్యమాలు చేసి కింది స్థాయి నుండి వచ్చిన నాయకుడు అని అన్నారు, అలాగే కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్ర మంత్రిగా ఎదిగిన అయన జీవితం, నేటి కార్యకర్తలకు, యువకులకు ఆదర్శమన్నారు, కష్టపడి పనిచేసే నిజాయితీ కలిగిన కార్యకర్తలకు కేవలం భారతీయ జనతా పార్టీలోనే గుర్తింపు ఉంటుందన్నారు, రాబోవు రోజుల్లో బండి సంజయ్ ఆ అమ్మవారి ఆసిస్సులతో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆశభావం వ్యక్తం చేసారు, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బొల్లం కిషన్,సీనియర్ నాయకులు,సాగర్ల రవి, లింగంపల్లి వంశీ, బాలిరెడ్డి,శ్రీనివాస్,శ్యామ్,రాంరెడ్డి, వెంకటేష్, శ్రవణ్,సాయి, సంపత్, రాకేష్, మనోజ్, రాజు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సరస్వతి దేవి విగ్రహావిష్కరణ



జూలై 11 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): వాసవి క్లబ్ గ్రేటర్ దమ్మపేట ఆధ్వర్యంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వి,106 ఏ, గవర్నర్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ కొత్త వెంకటేశ్వరరావు అధికార పర్యటనలో భాగంగా దమ్మపేట మండల పరిధిలో గల మల్లారం ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు స్కూల్ కి సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేసారు అనంతరం దమ్మపేట జ్యుడీషియల్ కోర్టు నందు త్రాగు నీటి సౌకర్యార్థం ఆర్ ఓ వాటర్ ప్యూరిఫైయర్ ను జడ్జ్ భవాని అందజేశారు అనంతరం గుత్తావారిగూడెం లో గల ప్రాథమిక పాఠశాల నందు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు అందజేశారు ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల నందు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సంతోషించారు సేవా కార్యక్రమాలు చేయడంలో వాసవి క్లబ్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్ బాబు, జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ గోళ్ల రాధాకృష్ణమూర్తి, క్యాబినెట్ ట్రెజరర్ గుంటుపల్లి దివాకర్ గుప్తా, బోగవల్లి రాంబాబు, పోకూరి కృష్ణ ప్రసాద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కొండ్రు లలిత, ఉపాధ్యాయురాలు సూర్య వేణి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు, రూప్ సింగ్, గుత్తారాజా, పురుషోత్తం, చరమళ్ళ శీను మరియు గ్రామ పెద్దలు వాసవి క్లబ్ సెక్రటరీ ప్రదీప్ ట్రెజరర్ వినోద్ సభ్యులు సాయి, సురేష్, జగదీష్, మనో, తదితరులు పాల్గొన్నారు

# తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జులై 11(వుదయం ప్రతినిధి) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం కాటారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని ఫైళ్ళను పరిశీలించారు.మండలంలో జరుగుతున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.భూ భారతి లో వచ్చిన దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకుని ఎంత మందికి నోటీసులు జారీ చేశారని ప్రశ్నించారు. మొత్తం మండలంలో 5,610 భూభారతి దరఖాస్తులు వచ్చాయని అందులో 412 మంది దరఖాస్తు దారులకు నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపగా,భూ భారతి లో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆగస్ట్ 15 వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు,డిటి రామ్మోహన్, ఆర్.ఐ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయండి సార్లిలిన్యాయం చేయండి సారూ.

శాయంపేట(వుదయం):: మండలంలోని మైలారం గ్రామంలో రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణ వివాదాస్పదంగా మారింది. గ్రామంలోని యాదవ వాడకు చెందిన గొర్ల కాపర్లు అయిన జక్కుల సాంబయ్య మరియు ఓదెలు చాలా సంవత్సరాల క్రితం నుండి వారి ఇంటి ముందు గల సొంత స్థలంలో ఎరువును నిల్వ చేసుకుంటున్నారు. అదే స్థలానికి సరిహద్దుగా ఉన్న గొర్రె కుమారస్వామి తన ఇంటి చుట్టూ ప్రహరీ నిర్మించే క్రమంలో తమ భూమిని ఆక్రమిస్తున్నాడని సాంబయ్య, ఓదెలు పెద్ద మనుషులను ఆశ్రయించారు.ఇరు వర్గాల ఒప్పందంతో సదరు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి సరిహద్దు రాళ్లు పాతుకున్నారు. ఆ యొక్క తీర్మానాన్ని ధిక్కరించి కుమారస్వామి ఆ యొక్క రాళ్లను తొలగించాడు.మళ్ళీ సాంబయ్య పెద్ద మనుషులను ఆశ్రయించగా వారు అతన్ని మీ పాత పునాది రాళ్లు ఎంత వరకు ఉన్నాయో కనబడేలా మట్టిని తొలగించమని చెప్పారు. పెద్ద మనుషుల మాటప్రకారం చేస్తున్న సాంబయ్య మరియు అతని భార్యపై కుమారస్వామి, అతని కుమారుడు రాజేష్ దాడి చేసి గాయపర్చారు. ఇట్టి దాడి పై విచారణ జరిపిన పోలీసులు 4 నెలల క్రితం F.I.R ఫైల్ చేసారు.కానీ ఆ యొక్క కేసు స్థితి అక్కడనే ఆగిపోయిందని, అదేకాకుండా ఇపుడు కొత్తగా ఎరువు వలన తనకు ఇబ్బంది అవుతుందని కుమారస్వామి గ్రామ పంచాయతీ నుండి మరియు పోలీసుల ద్వారా నోటీసులు పంపి తమని ఇబ్బందులకు గురిచేస్తున్నాడని వాపోయారు. కావున పోలీస్ అధికారులు దయచేసి తమను గాయపరిచిన గొర్రె కుమారస్వామి,రాజేష్ లపై సత్వరమే చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. శాయంపేట11 (వుదయంప్రతినిధి) మండలంలోని మైలారం గ్రామంలో రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణ వివాదాస్పదంగా మారింది. గ్రామంలోని యాదవ వాడకు చెందిన గొర్ల కాపర్లు అయిన జక్కుల సాంబయ్య మరియు ఓదెలు చాలా సంవత్సరాల క్రితం నుండి వారి ఇంటి ముందు గల సొంత స్థలంలో ఎరువును నిల్వ చేసుకుంటున్నారు. అదే స్థలానికి సరిహద్దుగా ఉన్న గొర్రె కుమారస్వామి తన ఇంటి చుట్టూ ప్రహరీ నిర్మించే క్రమంలో తమ భూమిని ఆక్రమిస్తున్నాడని సాంబయ్య, ఓదెలు పెద్ద మనుషులను ఆశ్రయించారు.ఇరు వర్గాల ఒప్పందంతో సదరు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి సరిహద్దు రాళ్లు పాతుకున్నారు. ఆ యొక్క తీర్మానాన్ని ధిక్కరించి కుమారస్వామి ఆ యొక్క రాళ్లను తొలగించాడు.మళ్ళీ సాంబయ్య పెద్ద మనుషులను ఆశ్రయించగా వారు అతన్ని మీ పాత పునాది రాళ్లు ఎంత వరకు ఉన్నాయో కనబడేలా మట్టిని తొలగించమని



చెప్పారు. పెద్ద మనుషుల మాటప్రకారం చేస్తున్న సాంబయ్య మరియు అతని భార్యపై కుమారస్వామి, అతని కుమారుడు రాజేష్ దాడి చేసి గాయపర్చారు. ఇట్టి దాడి పై విచారణ జరిపిన పోలీసులు 4 నెలల క్రితం %ఖీ.×.=% ఫైల్ చేసారు.కానీ ఆ యొక్క కేసు స్థితి అక్కడనే ఆగిపోయిందని, అదేకాకుండా ఇపుడు కొత్తగా ఎరువు వలన తనకు ఇబ్బంది అవుతుందని కుమారస్వామి గ్రామ పంచాయతీ నుండి మరియు పోలీసుల ద్వారా నోటీసులు పంపి తమని ఇబ్బందులకు గురిచేస్తున్నాడని వాపోయారు. కావున పోలీస్ అధికారులు దయచేసి తమను గాయపరిచిన గొర్రె కుమారస్వామి,రాజేష్ లపై సత్వరమే చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ 54వ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి సీట్లు,పండ్లు పంపిణీ చేసిన: బిజెపి నేతలు

మానకొండూర్ 11(వుదయం ప్రతినిధి):మానకొండూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ గ 54వ జన్మదిన సందర్భంగా మానకొండూరులో పల్లె మీది చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉ పాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి మరియు రంగు భాస్కరాచారి హాజరై మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ అమ్మవారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఆయన జన్మదిన సందర్భంగా మోడీ కానుకగా పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని కొనియాడారు. ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే బండి సంజయ్ కుమార్ గారు మరింత ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పాని తిరుపతి, జిల్లా నాయకులు రావుల శంకరాచారి, అంబటి తిరుపతి రాజు, దూలం కిరణ్ గౌడ్, మండల నాయకులు: సోన్నాకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్, శీలం కుమార్ యాదవ్, పోచంపల్లి శ్రీనివాస్, ఎదులాపురం అశ్విన్ తేజ, నందగిరి బలరాం,



రావుల తిరుపతి, మీస రమణయ్య, మార్కొండ రమేష్ పటేల్, భాషబోయిన ప్రదీప్ యాదవ్, అడప రవి, ఆరెల్లి శ్రీహరి, కోండ్ర సురేష్ కుమార్, పూసాల సాయికుమార్, మడ్డి రాకేష్, తంగళ్ళపల్లి సంపత్, పిన్నింటి రాజేందర్ రెడ్డి, కోల శ్రీనివాస్, రాజగోపాల్ రెడ్డి, వినోద్, మల్లం అనిల్ కుమార్, చామంతులు నరేందర్, తుడిచర్ల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం సామాజిక ఆరోగ్యకేంద్రంలో

### -ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలు

జూలై 11 (వుదయం ప్రతినిధి) తిరుమలాయపాలెం మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా హాస్పటల్ అధికారులు మరియు సిబ్బంది నడుమ ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపర్డెంట్ కృపా ఉషశ్రీ మాట్లాడుతూ జనాభా అధిక సంఖ్యలో పెరగడం వలన పరియావరణం, మానవాలికి ముప్పువాటిల్లే ప్రమాదం జరగొచ్చని పెరుగుతున్న జనాభాని నియాంత్రించటంకొరకు ప్రతి ఒక్కరు కంకణ బద్దులై ఉండాలని. కుటుంబంలో ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలను మాత్రమే సంతానం కలిగి ఉ ండేలా చూసుకోవాలని తెలిపారు. అలాగే బాల్యవివాహలు నేరమణి వాటిని ప్రోత్సహించవద్దని ఆడపిల్లలను మంచిగా చదివించి ఉన్నత స్థానాలకు పంపించాలని పెళ్లెందుకు తొందర స్థిరపడు ముందర , బిడ్డకు బిడ్డకు మధ్యన రెండు సంవత్సరాల కాల వ్యవధి పాటించాలని , తల్లికి పౌష్టికాహారం బిడ్డకు మేలని, చిన్న కుటుంబం చింతలేని కుటుంబమని , అధిక జనాభా అనర్థాలకు మూలమని , మేమిద్దరం మాకు ఇద్దరే,చిన్న కుటుంబం అపరిమితమైన ఆనందం అనే నినాదలను నినదిస్తూ హాస్పిటల్ డాక్టర్స్ మరియు సిబ్బంది కలిసి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని



జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్. డాక్టర్ కృప ఉషశ్రీ , ఆర్ఎంఓ (సిహెచ్ సి). డాక్టర్ వైదేవి,, పీహెచ్ సి డాక్టర్ మహేందర్ , హెచ్ ఈ ఓ , బి. రామయ్య., నాగలక్ష్మి , విజయలక్ష్మి,, నాగేశ్వరరావు , వీరయ్య , శ్రీనివాస్ ఫార్మసిస్ట్,, హాస్పిటల్ సిబ్బంది వసంతకుమారి, మమత పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి సిద్ధం కావాలే ప్రభుత్వ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### -మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





జయశంకర్ భూపాలపల్లి (మంథని)జులై 11(వుదయం ప్రతినిధి) గత ఏప్రిల్ మాసంలో వరంగల్ జిల్లాలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సక్సెస్ను స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ కార్యకర్త స్థానిక సమరానికి సిద్ధం కావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో మంథని మున్సిపల్ ముఖ్య కార్యకర్తలు, నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సభను ఏ విధంగా సక్సెస్ చేశామో అదే రీతిలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తాను చాటాలని అన్నారు. సభను సక్సెస్ చేయడంలో కృషి చేసిన ప్రతీ కార్యకర్త, నాయకుడికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని, ఈ క్రమంలో మంథని పట్టణం లోని నాయకులు సంసిద్ధం కావాలన్నారు. ముఖ్యంగా గత 18నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న విదానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందనే విషయాన్ని ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. గత పదేళ్ల పాలనలోబీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. స్థానిక సమరంలో మంథని పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులకు దశా దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



జన్నారం, జూలై 11(వుదయం విలేఖరి) పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు బ్యాగులను అందజేశారు.జన్నారం పట్టణంలోని అక్కపెల్లిగూడ,పొనకల్ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజున ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ములుగు ప్రవీణ్ చేతుల మీదుగా స్కూల్ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ అక్కపెల్లి గూడ ప్రైమరీ స్కూల్ లో 25మంది విద్యార్థులకు, పొనకల్ ప్రైమరి స్కూల్ లో 12 మంది విద్యార్థుల కు ఫౌండేషన్ ద్వారా బ్యాగులు పంపిణీ చేశామని ముందు ముందు ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, ప్రశాంత్,మూల భాస్కర్ గౌడ్, గంగన్న యాదవ్,దుర్గం తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజల శ్రీనివాస్, రాజేశం, ఉపాధ్యాయులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి

**-జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్**



నాగర్ కర్నూల్ జూలై 11 (వుదయం ప్రతినిధి) జిల్లా నుంచి 2026 లో హజ్ యాత్రకు వెళ్ళదలచిన యాత్రికులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్ కోరారు. శుక్రవారం నాడు జిల్లా హజ్ సొసైటీ కార్యాలయంలో జిల్లా సమావేశం నిర్వహించారు. ఆఫ్ లైన్ లో కాకుండా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేయాల్సి ఉంటుందన్నారు. 2026 హజ్ యాత్ర కోసం ఆన్లైన్ దరఖాస్తులు జూలై 31- 2025వరకు చేసుకోవాలన్నారు. పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డ్ ,పాన్ కార్డ్ వంటి సర్టిఫికెట్లు జతపరచాల్సి ఉంటుందన్నారు. ఆన్లైన్ దరఖాస్తుదారులు ఏమన్నా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి నాగర్ కర్నూల్ లోని జిల్లా హజ్ సోసైటీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.ప్రతి రోజూ ఉదయం 11 నుండి 1 వరకు సంప్రదించాలని కోరారు. జూలై 31 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ అని వారు తెలిపారు. హజ్ యాత్రకు వెళ్ళ దలిచినవారు వారి పాస్పోర్ట్ వ్యాలిడిటీ 31డిసెంబర్ 2026 వరకు ఉండాలని వారు సూచించారు. పూర్తి వివరాల కోసం జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హజ్ సొసైటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ హఖ్, కార్యదర్శి ఆల్ హాజ్ ఇబ్రహీం, అమీర్ అహ్మద్,మౌలా పీరా,ఎజాస్, సలీం, జహంగీర్ అలీ, జిల్లా ప్రచార కార్యదర్శి నూరుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ లను తనిఖీ చేసిన ఈఎంఆర్ఐ అధికారి



నారాయణపేట టౌన్ జూలై 11(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లాలోని వివిధ మండలాల్లో 108అంబులెన్స్,102 అమ్మ ఒడి,1962 మొబైల్ వెటర్నరీ అంబులెన్సును ఆకస్మిక తనిఖీ చేసి, అంబులెన్స్ లో ఉండే రికార్డులు, మందులు పరికరాలు వాటి యొక్క పనితీరును, రాష్ట్ర ఈఎంఆర్ఐ సంస్థ స్టోర్అధికారి సత్యనారాయణ తనిఖీ చేశారు. అంబులెన్స్ లో తగిన మందులు నిల్వ ఉంచుకొని అత్యవసర పరిస్థితులలో ప్రథమ చికిత్స, సకాలంలో మందులు వినియోగించే పేద ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని, తగిన సూచనలు, సలహాలు అంబులెన్స్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలోఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్, నారాయణపేటజిల్లా ఈఎంఈ రాఘవేంద్ర అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



బెల్లంపల్లి, జులై11 (వుదయం ప్రతినిధి) భారీ వర్షాలతో ఏర్పడే వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శు క్రవారం జిల్లాలోని కోటపల్లి మండలం సర్భా, వేమనపల్లి మండలం రాచర్ల గ్రామాలలో ప్రాణహిత నది తీరంలో వరద నీరు పంట చేలలోకి రావడంతో కోటపల్లి మండల తహశీల్దార్ రాఘవేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మయ్య, సి.ఐ. బన్సీలాల్ లతో కలిసి వరద పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరద కారణంగా నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున చేపలు పట్టేందుకు, వాగులు, నదులు దాటేందుకు ఎవరు వెళ్ళకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలందరికీ తెలిసే విధంగా గ్రామాలలో టాం-టాం వేయించాలని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. వరద విపత్తి సమయంలో ప్రజల సహాయార్థం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యుత్ బిల్లుల సంబంధిత సమస్యలపై సైతం ఈ నంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని, పాఠశాలలో కొనసాగుతున్న మూత్రశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చేలా చూడాలని, విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎ.ఓ., సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జయశంకర్ భూపాలపల్లి జులై 11(వుదయం ప్రతినిధి) నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మహాదేవపూర్ మండల విద్యుత్ శాఖ అధికారి శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్, కాళేశ్వరం సబ్స్టేషన్ ల పరిధిలోని నేడు (శనివారం)సబ్స్టేషన్ మెంటనేన్స్ చేయడం జరుగుతుందని దానిలో భాగంగా ఉదయం 09:00గంటలనుండి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు.



ధర్మసాగర్ జులై 11(వుదయం ప్రతినిధి) హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామంలో ఈరోజు గుండేటి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలో భాగంగా కేక్ కట్ చేసి వికలాంగులకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నారాయణపేట టౌన్ జూలై 11(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ దగ్గర మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ స్టాల్ ను శుక్రవారం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంభించారు.మహిళా సంఘం సభ్యులు తయారుచేసిన జూట్ బ్యాగులు జొన్న రొట్టెలు మినప్పప్పు సున్నుండలు పల్లి తో చేసిన భక్షాలు, లడ్డులు, స్వీట్లు పరిశీలించారు. మహిళలకు సంబంధించిన పంచలోహాల రింగులు, గాజులు, చెవి కమ్మలు, భక్షాలు, లడ్డులు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ భోగేశ్వర్లు మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ జి, ఆర్టిఏ బోర్డు మెంబర్ పోశల్ రాజేష్, పట్టణ అధ్యక్షుడు సలీం, పట్టణ మహిళ అధ్యక్షురాలు శారద డిఎంసి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలనూరు వినోద్, వెంకు గౌడ్, మారుతి ఆర్పీలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బోనాల పండుగకు ముందస్తు ఏర్పాట్లపై బీఆర్ఎస్ పార్టీ విజ్ఞప్తి

**- మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత**



మేడిపల్లిజులై 11(వుదయం ప్రతినిధి) బోనాల పండుగను పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న దేవాలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ తరఫున మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20వ తేదీన బోనాల పండుగ జరగనున్న నేపథ్యంలో, ప్రజల ఆత్మీయతకు అద్దంపట్టే విధంగా ఆలయాల వద్ద పూల అలంకరణ, రంగుల వెలిగింపులు, విద్యుత్ దీపాలు, శబ్ద వ్యవస్థల ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులు కోరారు. ముఖ్యంగా మహిళలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగలో పాల్గొనే విధంగా ఆలయాల వద్ద పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, తాత్కాలిక శౌచాలయాలు ఏర్పాటు చేయాలని, దేవాలయాలకు వెళ్లే రహదారులపై గుంతలు పూడ్చి, స్ట్రీట్ లైట్లను పునరుద్ధరించాలంటూ నగర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరిమహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, లేతకుల మాధవి రఘుపతి రెడ్డితో కలిసి మున్సిపల్ కమీషనర్ త్రిలేశ్వర్ రావుకు వినతిపత్రం అందచేశారు.గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన తీరును గుర్తుచేసిన బీఆర్ఎస్ నాయకులు, ఈ ఏడాది కూడా అదే ఉత్సాహంతో, ప్రజల మనోభావాలకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, జావీద్ ఖాన్, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, బాలరాజు,యాసారం శ్రీనివాస్, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, గడీల జగన్ రెడ్డి, శ్యామల నరసింహ, అశోక్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్, ఉపేందర్, కిరణ్ నాయక్, శంకర్ రావు, పాశం నరేందర్, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సుబ్లేడు పీహెచ్ సి లో ప్రపంచ జనాభా దినోత్సవ సదస్సు

**-డాక్టర్ వసుంధర**





జులై 11(వుదయం ప్రతినిధి) తిరుమలాయపాలెం మండలం. సుబ్లేడ్ పీహెచ్‌సీ పరిధిలో ప్రపంచ జనాభా దినోత్సవం,టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాలు తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి. వసుంధర మాట్లాడుతూ %-% "తల్లి కావాలనేది శరీరం, మనస్సు సిద్ధంగా ఉన్నప్పుడు తీసుకునే నిర్ణయం కావాలి. గర్భాల మధ్య సరైన విరామం పాటించడం తల్లి మరియు శిశు ఆరోగ్య పరిరక్షణకు ఎంతో అవసరం. మహిళలు వారి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, వైద్య సలహాలతో కుటుంబ నియంత్రణ పద్ధతులు అనుసరించాలని'' పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళలకు గర్భ నిరోధక పద్ధతులపై అవగాహన కల్పించి, ప్రసూతి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహార ప్రాముఖ్యత, మానసిక స్థైర్యంపై వివరించారు. కుటుంబ నియంత్రణ పాటించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. మేము ఇద్దరం మాకు ఇద్దరే , చిన్న కుటుంబం చింతలేని కుటుంబమని , బాల్య వివాహాలు నిర్మూలించాలని, పెళ్లెందుకు తొందర స్థిరపడు ముందర, తల్లికి పోసిన బిడ్డకు ఆరోగ్యమని, నినాదాలతో సిబ్బందికి ప్రజలకు అవగాహనను కల్పించారు. కాకరవాయిలో ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కాకరవాయి గ్రామపంచాయతీలో ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గ్రామస్తులకు టీబీ లక్షణాలు,వ్యాప్తి మార్గాలు,చికిత్సా విధానాలపై వివరించారు.బాడీ మాస్ ఇండెక్స్, స్పుటం టెస్టులు ఉచితంగా నిర్వహించి అనుమానితులకు రిఫర్‌లెట్లు అందించారు.ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసుంధర,డాక్టర్ నీరీష,హెల్త్ సూపర్వైజర్లు వెంకటేశ్వర్లు,ఉపేందర్,శివ, ఏఎన్ఎంలు మరియమ్మ, సుభద్ర,ఆశా కార్యకర్తలు, నలగాటి. నాగలక్ష్మి , స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులను వాడుకోవడం ఎమ్మెల్యేకు అలవాటే

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**






జయశంకర్ భూపాలపల్లి(మంథని) జులై 11(వుదయం ప్రతినిధి) పోలీసులకు ఖాకీ యూనిఫాం ఇచ్చింది దుద్దిళ్ల కుటుంబం కాదనే విషయాన్ని నియోజకవర్గంలోని పోలీసులు గ్రహించాలని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ప్రకారమే ఉద్యోగాలు వచ్చాయని గుర్తించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రామగిరి మండలానికి చెందిన మాజీ మార్కెట్ కమిటి చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూదరి సత్యనారాయణగౌడ్‌ను గురువారం రాత్రి అరెస్ట్ చేసి శుక్రవారం మంథని కోర్టులో హాజరుపర్చారు. కోర్టు నుంచి బెయిల్‌పై బయటకు వచ్చిన పూదరితో కలిసి ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో బీసీ నినాదం ఎత్తుకున్న తమపై అణిచివేయాలనే ఆలోచనతో మంథని ఎమ్మెల్యే చాలా తెలివిగా ఇక్కడ బీసీ, ఎస్సీ అధికారులను పెట్టించి తమపై అక్రమ కేసులు బనాయించాలని చూస్తున్నారని అన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టి మంట కాగుతున్నారని, పోలీసులను వాడుకోవడం మంథని ఎమ్మెల్యే అలవాటేనని ఆయన విమర్శించారు. ఇప్పటికే ఇక్కడి పరిస్థితులపై పోలీసులకు వివరించడం జరిగిందని, పరిస్థితులను అర్థం చేసుకోవాలని చెప్పినా పోలీసుల్లో మార్పు రావడం లేదన్నారు. మంథని సీఐ, రామగిరి ఎస్ఐతో పాటు పెద్దపల్లి ఎస్ఐ అత్యుత్సాహం ప్రదర్శించారని ఆయన మండిపడ్డారు. ఓ ప్రేమ వ్యవహారంలో పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న అమ్మాయిని పెద్దపల్లిలో తల్లిదండ్రులకు అప్పగించారని, అయితే తాలిబొట్టు తీసేసి ఇబ్బందిపెడితే మళ్లీ రామగిరికి వచ్చిందన్నారు. ఈ క్రమంలో గ్రామ పెద్దలుగా అక్కడకు వెళ్లిన పూదరిపై కేసు నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఓ వైపు ప్రభుత్వాలు కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని పదేపదే చెప్తుంటే ఇక్కడ మాత్రం పోలీసులు కులాంతర వివాహాలను అడ్డుకుని కులాలను మాత్రమే ప్రోత్సహిస్తున్నారని, అలాంటి పెద్దపల్లి, రామగిరి ఎస్ఐలపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో పెద్దపల్లి ఎస్ఐని మఫ్టిలో రామగిరికి ఎలా పంపించారో ఏసీపీ సమాధానం చెప్పాలన్నారు. ఒక్క రామగుండం కమీషనర్ తప్ప మిగతా పోలీసులంతా మెజిస్ట్రేట్‌ను ఒప్పించే ప్రయత్నాలు చేశారని, కానీ పూదరిపై కేసు న్యాయబద్ధంగా లేదంటూ తిరస్కరించారని అన్నారు. నియోజకవర్గంలో అక్రమ కేసులు పెట్టిన జక్కు శ్రావన్, జువ్వాజి తిరుపతి, నేడు పూదరి సత్యనారాయగౌడ్‌ల విషయంలో కోర్డు తీర్పును చూసి పోలీసులు అవమానపడాలన్నారు. సమాజంలో న్యాయ వ్యవస్థల ద్వారా ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది కనుకనే ఈ కేసులను తిరస్కరించారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అనాదిగా మంథని ఎమ్మెల్యే కుటుంబం పోలీసులను వాడుకోవడం, పోలీసులపై తాము కొట్లాడటం ఇదేమి కొత్తది కాదని, ఇది అలవాటుగానే మారిందన్నారు. తాను ఒంటిరిగా ముందడుగు వేసినా ఈనాడు నియోజకవర్గంలో 72వేల మంది తనవెంట ఉన్నారనే విషయాన్ని పోలీసులు గమనించాలని, 35ఏండ్ల రాజకీయ జీవితంలో తాను మంథని ఎమ్మెల్యేకు ఓనమాలు నేర్పించిన విషయాన్ని గుర్తించాలన్నారు. ఇప్పటికే పూదరిపై 15కేసులు పెట్టారని, ఇంకా 50కేసులు పెట్టినా భయపడేది లేదని, ఊకదంపుడు కేసులకు వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికే పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ కార్యాలయ బోర్డులు పెడుతామని హెచ్చరించామని, డిసెంబర్‌లోగా మార్పు రాకపోతే బోర్డులు పెట్టక తప్పదన్నారు. కేవలం తమ సామాజిక వర్గాలకు చెందిన వాళ్లు ఉన్నారనే ఆలోచనతోనే ఆలస్యం చేస్తున్నామని, తమ సామాజిక వర్గంలో ఉద్యోగం రావాలంటే ఎన్నో కష్టాలు పడాల్సి వస్తుందనే ఆలోచన చేస్తున్నామని, తమ వర్గాలకు రాజకీయ, ఆర్థిక సామాజిక చైతన్యం వచ్చే వరకు పోరాటం చేస్తామన్నారు. మంథని పోలీసులకు చిత్తశుద్ధి ఉంటే ఆరు గ్యారెంటీలు, 420హామీలు ఇచ్చి ఒక్కటి అమలు చేయకుండా ఈ సమాజాన్ని మోసం చేసిన మానీఫెస్టో కమిటి చైర్మన్ మంథని ఎమ్మెల్యేను అరెస్ట్ చేయాలని అన్నారు. అంతేకాకుండా రామగిరి మండలంలో గంజాయికి అలవాటు పడి బాల్యం చెడిపోతుందని, మంథని ఎమ్మెల్యే తీసుకువచ్చిన జేఎన్‌టీయూ వల్ల యువత డ్రగ్స్‌కు అలవాటుపడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, అనేక వీడియోలు వైరల్ అవుతున్నాయని అన్నారు. అలాంటి వాటిని కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవాలనే కానీ ఊకదంపుడు కేసులు పెడుతూ భయాందోళనలకు గురి చేస్తామంటే సహించేదిలేదని ఆయన స్పష్టం చేశారు. చట్టం పోలీసులకు ఉద్యోగాలు ఇచ్చింది తమను కంట్రోల్ చేసి అక్రమ కేసులు పెట్టడానికి కాదనే విషయాన్ని ఈ ప్రాంత పోలీసులు గమనించాలని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.



# బిజినెస్






## ఎల్ఐసీలో మళ్లీవాటాల విక్రయం..!

ప్రభుత్వ రంగంలోని దిగ్గజ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)లోని వాటాలను విక్ర యించాలని మోడీ సర్కార్ యోచిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మరోసారి తన వాటాను విక్రయించడానికి వీలుగా పెట్టుబడుల ఉ పసంహరణ శాఖ ప్రణాళికలు రూపొంది స్తోందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. 2022 మే నెలలో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)లో భాగంగా 3.5 శాతం వాటాను కేంద్రం విక్రయించింది. ఐపీఓలో ఒక్కో షేరుకు ధరల శ్రేణిని రూ.902–949గా నిర్ణయించి.. వాటాలను విక్రయించడం ద్వారా రూ.21 వేల కోట్లు తన ఖజానాలో వేసుకుంది. కేంద్రానికి ప్రస్తుతం ఎల్ఐసీలో 96.5 శాతం వాటా ఉంది. ఈ దఫా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)లో భాగంగా తదుపరి వాటా విక్రయానికి మోడీ సర్కార్ గ్రీన్ సిగల్ ఇచ్చిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అయితే.. ప్రస్తుతానికి ఈ చర్చలు ఇంకా ప్రారంభ దశలో ఉన్నాయని తెలుస్తోన్నప్పటికీ.. పెట్టుబడులు ఉపసంహరణ ప్రక్రియ త్వరలోనే వేగవంతం అయ్యే అవకాశాలు మెండుగా కనబడుతున్నాయి. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వాటా విక్రయ ప్రక్రియను పెట్టుబడుల ఉపసంహరణ విభాగం పూర్తి చేయనుంది. 2027 మార్చి 16 నాటికి పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను 10 శాతం ఉండాలన్న నిబంధనను చేరుకోవడంలో భాగంగా మరో 6.5 శాతం వాటాను కేంద్రం విక్రయించాల్సి ఉంటుంది. అయితే.. ఎప్పుడు, ఎంతమేర వాటా విక్రయిస్తారనే అనే వివరాలు ఇంకా తెలియరావాల్సి ఉంది. కాగా.. త్వరలో పలు రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికల తర్వాత వాటాల విక్రయం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఎల్ఐసీ మార్కెట్ విలువ రూ.5.85 లక్షల కోట్లుగా ఉంది. గురువారం బీఎస్ఈలో ఎల్ఐసీ షేర్ 2.01 శాతం నష్టపోయి 926.85 వద్ద ముగిసింది. ఈ ఏడాది జూన్‌లో ఎల్ఐసీ వ్యక్తిగత ప్రీమియం ఆదాయం 14.60 శాతం పెరిగి రూ.5,313 కోట్లుగా నమోదయ్యింది. గతేడాది ఇదే నెలలో 12.49 లక్షల పాలసీలను జారీ చేయగా.. 2025 జూన్‌లో కొత్తగా 14.65 లక్షల పాలసీలను విక్రయించింది.

## ముంబైలో టెస్లా తొలి షోరూం




ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూం ప్రారంభించనున్నట్లు తెలిసింది. మరో నాలుగు రోజుల్లో అంటే జులై 15న టెస్లా భారత్‌లో తొలి షోరూంను అఫీషియల్‌గా లాంఛ్ చేయనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. ముంబై జియో వరల్డ్‌లో ఈ షోరూం ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే టెస్లా సంస్థ వై మోడల్ కార్లను చైనాలోని షాంఘై నగరంలో గల తమ ఫ్యాక్టరీ నుంచి తీసుకొచ్చినట్లు సమాచారం. డిమాండ్‌ను బట్టి ఆ తర్వాత ఢిల్లీలోనూ షో రూం ఏర్పాటు చేయాలనే ప్రణాళికతో టెస్లా ఉందని సదరు నివేదికలు వెల్లడించాయి. ఈ షోరూం కోసం ముంబై నడిబొడ్డున బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ అద్దెకు తీసుకున్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ నెలకు రూ.35 లక్షల అద్దె చెల్లించనున్నారని తెలిసింది. అద్దె ఏడాదికి 5 శాతం పెంపు ప్రాతిపదికన ఐదేళ్ల కాలానికి యూనివ్‌కో ప్రాపర్టీస్ నుంచి లీజుకి తీసుకుంది. ఈ ప్రాపర్టీ గ్రౌండ్ ఫ్లోర్ దేశీయంగా ఏర్పాటైన తొలి యాపిల్ స్టోర్‌కు దగ్గరగా ఉంటుంది. రెంటల్ అగ్రిమెంట్ ఫిబ్రవరి 27న రిజిస్టరైంది. రూ.2.11 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్‌గా కూడా టెస్లా జమ చేసినట్లు సమాచారం.

## ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదు




ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. పలు ఐటీ కంపెనీలు కూడా ఏఐను వినియోగిస్తున్నాయి. ఫలితంగా తమ ఉద్యోగాలు కోల్పోతామేమోనన్న ఆందోళన, అభద్రత ఉద్యోగుల్లో తీవ్రంగా పెరిగిపోయింది. చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటించి.. వారి స్థానాల్లో ఏఐతో భర్తీ చేస్తున్నాయి. ఉద్యోగుల్లో ఈ ఆందోళనల వేళ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకులు బిల్‌గేట్స్ ఐటీ ఉద్యోగులకు ఊరట కలిగించేలా కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే వందేండ్లైనా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదన్నారు. కోడింగ్ పైనా ఏఐ ప్రభావం ఉ ండదని ఆయన చెప్పారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కత్రిమ మేధ(ఏఐ) అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదని ఆయన చెప్పారు. కేవలం ఒక సహాయకారిగా మాత్రమే పనిచేస్తుందని అన్నారు. "ప్రోగ్రామింగ్‌లో క్లిష్టమైన సమస్యగా భావించేదాన్ని క్రియేటీవ్‌గా పరిష్కరించాల్సి ఉంటుంది. ప్రోగ్రామింగ్‌లో అది సవాలుతో కూడుకున్న విషయం. మానవ మేధస్సు లేని యంత్రాలు అలా చేయలేవు" అని బిల్‌గేట్స్ వ్యాఖ్యానించారు.

కోడింగ్ అంటే కేవలం టైపింగ్ చేయడం కాదనీ, చాలా లోతుగా ఆలోచించాల్సి ఉంటుందని బిల్‌గేట్స్ తెలిపారు. ఈ మేరకు భవిష్యత్తులో కోడింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, బయాలజీ రంగాలకు ఆటోమేషన్ ముప్పు తక్కువేనని ఆయన అంచనా వేశారు.

## ఇకపై ఇంటింటికీ 'గ్రీన్ డెలివరీ'..

### భారత్ మరో ముందడుగు



కాలుష్య రహిత రవాణా దిశగా భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడిన రెండు సంస్థలు ప్రముఖ క్లీన్ మొబిలిటీ బ్రాండ్ మోంట్రా ఎలక్ట్రిక్ గ్రీన్ డ్రైవ్ మొబిలిటీ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం ద్వారా, ఇకపై మీ ఇంటికి చేరే వస్తువులు, సరుకులు పర్యావరణానికి హాని చేయని ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా వస్తాయి. సున్నా ఉద్గారాలతో కూడిన లాజిస్టిక్స్ వ్యవస్థను నిర్మించాలనే లక్ష్యంతో ఈ రెండు సంస్థలు చేతులు కలిపాయి. రాబోయే కాలంలో డెలివరీ సేవలను మరింత పర్యావరణ హితంగా మార్చడమే ఈ భాగస్వామ్యం ప్రధాన ఉద్దేశ్యం. సున్నా ఉద్గారాలు వెలువరించే, కర్బన రహిత మొబిలిటీ సొల్యూషన్స్‌ను అందించడం ద్వారా మొదటి మైలు, మధ్య మైలు, చివరి మైలు డెలివరీలలో స్వచ్ఛమైన రవాణా విధానాలు విస్తరిస్తాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా, మోంట్రా ఎలక్ట్రిక్ వచ్చే మూడు నెలల్లో 50 EVIATOR ఎలక్ట్రిక్ స్మాల్ కమర్షియల్ వాహనాలను (ఈ–ఎస్‌సీవీ) వినియోగంలోకి తెస్తుంది. దీనిపై ఇరు కంపెనీలు ఒప్పందాలు చేసుకున్నాయి. మోంట్రా ఎలక్ట్రిక్ EVIATOR, ఈ విభాగంలోనే అత్యుత్తమ సామర్థ్యాలు కలిగి ఉంది. అత్యాధునిక సాఫ్ట్‌వేర్ ఆధారిత వాహనంగా, టెలీమ్యాటిక్స్ సొల్యూషన్స్‌తో పని చేస్తుంది. ఎక్కువ లోడ్ మోయగల సామర్థ్యం, స్మార్ట్ టెక్ ఫీచర్లు, శక్తి ఆదా చేసే ప్రత్యేకత దీని సొంతం. భారత్‌లో కర్బన రహిత, సున్నా ఉద్గారాల లాజిస్టిక్స్ సాకారం చేయాలన్న గ్రీన్ డ్రైవ్ లక్ష్యానికి ఇది పూర్తిగా సరిపోతుంది. తొలి 50 వాహనాలను దశలవారీగా ప్రవేశపెడతారు. దీని ద్వారా గ్రీన్ డ్రైవ్ టెక్ ఆధారిత ఫ్లీట్ నిర్వహణ వ్యవస్థ మరింత పటిష్టమవుతుంది. ఇది రియల్–టైమ్ ట్రాకింగ్, స్మార్ట్ రూట్ ప్లానింగ్, ఏఐ–ఆధారిత పనితీరు విశ్లేషణలకు వీలు కల్పిస్తుంది."గ్రీన్ డ్రైవ్ మొబిలిటీతో చేతులు కలవడం చాలా సంతోషం. ఈ భాగస్వామ్యం భారత లాజిస్టిక్స్ వ్యవస్థలో స్వచ్ఛమైన రవాణా వాడకాన్ని వేగవంతం చేస్తుంది. EVIATOR అత్యాధునిక ఎలక్ట్రిక్ శక్తితో పని చేస్తుంది. ఆకట్టుకునే రేంజ్ అందిస్తుంది.

వివిధ విభాగాల వ్యాప్తంగా ఆధునిక రవాణా అవసరాలకు పూర్తిగా సరిపోతుంది. కాలుష్య రహిత భవిష్యత్తు సాధించాలన్న మా ఉమ్మడి లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా గ్రీన్ డ్రైవ్‌తో కలిసి పని చేయడం సంతోషం" అని Mr. సజు నాయర్ తెలిపారు. భారత్ పర్యావరణహిత మొబిలిటీకి మారుతున్న క్రమంలో, ఎప్పటికప్పుడు మారిపోయే వ్యాపార సంస్థల అవసరాలకు అనుగుణంగా అధునాతనమైన, పర్యావరణహితమైన, సమర్థవంతమైన మొబిలిటీ సొల్యూషన్స్‌ను అందించడం ద్వారా కమర్షియల్ ఈవీ వ్యవస్థను పునర్నిర్వచించేందుకు మోంట్రా ఎలక్ట్రిక్, గ్రీన్ డ్రైవ్ మొబిలిటీ భాగస్వామ్యం దోహదపడుతుంది. ఇది పరిశుభ్రమైన వాతావరణం, సమర్థవంతమైన డెలివరీ సేవలతో ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కల్పిస్తుంది.

## హైదరాబాద్‌లో సరికొత్త

### స్ఫూర్తిని రగిలించిన ఏస్ ప్రో




చిన్న వ్యాపారులకు బలం, భద్రత, పురోగతిలో సాధికారత కల్పించడమే లక్ష్యంగా ఏస్ ప్రో హైదరాబాద్‌లో అడుగు పెట్టింది. ఈ కార్యక్రమంలో లైవ్ టెస్ట్ డ్రైవ్‌లు, ఫైనాన్సింగ్ విధానం, కమర్షియల్ వాహనాలకు ఇది సరికొత్త ఆరంభం అని చెప్పొచ్చు. హైదరాబాద్‌లో ఏస్ ప్రో ను ప్రారంభించడం టాటా మోటార్స్‌కు గర్వకారణమని కంపెనీ ప్రతినిధులు చెప్పారు. సమగ్ర అభివృద్ధి స్ఫూర్తితో టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ – టీవీ9 నెట్‌వర్క్ హైదరాబాద్‌లో ఏస్ ప్రో అబ్ మేరీ బారీ క్యాంపెయిన్‌ను ప్రారంభించాయి.

ఈవీ, పెట్రోల్, బై–ఫ్యూయల్ వేరియంట్‌లతో ఏస్ ప్రో ఔత్సాహికులకు నమ్మకమైన, లాభదాయకమైన మొబిలిటీని అందిస్తుంది. పుణే, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో ప్రభావవంతమైన లాంచ్‌ల తర్వాత, హైదరాబాద్ ఎడిషన్ కొత్త ఏస్ ప్రో ను ప్రారంభించింది. టెస్ట్ డ్రైవ్‌లు, ఫైనాన్స్ డెస్క్, టాటా లీడర్‌షిప్, బ్యాంకింగ్ భాగస్వాములతో ఈ ప్రొ కొనసాగింది. దేశాభివృద్ధిలో భాగస్వాములు అయ్యేవారిని ప్రోత్సహించడమే తమ ఉద్దేశ్యమని టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ వైస్ ప్రెసిడెంట్ & బిజినెస్ హెడ్ పినాకి హల్దర్ అన్నారు. ఏస్ ప్రోను అత్యంత సురక్షితమైన, అత్యంత అనువైన ఉత్పత్తిగా అభివర్ణించారు. హైదరాబాద్‌లో ఏస్ ప్రో ను ప్రారంభించడం టాటా మోటార్స్‌కు గర్వకారణమని చెప్పారు. అదే సమయంలో ఇండస్‌ఇండ్ బ్యాంక్ తెలుగు రాష్ట్రాల హెడ్ పవన్ జుపూడి ఫైనాన్సింగ్‌కు సంబంధించిన విషయాలను వివరించారు. బెస్ట్ ఫైనాన్సింగ్ ప్యాకేజీలో భాగంగా సరికొత్త స్కీమ్స్‌ను అందిస్తున్నామని తెలిపారు. ఏస్ ప్రో ఒక వాహనం కాదు.. స్మాల్ కమర్షియల్ వెహికిల్ రంగంలో ఒక విప్లవం అని కంపెనీ చెబుతోంది.




## చైనాలోకి 'డెక్కన్' రైస్ ప్రవేశం

డెక్కన్ బ్రాండ్ పేరుతో రైస్ ఎగుమతుల్లో ఉన్న డెక్కన్ గ్రెయింజ్ ఇండియా తాజాగా చైనాలోకి అడుగుపెట్టినట్టు ప్రకటించింది. ఇప్పటికే స్వీడన్, బ్రిటన్, జర్మనీ, ఐర్లాండ్, లండన్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, ఈయూ, టర్కీలో 30 రకాల భారతీయ రైస్‌ను పరిచయం చేసినట్లు పేర్కొంది. ఈ స్థాయిలో విదేశీ గడ్డపై విస్తరించిన ఏకైక దక్షిణ భారత బ్రాండ్‌గా స్థానం సంపాదించామని డెక్కన్ గ్రెయింజ్ ఇండియా డైరెక్టర్ కిరణ్ కుమార్ పోలా తెలిపారు. బియ్యం ఉత్పత్తిలో భారత్ తర్వాత ప్రపంచంలో రెండవ స్థానంలో నిలిచిన చైనాలో కంపెనీ ప్రవేశించడవం కీలక మైలురాయిగా అభివర్ణించారు. యూఎస్ మార్కెట్లో నాన్ బాస్మతి రైస్ విభాగంలో డెక్కన్ ఫుడ్స్ నంబర్ వన్ స్థానం కైవసం చేసుకున్నట్టు చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు వివిధ రాష్ట్రాల్లోని వేలాది మంది రైతుల నుంచి నాణ్యమైన బియ్యం కొనుగోలు చేసి వివిధ దేశాలకు ఎగుమతి చేస్తున్నట్టు వివరించారు. దశాబ్దంన్నర ప్రయాణంలో కంపెనీ 7 కోట్లకుపైగా బ్యాగ్స్‌ను విదేశాల్లో విక్రయిం చామన్నారు. 2026 ప్రారంభంలో డెక్కన్ గ్రెయింజ్ భారత్‌లోనూ విక్రయాలను ప్రారంభించనుందని కిరణ్ కుమార్ తెలిపారు.


# జాతీయం – అంతర్జాతీయం



## ప్రధాని విదేశీ పర్యటనలపై పంజాబ్ సీఎం సెటైర్లు

ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల 8 రోజుల పాటు ఐదు దేశాల పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ విదేశీ పర్యటనలపై ప్రతిపక్షాలు మోడీపై తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నాయి. తాజాగా పంజాబ్ సీఎం భగవంత్ మాన్ కూడా ప్రధాని పర్యటనలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని ఘనా అని ఎక్కడికో వెళ్లారు.. ఆయన ఏయే దేశాలకు వెళ్తున్నారో ఆ దేవుడికే తెలియాలంటూ విమర్శించారు. అలాగే, 140 కోట్ల మంది జనాభా ఉన్న దేశంలో ఉండకుడా.. 10 వేల మంది జనాభా ఉన్న దేశాలను మాత్రం సందర్శిస్తున్నారని ఆరోపించారు. అక్కడ ఆయనకు అత్యున్నత అవార్డులు కూడా అందుతున్నాయని మాన్ పేర్కొన్నారు. అయితే, ఈ వ్యాఖ్యలపై విదేశాంగశాఖ మండిపడింది. ప్రధాని విదేశీ పర్యటనలపై రాష్ట్రంలోని ఉన్నతస్థానంలో ఉన్న వ్యక్తి చేసిన వ్యాఖ్యలు తమ దృష్టికి వచ్చాయని మాన్ పేరును ప్రస్తావించకుండా పేర్కొంది. అవి పూర్తిగా బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని తెలిపింది. ఈ వ్యాఖ్యలు వారి స్థాయిని తగ్గించేవని మండిపడింది. భారత్‌తో స్నేహపూర్వకంగా మెలిగే దేశాలను తక్కువ చేసి మాట్లాడటం సబబు కాదని పేర్కొంది.

## తీవ్ర సంక్షోభంలో ఉన్నత విద్యారంగం



న్యూఢిల్లీ : భారతదేశంలో ఉన్నత విద్యా రంగంలో తీవ్ర సంక్షోభం నెలకొందని ప్రముఖ విద్యావేత్త, మాజీ ముఖ్య ఆర్థిక సలహాదారు దీపక్ నాయర్ వ్యాఖ్యానించారు. ఈ సంక్షోభా నికి నరేంద్ర మోడీ ప్రభుత్వానిదే బాధ్యత అని విమర్శించారు. 2014 నుంచి విశ్వవిద్యాల యాల్లో రాజకీయ జోక్యం, ప్రభుత్వ ప్రమేయం పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. 2019 నుండి ఈ పరిస్థితి మరింత ఉధృతమైందన్నారు. "భారతదేశంలోని ఉన్నత విద్యా రంగంలో సంక్షోభం : కల్లోపరుస్తున్న వర్తమానం, ఆందోళన కలిగిస్తున్న భవిష్యత్" అనే అంశంపై బుధవారం బి.జి.దేశ్‌ముఖ్ స్మారకోప న్యాసం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. విద్యా ర్థులకు తగిన అవకాశాలు వుండడం లేదని అన్నారు. వున్న విద్యా సంస్థలు కూడా ప్రమాణాలకు తగిన రీతిలో పనిచేయడం లేదన్నారు. కొన్ని విద్యా సంస్థలు సగటు సామర్ధ్యాలు వున్న విద్యార్థులకు కూడా ఉపయోగ పడే రీతిలో వుండడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య, పరిశోధనా రంగాల్లో నాణ్యత బాగా క్షీణించిపోయిందన్నారు. విశ్వవిద్యాలయాలపై రాజకీయ నియంత్రణ పెరిగిపోతోందని అన్నారు. నిధులకు సంబంధిం చిన నిర్ణయాల దగ్గర నుండి ఫ్యాకల్టీ నియామకాల వరకు కూడా అంతా రాజకీయ నేతల ప్రమేయంతోనే సాగుతోందన్నారు. దీనివల్ల విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి తుడిచిపెట్టకుపోతోందన్నారు. యూనివర్శిటీల్లో, అండర్ గ్రాడ్యుయేట్ కాలేజీల్లో ఫ్యాకల్టీ నియామకాలు ప్రధానంగా ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంత భావజాలానికిఅనుగుణంగా జరుగుతున్నాయని చెప్పడంలో ఎంత మాత్రమూ అతిశయోక్తి లేదన్నారు. ప్రతిభ, నైపుణ్యాల కన్నా కేవలం రాజకీయాలకే బీజేపీ ప్రాధాన్యతని స్తోందని ప్రొఫెసర్ నాయర్ విమర్శించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) కింద అడ్మిషన్ల ప్రక్రియలు కేంద్రీకృతమవడాన్ని ఆయన విమర్శించారు. ఎన్‌టీఏకు పారదర్శకత, జవాబుదారీతనం లేకుండా పోతోందని అన్నారు.



## ఆ విమానం కూల్చింది రష్యానే

11 ఏళ్ల కిందట ప్రమాదానికి గురైన మలేషియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని కూల్చింది రష్యానేనట. ఐరోపాకు చెందిన హ్యూమన్ రైట్స్ కోర్టు (స్ట్రాస్‌బర్గ్‌కోర్టు) తాజాగా ఈ తీర్పు ఇచ్చింది. ఉద్దేశపూర్వకంగానే విమానంపై దాడి చేశారని, బహుశా అది సైనిక విమానంగా భావించి ఉండొచ్చని తన తీర్పులో పేర్కొంది. ఈ విపత్తులో తన ప్రమేయాన్ని అంగీకరించడానికి రష్యా నిరాకరించడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడం కిందికే వస్తుందని పేర్కొంది. విచారణ సరిగా నిర్వహించడంలో ఆ దేశ వైఫల్యం మృతుల కుటుంబాల బాధను మరింత తీవ్రం చేసిందని వ్యాఖ్యానించింది. ఈ సంఘటనకు మాస్కోదే బాధ్యత అని గతంలో ఐక్యరాజ్యసమితికి చెందిన ఏవియేషన్ ఏజెన్సీ గుర్తించింది. 2014 జులై 17న మలేసియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 777 విమానం 298 మంది ప్రయాణికులు, సిబ్బందితో ఆమ్‌స్టర్‌డామ్ నుంచి కౌలాలంపూర్‌కు వెళ్తుండగా ఉక్రెయిన్ గగనతలంలో క్షిపణి దాడి జరిగింది.రష్యా అధ్యక్షుడు పుతిన్ అనుమతితో ఆ దేశం అందించిన క్షిపణులతోనే ఉక్రెయిన్ వేర్పాటువాదులు ఈ దాడికి పాల్పడ్డారనేది ప్రధాన ఆరోపణ. ఇందులో పుతిన్ జోక్యం ఉందనడానికి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని అంతర్జాతీయ దర్యాప్తు బృందం పేర్కొంది. ఈ నేపథ్యం లోనే తాజా తీర్పు వచ్చింది. అంతర్జాతీయ దర్యాప్తు బృందంలో రష్యా భాగస్వామిగా లేదు. అందువల్ల ఆ దర్యాప్తు ఫలితాలను తాము అంగీకరించలేమని అప్పుడు మాస్కో ఆ నివేదికను ఖండించింది. తాజాగా కూడా తీర్పును రష్యా తోసిపుచ్చగా ఉక్రెయిన్ గొప్ప విజయం అని అభివర్ణించడం గమనార్హం. ఇదిలా ఉండగా, గతేడాది డిసెంబర్‌లో అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన జె28243 విమానం దేశ రాజధాని బాకు నుంచి రష్యా లోని గ్రోజ్నికి వెళ్తూ కజఖిస్థాన్‌లో ల్యాండింగ్ సమయంలో కూలిపోయింది. ఈ సంఘటనలో 38 మంది మృతి చెందగా, 29 మంది గాయపడ్డారు.

ఈ సంఘటనకు రష్యాయే కారణమంటూ ఆరోపణలు రాగా, పుతిన్ క్షమాపణలు చెప్పారు. కానీ ప్రమాదానికి తామే కారణమన్న ఆరోపణలను ఆయన అంగీకరించలేదు.

ష్యా భూభాగం నుంచి జరిగిన కాల్పుల వల్లే ఆ విమానం ప్రమాదానికి గురైందని అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియెవ్ ఆరోపించారు.

## ఢిల్లీలో విషాదం..

తెల్లవారుజామున కుప్పకూలిన భవనం



న్యూఢిల్లీ: ఉత్తర ఢిల్లీలోని ఆజాద్ మార్కెట్ సమీపంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో బారా హిందూ రావు ప్రాంతంలోని పుల్ మిథాయ్‌లోని టోక్రి వాలన్‌లో ఉన్న ఓ భవనం కుప్ప కూలిపోయింది. ఈ ఘటనలో ఒకరు మరణించారు. కూలిపోయిన భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో మూడు దుకాణాలు.. మొదటి అంతస్తులో గోడౌన్లు ఉన్నాయి. పోలీసు నివేదికల ప్రకారం.

. ఈ ఘటనకు సంబంధించిన ఫోన్ కాల్ అందుకున్న బారా హిందూ రావు పోలీసులు.. వెంటనే ఢిల్లీ అగ్నిమాపక దళం, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, సెంట్రలైజ్డ్ యాక్సిడెంట్ అండ్ ట్రామా సర్వీసెస్ అంబులెన్స్, ఢిల్లీ విపత్తు నిర్వహణ అథారిటీ, క్రైమ్ బృందానికి వెంటనే సమాచారం అందించి.. సహాయక చర్యల కోసం సంఘటన స్థలానికి తరలించారు. రెస్క్యూ బృందాలు శిథిలాల నుండి ఒక మృతదేహాన్ని బయటకు తీశారు. మృతు చెందిన వ్యక్తిని 45 సంవత్సరాల మనోజ్ శర్మగా గుర్తించారు. అతను గత 30 సంవత్సరాలుగా భవనంలోని ఓ దుకాణంలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఇ ఘటనలో మరేవరికీ గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. కూలిపోయిన సమయంలో భవనం ముందు ఆపి ఉంచిన ట్రక్కు పూర్తిగా ధ్వంసమైంది. అయితే, సమీపంలో జరుగుతున్న మెట్రో నిర్మాణ పనుల కారణంగా ఈ ఘటన జరిగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## తాలిబన్ జోక్యంతో తప్పిన 6 ఏళ్ల బాలిక వివాహం

ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆ బాలిక తల్లిదండ్రులు తమ ఆరేళ్ల బాలికను 45 ఏళ్ల వ్యక్తితో వివాహం చేయడానికి నిశ్చయించారు. తానీ తాలిబన్ అధికారుల జోక్యంతో ప్రస్తుతానికి పెళ్లి నిలిచి పోయింది. బాలికకు 9 ఏళ్లు వచ్చే వరకూ ఎలాంటి పెళ్లి తలపెట్టవద్దని ఉభయ పక్షాలను అధికారులు ఆదేశించారు. ఈ ఉదంతం ఆఫ్ఘనిస్తాన్ లోని హెల్మంద్ ప్రావిన్స్ లో జరిగింది. మర్జా జిల్లాలో జరిగిన ఘటనను అమెరికా ఆఫ్ఘన్ వార్తా సంస్థ అము .టివి జూన్ 28న మొదట రిపోర్ట్ చేసింది. వరుడికి అప్పటికే వివాహం అయింది. ఇద్దరు భార్యలు ఉన్నారు. అయినా, పేదరికం, ఆర్థిక కారణాల వల్ల బాలిక తల్లిదండ్రులే అతడితో తమ బిడ్డను మూడో భార్యగా పెళ్లి చేసేందుకు సిద్ధమయ్యారు.

తాలిబన్ అధికారులు జోక్యం చేసుకుని పెళ్లి రద్దు చేస్తారా.. అరెస్ట్ చేయాలా అని తీవ్రంగా హెచ్చరించడంతో వివాహం ఆగింది. 2021లో ఆఫ్ఘనిస్తాన్ లో తాలిబన్లు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలు, పిల్లల హక్కుల విషయంలో చూపుతున్న వివక్షపై అంతర్జాతీయంగా నిరసన వెల్లువెత్తింది. మహిళలు, బాలికలు కు విద్య, ఉద్యోగ రంగాలలోనూ, మౌలిక హక్కులను నిరాకరించే తాలిబన్ ప్రభుత్వం విధానాలను అంతర్జాతీయ సంస్థలు, దేశాలు విమర్శిస్తున్నాయి.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సు దగ్ధం

అమీన్‌పూర్: ప్రయివేటు స్కూల్ విద్యార్థులకు భద్రత కరువయ్యింది. ఓ స్కూల్ బస్సుకు మంటలు అంటుకుని బస్సు పూర్తిగా దగ్ధమయ్యింది. డ్రైవర్, క్లీనర్ అప్రమత్తమయ్యి విద్యార్థులను కిందికి దించడంతో పిల్లలంతా సురక్షితంగా బయటపడ్డారు. దాంతో అంతా ఊపిరి పీల్చుకున్నట్టయింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కళ్యాణి వెంచర్, రెన్లగడ్డ సమీపంలో గురువారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సు విద్యార్థులను రోజు లాగే పికప్ చేసుకొని ఉదయం 8 గంటల సమయంలో స్కూల్‌కు వస్తోంది. ఆ సమయంలో బ్యాటరీ సమీపంలోని వైర్లు మెల్ట్ కావడంతో ఒక్కసారిగా బస్సులో పొగలు, మంటలు చెలరేగాయి. దాంతో విద్యార్థులు కేకలు వేయడంతో వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ నర్సింలు, క్లీనర్‌తో కలిసి బస్సులో ఉన్న 6 మంది విద్యార్థులను కిందకు దింపేశారు. వెంటనే డ్రైవర్ స్కూలు యాజమాన్యానికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో, స్కూల్ యాజమాన్యం అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందజేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న అమీన్‌పూర్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం చేరవేశారు. అప్పటికే బస్సు సగభాగం కాలిపోయింది. సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, ఎగిసిపడుతున్న మంటలను అదుపు చేశారు. ఘటన గురించి తెలుసుకొని అక్కడికి చేరుకున్న ఆర్టీవో విజరు రావు మాట్లాడుతూ.. ఉదయం 8 గంటల సమయంలో స్కూల్ విద్యార్థుల పికప్‌కు వెళ్ళిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సు కళ్యాణి వెంచర్, రేన్లగడ్డ సమీపంలోని అపార్ట్‌మెంట్ దగ్గరలో ఉన్న విద్యార్థులను పికప్ చేసుకుని వస్తున్న సమయంలో బ్యాటరీ దగ్గర ఒక్కసారిగా పొగలు రావడంతో, విద్యార్థులు కేకలు వేసినట్టు తెలిపారు. గమనించిన అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్, డ్రైవర్‌ను అప్రమత్తం చేయడంతో వెంటనే బస్సులోని విద్యార్థులను కిందకు దింపడంతో పెను ప్రమాదం తప్పిందని చెప్పారు. ఫైర్ ఇంజన్ సిబ్బంది బస్సులో నుంచి ఎగిసిపడుతున్న మంటలను అదుపు చేశారన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్కూల్ యాజమాన్యానికి సూచించారు.



## అమెరికాలో కూలీలకు తప్పిన ముప్పు



అమెరికాలోని లాస్ ఎంజిలెస్ ప్రాంతంలో 31 మంది నిర్మాణ కార్మికులకు గండం గడిచింది. ఇండస్ట్రియల్ టన్నెల్‌నిర్మాణ పనులలో ఉన్న వీరిపై పై కప్పు కొంతభాగం కూలింది. దీనితో సొరంగ మార్గం మూసుకుపోయింది. అయితే కూలీలు సురక్షితంగా బయటకు వచ్చారు. భారీ ప్రమాదం జరిగి ఉంటుందని అనుకున్నామని, అయితే ఏదో శక్తి వల్లనే వీరు బయటపడ్డారని లాస్ ఎంజిలెస్ కౌంటీ శానిటేషన్‌అధికారులు గురువారం తెలిపారు. ఈ విభాగం ఆధ్వర్యంలోనే ఇక్కడ దాదాపు 700 మిలియన్ డాలర్ల వ్యయ అంచనాలతో టన్నెల్ నిర్మాణం జరుగుతోంది. ఏకైక మార్గం గుండానే కార్మికులు లోపలికి వెళ్లుతారు. తొమ్మిది కిలోమీటర్ల లోపల కార్మికులు పనుల్లో ఉండగా ప్రమాదం జరిగింది. పూర్తిగా బురదమయంగా ఉన్న నేలపై నుంచే కార్మికులు అష్టకష్టాలు పడి ముందుకు ముఖద్వారం వద్దకు చేరుకున్నారు.వెంటనే వీరిని సహాయక బృందాలు సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.

## హర్యానాలో టెన్నిస్ ప్లేయర్ దారుణ హత్య



హర్యానాలోని గురుగ్రామ్‌లో టెన్నిస్ ప్లేయర్ రాధిక యాదవ్ (25) హత్యకు గురైంది. సొంత కన్నతండ్రి దీపక్ యాదవ్ చేతిలోనే అత్యంత దారుణంగా చంపబడింది. కని పెంచి పెద్ద చేసిన చేతులతోనే బిడ్డ ప్రాణాలు తీశాడు. ఈ ఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. అంతగా తండ్రి చంపడానికి గల కారణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిందితుడు దీపక్ యాదవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. రాధిక యాదవ్ రాష్ట్ర స్థాయిలో ప్రసిద్ధ టెన్నిస్ క్రీడాకారిణి. పలు టోర్నమెంట్స్‌లో మెడల్స్ సాధించి కుటుంబానికి, ఆ ప్రాంతానికి కీర్తిని తెచ్చిపెట్టింది. అయితే గురువారం ఉదయం వంట గదిలో రాధిక అల్పాహారం సిద్ధం చేస్తుండగా వెనుక నుంచి లైసెన్స్ తుపాకీతో తండ్రి దీపక్ యాదవ్ ఐదు రౌండ్లు కాల్పులు జరిపాడు. మూడు బుల్లెట్లు లోపలికి దూసుకెళ్లడంతో ప్రాణాలు వదిలింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలిని పరిశీలించి.. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ హత్యకు ఏడాది క్రితమే బీజం పడినట్లుగా తెలుస్తోంది. ఏడాది క్రితం రాధిక ఒక మ్యూజిక్ వీడియో చేసింది. అది సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. అనంతరం బంధువుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. అంతేకాకుండా సొంతూరుకి వెళ్లినప్పుడల్లా.. కూతురు ఆదాయంతో బతుకుతున్నావని హేళన చేయడం రుచించలేదు. దీనిపై చాలా రోజులుగా ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. అలాగే మ్యూజిక్ వీడియోపై కూడా రభస నడుస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేయడంతో ఆమె ఆర్థికంగా బలపడింది. ఆమె ఎవరినీ లెక్క చేయకుండా స్వేచ్ఛగా విహరిస్తోంది. ఈ వ్యవహారం తండ్రిని ఎంతగానో బాధపెట్టింది. దీంతో కుమార్తెను చంపేయాలని నిర్ణయం తీసుకున్నాడు. గురువారం ఉదయం 10:30 గంటల ప్రాంతంలో వంటగదిలో రాధిక టిఫిన్ రెడీ చేస్తుండగా తండ్రి వెనుక నుంచి ఐదు రౌండ్లు కాల్పులు జరిపాడు. దీంతో ఆమె ప్రాణాలు కోల్పోయింది. విచారణంలో కుమార్తెను తానే చంపినట్లుగా దీపక్ యాదవ్ (49) అంగీకరించాడు. పోలీసుల కథనం ప్రకారం.. కుమార్తె సంపాదనపై ఆధారపడి జీవించినందుకు స్వస్థలమైన వజీరాబాద్‌లోని గ్రామస్తులు పదే పదే ఎగతాళి చేశారని, ఆమె నడిపే టెన్నిస్ అకాడమీని మూసివేయాలని ఆమెను చాలాసార్లు కోరానని.. అందుకు అంగీకరించకపోవడంతో చంపేసినట్లుగా అధికారులకు దీపక్ చెప్పాడు. కాల్పుల శబ్దం విని వెంటనే ఆమె మామ కుల్దీప్ యాదవ్ రూమ్‌లోకి వచ్చేటప్పటికీ విగతజీవిగా పడి ఉన్న రాధికను ఆస్పత్రికి తీసుకెళ్లాడు. కానీ అప్పటికే ఆమె చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. ఇదిలా ఉంటే రాధిక కుటుంబ సభ్యులంతా ఇంట్లోనే ఉన్నారు. కానీ ఎవరూ ఆమెను పట్టించుకోలేదు. పోలీసుల విచారణలో ఏవేవో కారణాలు చెప్పి తప్పించుకున్నారు.

## బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లపై జైరాం రమేష్ సెటైర్లు

ప్రధాని మోడీ, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ లపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ మరోసారి సెటైర్లు వేశారు. ఈ ఏడాది సెప్టెంబర్ 17తో మోహన్ భగవత్, మోడీల వయస్సు 75ఏళ్లు నిండుతాయని, దీంతో ఇరువురు ఆయా బాధ్యతల నుంచి తప్పుకోవాలని, కొత్త నాయకత్వానికి అవకాశమివ్వాలని శుక్రవారం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. "పేద అవార్డు గెలుచుకున్న ప్రధానమంత్రి.. గొప్ప స్వదేశానికి తిరిగి వస్తున్నారు – సెప్టెంబర్ 17, 2025న మోడీకి 75 ఏళ్లు నిండుతాయని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ తిరిగి వచ్చినప్పుడు గుర్తు చేశారు" అని రమేష్ అన్నారు. కానీ ప్రధానమంత్రి కూడా తనకు కూడా సెప్టెంబర్ 11, 2025న 75 ఏళ్లు నిండుతాయని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్‌తో చెప్పగలరు, ఒక బాణం, రెండు లక్ష్యాలు అని ఆయన ఎద్దేవా చేశారు. నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ 75 ఏళ్లు నిండడం అంటే ఆగి ఇతరులకు దారి ఇవ్వాలి అని వ్యాఖ్యానించినట్లు వార్తలను ఊటకాయిస్తు ఈ పోస్టు పెట్టారు.

# చక్కని ఆరోగ్యం

## మధుమేహానికి అద్భుత ఔషధం..?

మధుమేహం నియంత్రణ కు సహజ మార్గాల వైపు మొగ్గు చూపే వారి కోసం నేరేడు గింజల పొడి ఒక పవర్ ఫుల్ ఆయుర్వేద పరిష్కారం. ఇది చక్కెర స్థాయిని సమతుల్యం చేయడమే కాదు.. ప్యాంక్రియాస్ పని తీరును మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ప్రస్తుత రోజుల్లో మధుమేహం ప్రపంచవ్యాప్తంగా లక్షల మందిని ప్రభావితం చేస్తున్న ఒక పెద్ద ఆరోగ్య సమస్య. ఈ పరిస్థితిలో రక్తంలో చక్కెర స్థాయిలను సురక్షితంగా నియంత్రించేందుకు ఆయుర్వేద పద్ధతులపై ఆసక్తి బాగా పెరుగుతోంది. అలాంటి సహజమైన పరిష్కారాలలో ఒకటి నేరేడు గింజల పొడి. ఇది మన ఇండియాలో శతాబ్దాలుగా వాడుకలో ఉన్న ఒక సాంప్రదాయ ఔషధ పదార్థం. నేరేడు గింజలలో జాంబోలిన్, జాంబోసిన్ అనే శక్తివంతమైన సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. అందుకే ఇది మధుమేహంతో బాధపడేవారికి ఒక సహజమైన మద్దతుగా నిలుస్తోంది. నేరేడు గింజలలో ఉండే జాంబోలిన్ అనే పదార్థం మనం తీసుకున్న ఆహారంలో ఉన్న పిండి పదార్థాలను శరీరం చక్కెరగా మార్చే ప్రక్రియను నెమ్మదిస్తుంది. దీని వల్ల భోజనం చేసిన తర్వాత రక్తంలో చక్కెర



స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నిరోధించవచ్చు. ఇక జాంబోసిన్ ఇన్సులిన్ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది శరీరం ఇన్సులిన్‌కు మరింత సున్నితంగా స్పందించేలా చేయడమే కాకుండా.. ప్యాంక్రియాస్ ద్వారా సహజంగా ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. నేరేడు గింజల పొడిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి కాలేయం, కిడ్నీలు వంటి ముఖ్యమైన అవయవాలను రక్షించడంలో తోడ్పడతాయి. మధుమేహం దీర్ఘకాలం ఉన్నవారిలో ఈ అవయవాలపై తరచుగా ఒత్తిడి పడుతుంది. ఇన్సులిన్‌కు శరీరం స్పందించేలా చేయడం.. ఇది గ్లూకోజ్‌ను శరీరం కణాలలోకి సరిగ్గా గ్రహించుకునే విధంగా సహాయపడుతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అన్నం లేదా ఇతర కార్బోహైడ్రేట్లు తీసుకున్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా నియంత్రించగలదు. ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్‌ను తయారు చేసే బీటా కణాలు తిరిగి బాగా పనిచేయడానికి నేరేడు గింజల పొడి సహాయపడగలదని నిపుణులు అంటున్నారు. దీని వల్ల ప్యాంక్రియాస్ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. నేరేడు గింజల పొడిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, వాపును తగ్గించే గుణాలు.. కాలేయం, కిడ్నీలు వంటి ముఖ్యమైన అవయవాలను మధుమేహం వల్ల కలిగే నష్టం నుండి కాపాడటానికి సహాయపడతాయి. మధుమేహ సంబంధిత సమస్యలు తగ్గే అవకాశం.. దీన్ని క్రమం తప్పకుండా వాడటం వల్ల నరాల బలహీనత, కంటి సమస్యలు, కిడ్నీ సమస్యలు వంటి మధుమేహం వల్ల వచ్చే తీవ్రమైన సమస్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. నేరేడు గింజల పొడిని సాధారణంగా రోజుకు 1 నుంచి 2 టీ స్పూన్లు తీసుకోవడం మంచిది. అయితే మీరు ఇప్పటికే డయాబెటిస్ కు మందులు వాడుతున్నట్లయితే.. తప్పకుండా వైద్యుడిని సంప్రదించి వారి సలహా మేరకు వాడాలి.

ఉదయం లేదా భోజనానికి ముందుగా గోరువెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. స్మూతీలు, పెరుగు, లేదా సలాడ్లలో కలిపి కూడా తీసుకోవచ్చు.

చేదు రుచి ఇష్టం లేని వారికి క్యాప్సూల్స్ రూపంలో కూడా లభిస్తుంది. భోజనానికి ముందుగా తీసుకుంటే మంచి ప్రయోజనం ఉంటుంది.

కొన్ని ఆయుర్వేద పద్ధతులు ఖాళీ కడుపుతో తీసుకుంటే జీర్ణ శక్తి మెరుగుపడుతుందని సూచిస్తున్నాయి. నేరేడు గింజల పొడి సాధారణంగా సురక్షితమైనదే అయినప్పటికీ..

కొన్ని పరిస్థితులలో జాగ్రత్తలు అవసరం ఇన్సులిన్ లేదా ఇతర చక్కెర మందులతో కలిపి తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు ప్రమాదకరంగా తగ్గిపోవచ్చు. కొందరికి ఇది స్వల్ప జీర్ణ సమస్యలు లేదా మలబద్ధకానికి కారణం కావచ్చు. కొందరికి అలెర్జీ కూడా కలగవచ్చు. ఇది డయాబెటిస్ మందుల ప్రభావాన్ని మార్చే అవకాశం ఉంది. కాబట్టి జాగ్రత్త అవసరం.గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, చిన్న పిల్లలు, కిడ్నీ సమస్యలు ఉన్నవారు.. నేరేడు గింజల పొడిని వాడే ముందు తప్పకుండా వైద్యుడి సలహా తీసుకోవాలి.



## కుంకుమ పువ్వు పాలు తాగితే ఎన్ని లాభాలో..!

కుంకుమ పువ్వు పాలు తాగటం వల్ల జలుబు దగ్గు సమస్య ఉంటే వేసవిలో కూడా కుంకుమ పాలు తాగవచ్చు. అయితే కుంకుమ పువ్వును ఎప్పుడూ చల్లనిపాలలోనే కలిపి తాగాలి. వేడి పాలలో కలిపి తాగితే ఎసిడిటీ సమస్య రావచ్చు అంటున్నారు. రాత్రి వేళ పాలు జీర్ణమవడం కష్టం. అందుకే ఉదయం వేళ తాగితే మంచిది. మీ శరీర స్వభావాన్ని బట్టి ఎప్పుడు తాగాలా నిర్ణయించుకోవచ్చు. కుంకుమ పువ్వు చాలా ఖరీదైంది. ఇది రుచిలోనే కాకుండా ఆరోగ్యపరంగా కూడా అద్భుతమైన ప్రయోజనాలు కలిగి ఉంటుంది. కుంకుమ పువ్వులో కేలరీలతో పాటు ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్ సి, మాంగనీస్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కుంకుమ పువ్వును పాలలో కలిపి తాగితే చాలా మంచిదని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కుంకుమ పువ్వు పాలతో శరీరానికి అంతర్గతంగా బలం చేకూరుతుందని చెబుతారు. కుంకుమ పువ్వు చర్మ సంరక్షణకు చాలా మంచిదని అంటున్నారు. కుంకుమ పువ్వు పాలు తాగటం వల్ల జలుబు దగ్గు సమస్య ఉంటే వేసవిలో కూడా కుంకుమ పాలు తాగవచ్చు. అయితే కుంకుమ పువ్వును ఎప్పుడూ చల్లనిపాలలోనే కలిపి తాగాలి. వేడి పాలలో కలిపి తాగితే ఎసిడిటీ సమస్య రావచ్చు అంటున్నారు. రాత్రి వేళ పాలు జీర్ణమవడం కష్టం. అందుకే ఉదయం వేళ తాగితే మంచిది. మీ శరీర స్వభావాన్ని బట్టి ఎప్పుడు తాగాలా నిర్ణయించుకోవచ్చు. చల్లని పాలలో కుంకుమ పువ్వు కలిపి తాగితే చర్మంపై నిగారింపు వస్తుంది. మెదడుకు కూడా చాలా మంచిది. తరచూ ఇలా కుంకుమ పువ్వు పాలు తీసుకోవటం వల్ల శరీరానికి చలువచేస్తుంది. ఆయుర్వేదం ప్రకారం వేడి పాలలో కుంకుమ పూలు కలిపి తాగితే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. అంటే వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి కాస్త గోరువెచ్చగా, లేదంటే చల్లటి పాలలో కుంకుమ పువ్వు కలిపి తీసుకోవాలని చెబుతున్నారు.

## ఉదయాన్నే టీ తాగుతున్నారా..?



కొంతవరకు, మీరు సరైన సమయంలో, పరిమిత పరిమాణంలో టీ తాగితే.. శరీరానికి ఎటువంటి హాని ఉండదు.. కానీ మీరు ఉదయం ఖాళీ కడుపుతో టీ (ముఖ్యంగా పాలతో చేసిన చాయ్) తాగితే జాగ్రత్తగా ఉండండి. ఖాళీ కడుపుతో టీ తీసుకోవడం వల్ల.. ఇది కడుపులో ఆమ్లాన్ని పెంచుతుంది.. ఆకలిని తగ్గిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీరసం లేదా అలసటగా ఉన్నా.. తలనొప్పిగా ఉన్నా.. ఫ్రెండ్స్ నలుగురు కలిసి మాట్లాడుకుంటున్నా.. ఆఫీస్‌లో ఉన్నా.. బజారుకెళ్లినా.. ఇంకా బంధువుల ఇంటికి మనం వెళ్లినా.. లేదా చుట్టాలే మన ఇంటికొచ్చినా.. టీ (చాయ్) కచ్చితంగా ఉండాల్సిందే.. మనల్ని రిఫ్రెష్ చేసే టీ.. గురించి మనం ఎంత మట్లాడుకున్నా తక్కువే.. ఇలా.. భారతదేశంలో టీ లేకుండా రోజు ప్రారంభం అసంపూర్ణంగా పరిగణించబడుతుంది. చాలా మంది ఉదయం నిద్రలేచిన వెంటనే ఒక కప్పు టీ తాగడానికి ఇష్టపడతారు. కానీ ఉదయం ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల మీ ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? ఒకవేళ పరగడుపున టీ తాగితే.. ఏం జరుగుతుంది..? ఇది కడుపులో ఆమ్లాన్ని పెంచుతుందా? అంటే.. అవునని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.. ఉదయాన్నే టీ తాగే ఈ అలవాటు జీర్ణక్రియ – పేగు ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఉదయం టీ మీ మానసిక స్థితిని రిఫ్రెష్ చేయవచ్చు.. కానీ ఖాళీ కడుపుతో తీసుకుంటే, అది నెమ్మదిగా మీ జీర్ణవ్యవస్థకు హాని కలిగిస్తుంది. కాబట్టి, మీరు టీని ఇష్టపడితే, మీ ఆరోగ్యానికి హాని కలిగించకుండా ఆనందించడానికి సరైన సమయంలో– సరైన మార్గంలో త్రాగడం మంచిది. ఢిల్లీలోని ఎయిమ్స్ లోని గ్యాస్ట్రోలజీ విభాగం డాక్టర్ అనన్య గుప్తా ఖాళీ కడుపుతో టీ తాగితే ఏం జరుగుతుందో వివరించారు. మీరు ఉదయాన్నే మేల్కొన్నప్పుడు, మీ కడుపు ఖాళీగా ఉంటుంది.. ఇది ఒక విధంగా మీరు ఉపవాసం ఉన్నట్లు.. ఈ సమయంలో, కడుపులో ఉండే గ్యాస్ట్రిక్ రసం అంటే ఆమ్లం ఇప్పటికే చురుకుగా ఉంటుంది. మీరు ఈ సమయంలో టీ (ముఖ్యంగా పాల టీ) తాగితే, అది కడుపు ఆమ్ల స్వభావాన్ని మరింత పెంచుతుంది. ఇది ఆమ్లత్వం, గుండెల్లో మంట, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను కలిగిస్తుంది. టీలో ఉండే కెఫిన్ – టానిన్ కూడా జీర్ణక్రియను దెబ్బతీస్తాయి. టానిన్ అనేది జీర్ణక్రియను నెమ్మదింపజేసే.. ఆకలిని అణచివేసే సమ్మేళనం. అందువల్ల, ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల కడుపులోని సహజ పొర దెబ్బతింటుంది.. ఇది తరువాత గ్యాస్ట్రిక్ సమస్యల అవకాశాలను పెంచుతుంది.

## పైల్స్‌తో బాధపడుతున్నారా..?



జీవనశైలి సరిగా లేకపోవడం, ఆహారం సరిగ్గా లేకపోవడం, నీరు తక్కువగా తాగడం, ఎక్కువసేపు ఒకే చోట కూర్చోవడం వల్ల పైల్స్ సమస్య వస్తుంది. ఆహారంలో ఫైబర్ లేకపోవడం వల్ల శరీరంలో ఎక్కువ వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇది పైల్స్‌కు దారితీస్తుంది. పైల్స్ సమస్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మరిన్ని పెద్ద సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. జీవనశైలి సరిగా లేకపోవడం, ఆహారం సరిగ్గా లేకపోవడం, నీరు తక్కువగా తాగడం, ఎక్కువసేపు ఒకే చోట కూర్చోవడం వల్ల పైల్స్ సమస్య వస్తుంది. ఆహారంలో ఫైబర్ లేకపోవడం వల్ల శరీరంలో ఎక్కువ వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇది పైల్స్‌కు దారితీస్తుంది. చల్లారిన తర్వాత మరిగించిన పాలలో నిమ్మరసం కలిపి తాగడం వల్ల మూల వ్యాధి నయమవుతుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 1 కప్పు మరిగించిన పాలు చల్లబడిన తర్వాత, దానిలో సగం నిమ్మకాయ రసాన్ని కలిపి ఉదయం ఖాళీ కడుపుతో త్రాగాలి. ఇలా 3 నుండి 7 రోజుల పాటు తాగడం వల్ల పేగు మంట నయమవుతుంది. పైల్స్ సమస్య తొలగిపోతుంది. మీకు పైల్స్ సమస్య ఉంటే ప్రతిరోజూ ఫైబర్ అధికంగా ఉండే కలబంద రసం తాగడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. పైల్స్ ఉన్నవారు ఎక్కువ నీరు త్రాగడం చాలా ముఖ్యం. పైల్స్ తో బాధపడే వ్యక్తి రోజుకు కనీసం 3 నుంచి 4 లీటర్ల నీరు త్రాగాలి. కలబంద చాలామంది ఇళ్లల్లో అలంకరణ కోసం పెంచుతుంటారు. అయితే ఇది మొలల సమస్యకు చెక్ పెడుతుందని మీకు తెలుసా..? తాజా కలబంద గుజ్జు తింటూ ఉంటే పైల్స్ సమస్య నయం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. పైల్స్ సమస్యకు జీలకర్ర, సొంపు కూడా చక్కగా పనిచేస్తాయి. జీలకర్ర వేయించి పంచదారతో కలిపి మెత్తని చూర్ణంగా చేసుకోవాలి. దీన్ని 1 నుండి 2 గ్రాముల పరిమాణంలో రోజుకు 2 నుండి 3 సార్లు తినాలి.

## పెరుగులో చక్కెరను కలుపుకుని తింటే ఇన్ని సమస్యలు తగ్గుతాయా..!

పెరుగు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గిస్తుంది. దీనిలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా చేస్తుంది. ఇక పెరుగులో ఉండే మంచి బ్యాక్టీరియా పేగులను హెల్తీగా ఉంచుతుంది. పెరుగులో విటమిన్ ఎ, విటమిన్ బి12, పొటాషియం, భాస్వరం, కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అయితే, కొందరు పెరుగులో చక్కెర కలిపి తింటూ ఉంటారు. ఇలా తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పెరుగులో చక్కెర కలుపుకుని తింటే ఎన్నో అనారోగ్య సమస్యలు తగ్గుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పెరుగును ఇలా తినడం వల్ల మానసిక ఆరోగ్యంతో పాటుగా శారీరక ఆరోగ్యం కూడా బాగుంటుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. పెరుగులో చక్కెరను కలిపి తీసుకుంటే గ్లూకోజ్ స్థాయిలు పుష్కలంగా ఉంటాయి. పెరుగులో చక్కెరను కలుపుకుని తినడం వల్ల ఇమ్యూనిటీ పవర్ కూడా పెరుగుతుంది. అలాగే జీర్ణవ్యవస్థ కూడా మెరుగ్గా పనిచేస్తుంది. ఇది మన శరీరంలోని విష వ్యర్థాలను బయటకు పంపిస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచుతుంది. అలసట, ఒత్తిడి వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల జలుబు, ఫ్లూ, కఫం వంటి సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. భోజనం తర్వాత ఒక కప్పు పెరుగులో అర చెంచా చక్కెర కలిపి తినడం వల్ల అసిడిటీ సమస్యల నుండి సులభంగా ఉపశమనం పొందవచ్చు అంటున్నారు. పెరుగు, చక్కెర కలిపి తినడం వల్ల కడుపు మంట సమస్య వెంటనే తగ్గుతుంది. శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటే పెరుగు, చక్కెర తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల మెదడు ప్రశాంతంగా ఉంటుంది. పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల శారీరక బలం పెరుగుతుంది. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ సమస్యతో బాధపడేవారికి చక్కెర కలిపిన పెరుగు మంచి మెడిసిన్ లా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా తరచూ తీసుకోవడం వల్ల ఈ సమస్య తొందరగా తగ్గుతుంది. అలాగే గుండె సంబంధిత సమస్యలు కూడా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.



## స్వీట్ కార్న్ తినటం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

స్వీట్ కార్న్...స్వీట్ కార్న్ అనేది రుచికరమైన పోషకమైన మంచి స్నాక్ఐటమ్. కేవలం చిరుతిండి మాత్రమే కాదు దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. స్వీట్‌కార్న్ వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దీనిలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. స్వీట్‌కార్న్‌లో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. స్వీట్ కార్న్ కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. స్వీట్ కార్న్ లో బీటా కెరోటిన్, క్సాన్ థిన్స్, లూటైన్ వంటి యాంటీయాక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. కంటి చూపును మెరుగుపరుస్తుంది. దీనిలో ఉండే విటమిన్ సి శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, గాయాలను నయం చేయడానికి సహాయపడుతుంది. జీర్ణ ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. స్వీట్ కార్న్ తినటం వల్ల మలబద్ధకం వంటి కడుపు సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మొక్కజొన్నలో కరిగే ఫైబర్ కూడా ఉంటుంది, ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. స్వీట్ కార్న్ లో ఫైటో కెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. స్వీట్ కార్న్ యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కార్న్ లో ఉండే విటమిన్ బి12 అనీమియా తగ్గిస్తుంది. ఇది గర్భిణీలకు చాలా అవసరమైనది. అంతేకాదు.. కార్న్‌లోని యాంటీఆక్సిడెంట్లు కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. ఇది క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉంది. స్వీట్‌కార్న్‌లో లుటీన్, జియాక్సంతిన్ వంటి మూలకాలు మంచి మొత్తంలో ఉంటాయి. ఈ రెండు కెరోటినాయిడ్లు కళ్ళకు ముఖ్యమైనవి. రక్తంలో చక్కర స్థాయి అదుపులో ఉంచడానికి స్వీట్‌కార్న్ మంచిది. స్వీట్‌కార్న్ తినటం వల్ల ఇది డయాబెటిస్, ప్రీడయాబెటిస్ ఉన్నవారికి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. స్వీట్‌కార్న్‌లో ఉండే ఫినాలిక్ కాంపౌండ్ ఫెరూలిక్ యాసిడ్, బ్రెస్ట్ క్యాన్సర్ కు కారణమయ్యే ట్యూమర్స్ ను తగ్గించి బ్రెస్ట్ క్యాన్సర్ రిస్క్ ను తగ్గిస్తుంది.



# సినిమా



## విడాకుల వార్తలపై స్పందించిన నయనతార.. ఒక్క ఫొటోతో రూమర్స్‌కి చెక్

‘లేడీ సూపర్ స్టార్’ నయనతార తన భర్త విఘ్నేశ్ శివన్‌తో విడాకులు తీసుకోబోతుందని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలకు చెక్ పెడుతూ తన భర్తతో అన్యోన్యంగా ఉన్న ఫొటోను షేర్ చేసింది. నయనతార ఇటీవల తన సోషల్ మీడియా స్టోరీస్‌లో ఒక పోస్ట్ షేర్ చేసింది. అందులో.. తెలివి తక్కువ వ్యక్తిని పెళ్లి చేసుకున్నప్పుడు, మ్యారేజ్ అనేది పెద్ద మిస్టేక్. నీ భర్త చేసే పనులకు నువ్వు బాధ్యత వహించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే పురుషులు సాధారణంగా మెచ్యూర్ కాదు. నన్ను ఒంటరిగా వదిలేయండి. నేను ఆల్రెడీ చాలా మీవల్ల ఫేస్ చేశా అంటూ రాసుకొచ్చింది. అయితే ఈ పోస్టును నయన్ కొద్దిసేపటికే డిలీట్ చేసినప్పటికీ, అప్పటికే స్క్రీన్‌షాట్‌ల రూపంలో వైరల్ అయి, నయనతార-విఘ్నేష్ శివన్ మధ్య విభేదాలు తలెత్తాయని, విడాకులు తీసుకోబోతున్నారనే ప్రచారానికి దారితీసింది. ఈ వార్తలు వైరలయ్యిన వెంటనే, నయనతార తన భర్త విఘ్నేష్ శివన్, పిల్లలతో కలిసి పళని సుబ్రహ్మణ్యస్వామి ఆలయాన్ని సందర్శించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆలయంలో దంపతులిద్దరూ కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, సాష్టాంగ నమస్కారాలు చేశారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, వారి మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవని, విడాకుల వార్తలు అవాస్తవమని స్పష్టమైంది. అయితే తాజాగా తన విడాకుల వార్తలపై మరోసారి స్పందించింది నయనతార.. తాజాగా నయన్ తన సోషల్ మీడియాలో విఘ్నేష్ శివన్ నేలపై పడుకుని ఉండగా, ఆయనపై ఎక్కి కూర్చున్న ఒక ఫోటోను షేర్ చేస్తూ, “మా గురించి కొన్ని పనికిమాలిన వార్తలు చూస్తున్నప్పుడు మా రియాక్షన్ ఇలాగే ఉంటుంది” అంటూ క్యాప్షన్ ఇచ్చింది.

## ఐరెన్ లెగ్ అన్నారు.. రాత్రికి రాత్రే 9 ప్రాజెక్ట్స్ నుంచి తీసేశారు.. ఇప్పుడు ఇలా..



సాధారణంగా సినీరంగంలో నటీనటులుగా రాణించడం అంత సులభం కాదు. ముఖ్యంగా హీరోయిన్స్ అనేక అవమానాలు, సవాళ్లను ఎదుర్కొని.. ఇప్పుడు ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. ప్రస్తుతం స్టార్ హోదాలో ఉన్న తారలు చాలా కాలంగా ఒక్క సరైన అవకాశం కోసం ఎదురుచూసినవాళ్లే. వచ్చిన ప్రతి ఆఫర్ ఉపయోగించుకుని సహజ నటనతో ప్రేక్షకులను హృదయాలను గెలుచుకున్నారు. అందం, అభినయంతో ఇండస్ట్రీలో తమదైన ముద్రవేసినవారే. ప్రస్తుతం సినీరంగంలో అగ్రకథానాయికగా దూసుకుపోతున్న ఓ హీరోయిన్ కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని.. తనను ఐరెన్ లెగ్ అనే ముద్ర వేశారని.. దీంతో రాత్రికి రాత్రే తనను 9 ప్రాజెక్ట్స్ నుంచి తీసేశారని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె పాన్ ఇండియా టాప్ హీరోయిన్?గా రాణిస్తుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ విద్యాబాలన్. తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో విద్యా బాలన్ మాట్లాడుతూ.. “కెరీర్ మొదట్లో హీరో మోహన్ లాల్ జోడిగా చక్రం సినిమాలో నటించే ఛాన్స్ వచ్చింది.. షూటింగ్ స్టార్ట్ అయిన కొన్ని రోజులకే ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. అందుకు నేను కారణం అంటూ ప్రచారం జరిగింది. దీంతో నాపై ఐరెన్ లెగ్ అనే ముద్ర వేసి నాపై విమర్శలు చేశారు. ఆ ఒక్క సినిమా ఆగిపోయిందని తెలిసి రాత్రికి రాత్రే నన్ను 9 ప్రాజెక్ట్స్ నుంచి తొలగించారు. అసలు ఆ సినిమా ఆగిపోవడానికి నేను కారణం కాదు. ఆ సినిమా డైరెక్టర్, మోహన్ లాల్ మధ్య అభిప్రాయ బేధాలు రావడంతో ఆ ప్రాజెక్ట్ ఆపేశారు. కానీ ఆ సినిమా నా కెరీర్ పై ఎంతో ప్రభావం చూపించింది” అంటూ చెప్పుకొచ్చింది.




## ఓటీటీలో ‘మోతేవరి లవ్‌స్టోరీ’.. టైటిల్ కొత్తగా ఉందన్న ఆనంద్ దేవరకొండ

అనిల్ జీలా, వర్షిణి రెడ్డి జున్నుతుల ప్రధాన పాత్రల్లో నటించిన తాజా వెబ్ సిరీస్ ‘మోతేవరి లవ్‌స్టోరీ’. ఈ సిరీస్‌ను శివ కృష్ణ బుర్రా రూపొందించారు. ఏడు ఎపిసోడ్స్‌గా తెరకెక్కిన ఈ విలేజ్ కామెడీ, లవ్ సిరీస్ ఆగస్ట్ 8 నుంచి ప్రముఖ ఓటీటీ జీ5లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించిన పోస్టర్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. నటుడు ఆనంద్ దేవరకొండ ఈ కార్యక్రమానికి హాజరై పోస్టర్, టైటిల్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. లంబాడిపల్లి అనే గ్రామంలోని ఇద్దరు సోదరులు, స్వర్గస్తులైన తండ్రి ఓ మహిళకు రాసిచ్చిన ఐదు ఎకరాల భూమి, రహస్యంగా ప్రేమించుకుంటున్న సత్తయ్య కుమార్తె అనిత (వర్షిణి రెడ్డి జున్నుతుల), అనుమవ్వ మనవడు పార్షి (అనిల్ జీలా) జంట, ఈ భూ వివాదం, కుటుంబ గర్వం, వారసత్వం మధ్య సాగే ఈ సిరీస్ ఆద్యంతం అందరినీ అలరించేలా ఉంటుంది. ఈ ప్రేమకు వచ్చిన అడ్డంకులు ఏంటి? అన్నది ఆసక్తికరంగా ఉంటుంది. ఇక ఈ టైటిల్, పోస్టర్ రిలీజ్ అనంతరం.. ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ .. ‘నాకు చిన్న సినిమా, పెద్ద సినిమా.. చిన్న సిరీస్, పెద్ద సిరీస్ అని అనడం నాకు నచ్చదు. ‘మోతెవరి లవ్ స్టోరీ’ అనే టైటిల్, పోస్టర్ చాలా కొత్తగా ఉంది. నాకు ఇలా ఈవెంట్లకు రావడం కాస్త భయం. కానీ అనిల్ పిలిచిన వెంటనే రావాలని అనిపించింది. నేను యూఎస్‌లో ఉన్నప్పుడు ఎక్కువగా అక్కడి వారు మై విలేజ్ షో కంటెంట్‌ను చూసేవాళ్లు. నేను కూడా ఫాలో అయ్యేవాడ్ని. మధుర శ్రీధర్ గారు నా దొరసాని సినిమాను నిర్మించి నాకు గొప్ప అవకాశం ఇచ్చారు. ఆ మూవీకి మై విలేజ్ షో కంటెంట్ చూసే డైలాగ్స్, యాసను నేర్చుకున్నాను. నా జర్నీలో మై విలేజ్ షో టీం పాత్ర చాలా ఉంది. ఈ సిరీస్ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ పెద్ద సక్సెస్ రావాలి. ఈ సిరీస్‌కు సీక్వెల్స్ వస్తూనే ఉండాలి. సక్సెస్ అవుతూనే ఉండాలి’ అని అన్నారు. అనిల్ జీలా మాట్లాడుతూ ..‘మా ‘మై విలేజ్ షో’ టీం నుంచి మొదటి సారిగా ఇలా సిరీస్ చేశాం. మధుర శ్రీధర్ గారు మొదటి సిట్టింగ్‌కే కథను ఓకే చేశారు. జీ5 టీం వల్లే ఈ సిరీస్ ఇంత బాగా వచ్చింది. మేం ఇప్పటి వరకు ఎన్నో సార్లు చూశాం. ఆద్యంతం నవ్వుకుంటూనే ఉన్నాం. నన్ను విజయ్ దేవరకొండ అన్ననే సినిమాల్లోకి తీసుకు వచ్చారు. ఇప్పుడు నా కోసం వచ్చిన ఆనంద్ అన్నకి థాంక్స్. మా సిరీస్ ఆగస్ట్ 8న రాబోతోంది. అందరూ చూడండి’ అని అన్నారు.




## ‘కేడీ ది డెవిల్’ భారీ యాక్షన్ సినిమా (టీజర్)

కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి మరో పాన్ ఇండియా చిత్రం ‘కేడీ ది డెవిల్’ రాబోతుంది. తాజాగా టీజర్ విడుదల చేశారు. ఒకప్పుడు కర్ణాటక రాష్ట్రానికే పరిమితం అయిన కన్నడ త్ర పరిశ్రమ ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో దుమ్మురేపుతోంది. కేజీఎఫ్, కేజీఎఫ్%-%2, విక్రాంత్ రోణా, చార్లీ 777, కాంతార తదితర చిత్రాలు ఇతర పరిశ్రమలను కన్నడం వైపు తిరిగి చూసేలా చేశాయి. ధృవ సర్జా కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి ప్రేమ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ కీలక పాత్ర పోషించారు. ఆపై శిల్పాశెట్టితోపాటు రవిచంద్రన్ నటిస్తున్నారు. కాగా ఈ చిత్రం తమిళనాడు విడుదల హక్కులను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్‌జెయింట్ మూవీస్ సంస్థ భారీ ధరకు కొనుగోలు చేసింది. కన్నడం, తెలుగు, తమిళం, మలయాళం హిందీ భాషల్లో భారీ ఎత్తున ఈ చిత్రం డిసెంబర్‌లో విడుదల కానుంది. %ఖఎచీ% ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ నారాయణ కోనంకి, నిషా వెంకట్ కోనంకి నిర్మించారు.

# స్టాలిన్ చొరవ.. సమసిన మారన్ బ్రదర్స్ గొడవ!

తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ మరోసారి చక్రం తిప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తలనొప్పిగా మారిన కుటుంబ వివాదాన్ని చక్కదిద్దారు. డీఎంకే పార్టీకి ఇబ్బందికరంగా మారిన మారన్ సోదరుల ఆస్తి గొడవకు ముగింపు పలికారు. సరైన సమయంలో కల్పించుకుని అన్నదమ్ముల వివాదాన్ని పరిష్కరించారు. తమ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న ద్రవిడర్ కజగం అధ్యక్షుడు కె వీరమణి, హిందూ దినపత్రిక మాజీ సంపాదకుడు ఎన్ రామ్ సహాయంతో మారన్ సోదరుల మధ్య సయోధ్య కుదిర్చారు. మారన్ కుటుంబంతో పాటు డీఎంకేలోనూ అలజడి రేగకుండా కాచుకున్నారు.



**భారీగా దయా'నిధి'**

ఆస్తుల్లో తనకు రావాల్సిన వాటా కోసం అన్న కళానిధి మారన్‌పై కోర్టుకెక్కిన డీఎంకే ఎంపీ దయానిధి మారన్‌కు భారీగానే నిధి దక్కినట్టు తెలుస్తోంది. దాదాపు రూ. 800 కోట్ల నగదు.. అంతే విలువైన చెన్నైలోని ఎలైట్ బోట్ క్లబ్ ప్రాంతంలో ఎకరం భూమిని పొందారని మారన్ కుటుంబం, డీఎంకే ఉన్నత వర్గాలు వెల్లడించినట్టు 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' తెలిపింది. మొత్తానికి దయానిధి మారన్ తాను అనుకున్నది సాధించారని సన్నిహిత వర్గాలు గుసగసలాడుతున్నాయి. ఎందుకంటే ఆస్తుల వివాద పరిష్కారానికి తనకు రూ. 1500 కోట్లు ఇవ్వాలని అంతకుముందు ఆయన డిమాండ్ చేసినట్టు తెలిసింది.

**అసలేంటి గొడవ?**

తన అన్నయ్య కళానిధికి జూన్ ప్రారంభంలో దయానిధి లీగల్ నోటీసు పంపడంతో మారన్ సోదరుల వివాదం బయట ప్రపంచానికి తెలిసింది. సన్ టీవీ నెట్‌వర్క్ షేర్లను అక్రమంగా తన పేరు మీద బదలాయించుకున్నారని దయానిధి ఆరోపించారు. సన్ టీవీ నెట్‌వర్క్ ఒక ప్రైవేట్ కంపెనీగా ఉన్నప్పుడు.. మోసపూరిత వాటా కేటాయింపులు, కార్పొరేట్ దుష్పరిపాలన, ఏకపక్ష నిర్ణయాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ అన్నపై దావా వేశారు. అయితే దయానిధి రూ.1500 కోట్లు చెల్లించాలని కోరగా, కళానిధి రూ.500 కోట్లు మాత్రమే ఇస్తానని చెప్పడంతోనే ఆస్తుల గొడవ రచ్చకెక్కిందని సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. కాగా, తనపై తమ్ముడు చేసిన ఆరోపణలను కళానిధి కొట్టిపారేశారు. జూన్ 20న స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు అధికారికంగా వివరణ ఇచ్చారు. పబ్లిక్ లిస్టింగ్‌కు ముందు సన్ నెట్‌వర్క్ కంపెనీకి చెందిన లావాదేవీలన్నీ చట్టబద్ధంగానే జరిగాయని తెలిపారు. వ్యక్తిగతంగానే తనపై తప్పుడు ఆరోపణలు చేశారని పేర్కొన్నారు.

**స్టాలిన్ చొరవ.. సమసిన గొడవ**

మారన్ సోదరుల మధ్య ఆస్తుల వివాదం ముదిరి పాకాన పడక ముందే పరిష్కరించాలని భావించిన సీఎం స్టాలిన్.. వారిద్దరి మధ్య సయోధ్య కుదర్చడానికి స్వయంగా రంగంలోకి దిగారు. తాను చేసిన ప్రయత్నం విఫలం కావడంతో ఆయన రూటు మార్చారు. తమ కుటుంబానికి అత్యంత సన్నిహితులైన వీరమణి, ఎన్. రామ్‌లతో మంత్రాంగం నడిపించారు. ఇందులో భాగంగా మూడు దఫాల చర్చలు జరిగాయని.. వాటిలో రెండు వ్యక్తిగతంగా, ఒకటి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగాయి. అయితే అన్నదమ్ముల మధ్య ఒప్పందం కుదిరిన తర్వాత ఈ చర్చలు జరిగినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 'మొదట మారన్ కుటుంబానికి వీరమణి ఫోన్ చేశారు. ఆ తర్వాత ఇతరులు కూడా చేరారు. జూన్ చివరి వారం నుంచి జూలై మొదటి వారం వరకు మూడు రౌండ్ల చర్చలు జరిగాయి. వివాదం గురించి ఇరు వర్గాలు మీడియాతో మాట్లాడకుండా ఉండాలని, సమస్య పరిష్కార దిశగా ముందుకు సాగాలని మధ్యవర్తులు సూచించార'ని ఆ వర్గాలు తెలిపాయి. ఈ వివాదం కారణంగా డీఎంకే, మారన్ కుటుంబానికి ప్రతిష్టకు కలిగే భంగం.. ఎక్కువ కాలం వ్యాజ్యం కొనసాగడం వల్ల కలిగే నష్టం, కోర్టు ఖర్చుల గురించి కూడా చర్చల్లో పెద్దలు ప్రస్తావించినట్టు సమాచారం.

**వారిద్దరే ఎందుకు?**

మారన్ సోదరుల ఆస్తుల గొడవ పరిష్కారానికి ఎంకే స్టాలిన్ వ్యూహాత్మకంగా రాజకీయ కురువ-ద్ధుడైన వీరమణి, ప్రఖ్యాత జర్నలిస్ట్ ఎన్. రామ్‌లను ఎంచుకున్నారు. ఈ డిసెంబర్‌లో 93వ ఏట అడుగుపెట్టనున్న వీరమణి తమిళ రాజకీయాల్లో అత్యంత సీనియర్ నాయకుడు. అంతేకాదు ద్రవిడ ఉద్యమంలో గౌరవనీయమైన వ్యక్తిగా ఆయన గుర్తింపు ఉంది. ఇంకో కీలక అంశం ఏమిటంటే సన్ నెట్‌వర్క్‌తో ఆయన ఎటువంటి ఆర్థిక లావాదేవీలు లేవు. స్టాలిన్ కుటుంబానికి మాత్రం ఇందులో 20 శాతం వాటా ఉంది. మారన్ కుటుంబానికి బంధువైన సీనియర్ జర్నలిస్ట్ ఎన్ రామ్ సైద్ధాంతికంగా డీఎంకేకు దగ్గరగా ఉన్నారు. మీడియాలో విశ్వసనీయత ఆధారంగా మధ్యవర్తిత్వానికి ఆయనను స్టాలిన్ ఎంచుకున్నారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ వివాదం పార్టీకి తలనొప్పిగా మారే అవకాశం ఉందన్న భావనతో పరిస్థితిని చక్కదిద్దడానికి స్టాలిన్ జోక్యం చేసుకున్నారని డీఎంకే నేత ఒకరు వెల్లడించారు.

**వేర్వేరు రంగాల్లో..**

కళానిధి, దయానిధి తండ్రి దివంగత మురసోలి మారన్ కరుణానిధి మేనల్లుడు. డీఎంకే పార్టీ అండతో ఆయన పలు పర్యాయాలు కేంద్ర మంత్రిగా పనిచేశారు. ఆయన బతికున్నంత కాలం మారన్ కుటుంబంలో ఎటువంటి పొరపొచ్చాలు లేవు. ఇద్దరు కుమారులు వేర్వేరు రంగాల్లోకి ప్రవేశించి ముందుకెళ్లారు. కళానిధి 1993లో సన్ టీవీని ప్రారంభించి ప్రాంతీయ టెలివిజన్ మార్కెట్‌లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. దయానిధి మారన్ తండ్రి వారసత్వాన్ని ఉపయోగించుకుని రాజకీయాల్లోకి ప్రవేశించి 2000లో కేంద్ర టెలికాం మంత్రి అయ్యారు.

**అక్కడి నుంచే మొదలు..**

మారన్ కుటుంబ వార్తాపత్రిక దినకరన్ కార్యాలయంపై 2007లో డీఎంకేలోని ఎంకే అళగిరి మద్దతుదారులు దాడికి పాల్పడడం అప్పట్లో సంచలనంగా మారింది. స్టాలిన్‌ను కరుణానిధి రాజకీయ వారసుడిగా పేర్కొంటూ దినకరన్ పేపర్‌లో రావడంతో కోపోద్రిక్తులైన అళగిరి మద్దతుదారులు హింసాత్మకంగా స్పందించారు. పెద్ద కొడుకునైన తనను కాదని స్టాలిన్‌ను రాజకీయ వారసుడిగా వర్ణించడంతో అళగిరి అగ్గిమీద గుగ్గిలమయ్యారు. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య దూరం కొనసాగుతోంది. తాజాగా మారన్ సోదరులు ఆస్తుల కోసం కోర్టుకెక్కడం తమిళ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్ అయింది.

# గుండెపోటు భయాలు.. ఆ ఒక్క ఆస్పత్రికే వేలమంది క్యూ!

గుండె సమస్యలతో ఉన్నట్లుండి కుప్పకూలి చనిపోతున్న ఉదంతాలు నిత్యం చూస్తున్నాం. కర్ణాటక హసన్ జిల్లాలో 40 రోజుల వ్యవధిలో 23 మంది మరణించారు. ఈ కథనాలు జనాలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. అందునా 25-40 మధ్యవయసున్న వాళ్లే ఎక్కువగా ఉండడం తీవ్ర చర్చనీయాంశమైంది. దేశంలో నిత్యం ఏదో ఒక మూల హఠాన్మరణం ఘటన చోటు చేసుకుంటోంది. అప్పటిదాకా సంతోషంగా ఉన్న వ్యక్తులు, ఎలాంటి అరోగ్య సమస్యలు లేని వ్యక్తులు.. ఒక్కసారిగా కుప్పకూలిపోయి ప్రాణం విడుస్తున్నారు. హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్టులతోనే వాళ్లు చనిపోతున్నారని డాక్టర్లు సైతం నిర్ధారిస్తున్నారు. దీంతో కొందరు ఎలాంటి లక్షణాలు లేకున్నా పోటు తప్పదని అంచనాకి వస్తున్నారు. ఈ క్రమంలో.. ముందస్తుగా గుండె పరీక్షలు చేయించుకుంటున్నారు. కర్ణాటక మైసూర్‌లోని ప్రముఖ జయదేవ ఆస్పత్రికి గత మూడు నాలుగు రోజుల నుంచి వేలమంది జనం క్యూ కట్టారు. ఓపీ కోసం వేకువ జాము నుంచే ఆస్పత్రి వద్ద పడిగాపులు పడుతున్నారు. క్యూ లైన్‌లలో కిక్కిరిసిపోయి కనిపిస్తున్నారు. మైసూర్‌తో పాటు బెంగళూరు బ్రాంచ్ ముందు కూడా ఇదే పరిస్థితి. జయదేవ ఆస్పత్రి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే అటానమస్ ఆస్పత్రి.



అయితే మీడియా కథనాలతో, సోషల్ మీడియా ప్రచారాలతో ఆందోళన చెందవద్దని జయదేవ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ కేఎస్ సదానంద ప్రజలకు సూచిస్తున్నారు. "జనాలు అంతా ఒక్కసారిగా ఇక్కడికి ఎగబడినంత మాత్రాన.. సమస్య పరిష్కారం కాదు. కేవలం పరీక్షలు చేసుకున్నంత మాత్రాన ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇలాంటి ఊహాగానాలకు అతిగా స్పందించొద్దు. మీరు ఆస్పత్రులకు ఎగబడడం వల్ల.. అత్యవసర పరిస్థితి ఉన్న రోగులకు చికిత్సలో అంతరాయం కలగవచ్చు. కేవలం వైద్య పరీక్షలు చేయించుకున్న మాత్రాన సమస్య పరిష్కారం కాదు. మంచి ఆహారం తీసుకుంటూ నిత్యం వ్యాయామాలు చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి" అని సూచించారాయన. హసన్ మరణాలపై ఆందోళన వ్యక్తం చేసిన కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.. వీటిపై విచారణకుత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ తాజాగా నివేదికను సమర్పించింది కూడా. అదే సమయం కోవిడ్ వ్యాక్సిన్‌ల పనితనం గురించి ఆయన అనుమానాలు వ్యక్తం చేయగా.. కేంద్ర ఆరోగ్య శాఖ పలు అధ్యయనాలను ప్రస్తావిస్తూ ఆ ఆరోపణలను కొట్టిపారేసింది.

# ఇందిరాగాంధీపై శశిథరూర్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరా గాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీని చీకటి అధ్యాయంగా అభివర్ణిస్తూ.. దాని నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలు అంటూ ఓ విమర్శనాత్మక వ్యాసాన్ని రాశారాయన. ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయం. ఆ చీకటి అధ్యాయం నుంచి నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయి. ఎమర్జెన్సీ కాలంలో స్వేచ్ఛను హరించారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసే ప్రయత్నం చేశారు.. అంటూ ఎమర్జెన్సీకి యాభై ఏళ్లు పూర్తైన సందర్భంగా "ప్రాజెక్టు సిండికేట్" అనే వెబ్‌సైట్‌లో ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఓ ఆర్టికల్ రాశారు. దేశంలో అంతర్గత గందరగోళాన్ని తొలగించడానికి, బయటి నుంచి వచ్చే ముప్పును ఎదుర్కోవడానికి ఎమర్జెన్సీలాంటి కఠినమైన నిర్ణయం తప్పనిసరి అని ఆమె(ఇందిరాగాంధీని ఉద్దేశించి..) భావించారు. కానీ, ఈ విధానాలు ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేశాయి, అణచివేతతో కూడిన స్థితిలోకి ప్రజలను నెట్టివేశాయి అని పేర్కొన్నారాయన. అయితే స్వేచ్ఛను అణచివేసే చర్యలు ఎంత ప్రమాదకరమో, ప్రజల జీవితాలపై ఎంత తీవ్ర ప్రభావం చూపవచ్చో అంటూ నాటి ఇందిరా గాంధీ ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఆయన పలు విమర్శలు చేశారు. 21 నెలలపాటు పౌర హక్కులను హరించి వేశారు. సంజయ్ గాంధీ నేతృత్వంలో బలవంతపు వాసెక్టమీ కార్యక్రమాలు.. పేద ప్రాంతాల్లో అమలయ్యాయి. ఢిల్లీలోని స్లమ్ ప్రాంతాలు కూల్చివేయబడ్డాయి, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. న్యాయవ్యవస్థ ఒత్తిడికి లోనై, హేబియస్ కార్పస్ హక్కును కూడా నిలిపివేసింది. ఈ చర్యలు "అత్యధిక అధికారాన్ని" ఎలా దుర్వినియోగం చేయవచ్చో చూపించాయి. ఫలితంగా.. ప్రజలు 1977 ఎన్నికల్లో ఇందిరా గాంధీని తిరస్కరించి ప్రజాస్వామ్యాన్ని తిరిగి స్థాపించారు అని తన వ్యాసంలో థరూర్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీని కేవలం భారత చరిత్రలోని చీకటి అధ్యాయంగా గుర్తుపెట్టుకోవడం కాకుండా, దాని నుంచి పాఠాలను నేర్చుకోవాలి. ప్రజాస్వామ్యం అనేది అది అపురూపమైన వారసత్వం. దానిని నిరంతరం పోషిస్తూ.. పరిరక్షించుకోవాలి. ఈ విషయం ప్రజలందరికీ ఎప్పటికీ గుర్తుండేలా చేయాలి. చరిత్ర మళ్లీ పునరావృతం కాకుండా.. స్వేచ్ఛను నిలుపుదాం అంటూ వ్యాసం ముగించారాయన. 2020లో.. జీ23 పేరిట విడుదలైన లేఖ కాంగ్రెస్‌లో కలకలం రేపింది. శశిథరూర్ సహా 23 మంది సీనియర్ నేతలు 'కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం, స్థిరమైన నాయకత్వం' కోరుతూ లేఖ రాయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది సోనియా గాంధీ కుటుంబానికి వ్యతిరేకంగా(మరీ ముఖ్యంగా అప్పటి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ..) తిరుగుబాటు లాగా భావించారంతా. అప్పటి నుంచి థరూర్‌కు, కాంగ్రెస్ అధిష్టానానికి గ్యాప్ మొదలైంది. తిరిగి.. 2022లో కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల సమయంలో ఈ గ్యాప్ మరోసారి బయటపడింది. శశిథరూర్ మల్లికార్జున ఖర్గేకు వ్యతిరేకంగా అధ్యక్ష పదవికి పోటీ చేశారు. ఖర్గే గెలిచినా, థరూర్‌కు 1,000కి పైగా ఓట్లు వచ్చాయి. అయితే పార్టీలో అంతర్గతంగా థరూర్‌కు మద్దతు ఉన్నట్లు ఈ ఎన్నిక స్పష్టం చేసింది. 2023-24.. శశిథరూర్ ఈ మధ్యకాలంలో తరచూ పార్టీ లైన్‌కు భిన్నంగా మాట్లాడారు. మరీ ముఖ్యంగా విదేశాంగ విధానాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో కలకలం రేపాయి. కొన్ని సందర్భాల్లో ఆయన ప్రధానమంత్రి మోదీని ప్రశంసించడం పార్టీ నేతల్లో అసంతృప్తికి దారి తీసింది. అదే సమయంలో థరూర్ అభిప్రాయాల ఆధారంగానే కాం?గ్రెస్‌పైకి బీజేపీ విమర్శలు ఎక్కుపెట్టింది. 2025లో.. ఆపరేషన్ సిందూర్ తర్వాత కాంగ్రెస్‌కే షాకిస్తూ ఆ పార్టీ ఎంపీ శశిథరూర్‌ను అఖిలపక్ష బృందంలో ఎంపిక చేసింది బీజేపీ. పలు దేశాల సమావేశాల్లో థరూర్ మోదీ నాయకత్వంపై ప్రశ్నలు గుప్పించారు. ఇది ఆయన కొందరు కాంగ్రెస్ నేతలతో సోషల్ మీడియా వేదికగా వాగ్వాదానికి కారణమైంది. విదేశాల నుంచి తిరిగి వచ్చాక పార్టీ అధిష్టానంతో విభేదాలున్నాయని అంగీకరిస్తూనే.. అవి నాలుగు గోడల మధ్య చర్చించుకునే విషయమని కేరళలో స్పష్టం చేశారు. ఆపై ది హిందూ కోసం ఆయన రాసిన ఓ కథనం.. ప్రధాని మోదీ శక్తి, చురుకుదనం భారతదేశానికి ప్రధాన ఆస్తి అంటూ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు మరింత ఆగ్రహం తెప్పించాయి. అయితే ఇవేవీ తాను బీజేపీలో చేరతాననే సంకేతాలు మాత్రం కాదని శశిథరూర్ తాజాగా స్పష్టత ఇచ్చారు. అయితే థరూర్‌పై చర్యలు ఉండబోవని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే ఇప్పటికే స్పష్టం చేశారు. ఈలోపే ఏకంగా ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని తప్పుబడుతూ మరో వ్యాసం రాయడం తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై కాంగ్రెస్ అధిష్టానం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## 100 ఏళ్లైనా.. ఏఐతో ఆ స్థానాలను భర్తీ చేయడం సాధ్యం కాదు



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రస్తుతం ఎవరి నోట విన్నా ఇదే మాట. ఇప్పుడు ఇది సర్వాంతర్యామి అయిపోయింది. ఎలాంటి ప్రశ్నకైనా ఇట్టే సమాధానం ఇస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ ఏఐ విస్తరించింది. దీంతో ఏఐ వినియోగం భారీగా పెరిగిపోయింది. ఇది మంచి విషయమే అయినప్పటికీ.. ఏఐ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో అభద్రతా భావం పెరిగిపోయింది. చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటించి.. వారి స్థానాల్లో ఏఐని వినియోగిస్తున్నారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఆందోళనల వేళ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే 100 ఏళ్లైనా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదన్నారు. అంతేకాదు కోడింగ్ పైనా ఏఐ ప్రభావం ఉండదని చెప్పారు. ఓ ఇంటర్వ్యూలో బిల్‌గేట్స్ మాట్లాడుతూ.. 'కృత్రిమ మేధ అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదు. కేవలం ఒక సహాయకారిగా మాత్రమే పనిచేస్తుంది. ప్రోగ్రామింగ్‌లో క్లిష్టమైన సమస్యగా భావించేదాన్ని క్రియేటీవ్‌గా పరిష్కరించాల్సి ఉంటుంది. ప్రోగ్రామింగ్‌లో అది సవాలుతో కూడుకున్న విషయం. మానవ మేధస్సు లేని యంత్రాలు (ఏఐ) అలా చేయలేవు' అని బిల్‌గేట్స్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా కోడింగ్ అంటే కేవలం టైపింగ్ చేయడం కాదని.. చాలా లోతుగా ఆలోచించాల్సి ఉంటుందని బిల్‌గేట్స్ తెలిపారు. ఈ మేరకు భవిష్యత్తులో కోడింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, బయాలజీ రంగాలకు ఆటోమేషన్ ముప్పు తక్కువేనని ఆయన అంచనా వేశారు.

## సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతా



**ఇంటర్నెట్‌డెస్క్:** కర్ణాటకలో సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. ఓ ఆంగ్ల ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగానాలను ఆయన కొట్టిపారేశారు. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమని కోరినట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. "సీఎంగా నేను ఐదేళ్లూ ఉంటాను. ఈ విషయాన్ని నేను ఎప్పుడో స్పష్టంగా చెప్పాను. జులై 2వ తేదీన కూడా దీనిపై ప్రకటన విడుదల చేశాను. ఆ సమయంలో డీకే శివకుమార్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన కూడా పోటీదారే. అందులో తప్పు ఏముంది. 'కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు' అని ఆయనే అన్నారు" అని పేర్కొన్నారు. నాయకత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైమ్‌లైన్ లేదా సూచనలు ఏమీ చేయలేదని సిద్ధరామయ్య వెల్లడించారు. రెండున్నర సంవత్సరాల అంశాన్ని ఎవరూ నిర్ణయించలేదన్నారు. హైకమాండ్ నిర్ణయం తీసుకొంటే తమకు చెబుతుందని.. వాటిని తాము అమలుచేస్తామన్నారు. ఇక పార్టీ నాయకత్వంపై కాంగ్రెస్ రణ్‌దీప్ సుర్జేవాలా ఎటువంటి ప్రశ్నలు లేవనెత్తలేదన్నారు. డీకే శివకుమార్‌కు మద్దతు ఇచ్చే కొద్దిమంది ఎమ్మెల్యేలు ఉన్నారని అంగీకరించారు. తాను నేడు రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరానని అయితే ఇప్పటివరకు దానిపై ఎలాంటి కన్ఫర్‌మేషన్ లేదని చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగానే ఉందని సిద్ధరామయ్య వివరించారు. నిధుల కొరత లేదని.. తగినన్ని నిల్వలు ఉన్నాయన్నారు. ఒకట్రెండ్ ఇబ్బందులు ఉండొచ్చని.. అంతమాత్రాన రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసినట్లు కాదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తోందని చెప్పారు. ముఖ్యంగా ఈడీ కాంగ్రెస్ నాయకులనే టార్గెట్ చేస్తోందని ఆరోపించారు. మరోవైపు ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య ప్రకటించిన అనంతరం తాను చేసేది ఏమీలేదని ఆ పీఠంపై కన్నేసిన డీకే శివకుమార్ నిర్వేదంతో వ్యాఖ్యలు చేశారు. తాను చేసిన ప్రయత్నాలు విఫలమైనా, ప్రార్థనలు విఫలం కాలేదని ఆయన పేర్కొన్నారు. రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠం విషయంలో మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటినుంచి ప్రచారం జరుగుతోంది.

## ఈ టైంలో సవరణ ఎందుకు..



**న్యూఢిల్లీ:** బీహార్‌లో చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఎన్నికల సంఘాన్ని అత్యున్నత న్యాయస్థానం కఠినంగా ప్రశ్నించింది. ఈ టైంలో ఓటర్లకు చెందిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని అడిగింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా సవరణ అవసరం ఏంటని కోర్టు ప్రశ్నించింది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చట్టబద్ధంగా జరుగుతున్న విషయాన్ని అంగీకరిస్తున్నామని, కానీ ఎన్నికలకు ముందే ఎందుకు ఈ ప్రక్రియను చేపడుతున్నారని ఎన్నికల సంఘాన్ని జస్టిస్ సుధాన్షు దులియా ప్రశ్నించారు. మీరు చేపట్టే ప్రక్రియతో సమస్య లేదని, కేవలం ఈ సమయంలో ఎందుకు చేస్తున్నారన్నదే సమస్య అని కోర్టు పేర్కొన్నది. ఓటర్ల జాబితా నుంచి పేర్లు కోల్పోయిన వారికి.. తమ పేర్లను జోడించేందుకు సమయం ఉండదని కోర్టు తెలిపింది. ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా సవరణ పేరుతో పేద ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆందోళన కూడా చేపట్టాయి. ఓటర్ల జాబితా సవరణ సమయంలో.. ప్రజల వద్ద ఉన్న ఆధార్, రేషన్ కార్డు,ఓటరు కార్డులను పరిగణలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఓటర్లను రీవెరిఫై చేసే సమయంలో ఈ మూడు కార్డులను గుర్తింపుగా తీసుకోవాలని కోర్టు సూచించింది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై స్టే విధించడం లేదని కోర్టు చెప్పింది. జూలై 28వ తేదీన మళ్లీ ఈ కేసులో విచారణ జరగనున్నది.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.